TG/2025/0205/5044/1287

ప్రజల సమస్యలపై

# గాండీవం

GV NEWS

www.epaper.gandeevam.com

సమగ్ర తెలుగువార్తా దినపత్రిక

సంపుటి:01 సంచిక :85 ఎడిటర్ : ఎ.టి.రాజారావు 30 బుధవారం ఏప్రిల్ 2025 పేజీలు : 12 వెల:రూ.5/-

Published from : Hyderabad, Sanga Reddy, Rangareddy, Nizamabad, Adilabad, and Bhadradri Kothagudem, Khareem Nagar, Khammam

## దేశానికి రోల్ మోడల్‌గా భూ భారతి

రాష్ట్రంలో భూ సమస్యలన్నింటికీ శాశ్వత పరిష్కారం

భూభారతి అవగాహన సదస్సులో మంత్రి పొంగులేటి

**వరంగల్,ఏప్రిల్29 గాండీవం:**

దేశానికి రోల్ మోడల్‌గా భూ భారతి నిలుస్తుందని రెవెన్యూ, హౌసింగ్ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో భూ సమస్యలన్నింటికీ శాశ్వత పరిష్కార మార్గం చూపాలన్న సంకల్పంతో ప్రభుత్వం భూ భారతి రెవెన్యూ చట్టాన్ని తెచ్చిందని అన్నారు. ఈ చట్టం రైతులకు శ్రీరామరక్ష అని అన్నారు.భూ భారతి 2025 చట్టంపై మంగళవారం వరంగల్ నగరంలోని నాని గార్డెన్స్‌లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..

మిగతా 2 లో



## పాక్ ప్రతినిధుల్లా కాంగ్రెస్ నేతల తీరు

సోషల్ మీడియాలో మోడీపై అభ్యంతరకర పోస్టులు

పాక్ నేతలు రీ ట్వీట్ చేయడం దేనికి సందేశం

కాంగ్రెస్ నేతల తీరుపై మండిపడ్డ కిషన్ రెడ్డి

**హైదరాబాద్,ఏప్రిల్29 గాండీవం:**

పాకిస్తాన్ ఆలోచనల ప్రకారం కాంగ్రెస్ వ్యవహరిస్తోందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ బాధ్యతను మరిచి ప్రధానమంత్రిని కించపరిచేలా సోషల్ మీడియా పోస్టులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. దాయాది దేశంతో యుద్ధమేఘాలు కమ్ముకున్న సమయంలో.. బాధ్యతాయుత ప్రతిపక్షంగా వ్యవహరించాల్సిన కాంగ్రెస్ పార్టీ.. అన్ని విలువలకు తిలోదకాలిచ్చింది. పాకిస్తాన్, ఉగ్రవాదులు మాట్లాడుతున్న భాషలో.. మాట్లాడుతోంది. పాకిస్తాన్ మంత్రులు, కాంగ్రెస్ పార్టీ నేతల ఆలోచన ఒకే రకంగా ఉందని అర్థమవుతోందన్నారు.

మిగతా 2 లో





## అఖిలపక్షానికి రాకుండా ఎన్నికల ప్రచారానికా

మోడీ తీరుపై మండిపడ్డ జైరామ్ రమేశ్

**న్యూఢిల్లీ,ఏప్రిల్29 గాండీవం:**

పహల్గాం ఉగ్రదాడిపై అఖిల పక్ష సమావేశానికి ప్రధాని మోడీ గైర్హాజరు కావడంపై కాంగ్రెస్ ఎంపి జైరాం రమేష్ మండిపడ్డారు. రాబోయే బీహార్ ఎన్నికల ప్రచారంలో పాల్గనేందుకు ప్రధాని మోడీకి సమయం ఉంది, కానీ అఖిలపక్ష సమావేశానికి

మిగతా 2 లో

## కాళేశ్వరం అవినీతిని కప్పిపుచ్చే యత్నం

కేంద్రం నివేదికను తప్పపట్టడం దుర్మార్గం

సొంత నిర్ణయాలతో లక్షకోట్లు నీటిపాలుచేశారు

అయినా సిగ్గూఎగ్గు లేకుండా మాట్లాడితే ఎలా

బిఆర్‌ఎస్ నేతల తీరుపై మండిపడ్డ మంత్రి ఉత్తమ్



**హైదరాబాద్,ఏప్రిల్29 గాండీవం:**

మిగతా 2 లో



మిగతా 2 లో

## పహల్గాం దాడిపై పార్లమెంటులో చర్చిద్దాం

సభలను అత్యవసరంగా సమావేశ పర్చండి

ప్రధాని మోడీకి కాంగ్రెస్ అగ్రనేతల లేఖ

**న్యూఢిల్లీ,ఏప్రిల్29 గాండీవం:**

## బిజెపి, కాంగ్రెస్ కుమ్మక్కు రాజకీయాలు

కాళేశ్వరంపై ఎన్డీఎస్ఏ నివేదికలో అవినీతి ప్రస్తావన లేదు

ఉత్తమ్ వ్యాఖ్యలను ఖండించిన మాజీమంత్రి హరీష రావు

**హైదరాబాద్,ఏప్రిల్29 గాండీవం:**

కాళేశ్వరంపై ఎన్డీఎస్ఏ ఇచ్చిన నివేదిక మీద నీటిపారుదల శాఖమంత్రి ఉత్తమ్ మాట్లాడినవన్నీ అబద్ధాలేనని భారాస నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. మేడిగడ్డలో అవినీతి జరిగిందని ఎన్డీఎస్ఏ ఎక్కడా చెప్పలేదన్నారు. రాష్ట్రమంతటా బీఆర్ఎస్ రజతోత్సవ సభ, కేసీఆర్ ప్రసంగంపై చర్చ జరుగుతోందనే అక్కసుతో ప్రజల దృష్టి మళ్లించేందుకు ప్రయత్నిస్తున్నారని దుయ్యబట్టారు.

మిగతా 2 లో





## తెలంగాణ ఆర్టీసీలో సమ్మె సైరన్

7వ తేదీ నుండి నిరవధిక సమ్మెకు నిర్ణయం

సమ్మె పోస్టర్ ఆవిష్కరించిన కార్మిక జెఎసి

**హైదరాబాద్,ఏప్రిల్29 గాండీవం:**

తెలంగాణ ఆర్టీసీలో సమ్మె సైరన్ మోగింది. ఉద్యోగుల డిమాండ్లపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడంతో మే 7వ తేదీ నుండి నిరవధిక సమ్మె చేయాలని ఆర్టీసీ కార్మిక సంఘాలు నిర్ణయించాయి. ఈ సందర్భంగా సమ్మె సంబంధించిన పోస్టర్ ను ఆర్టీసీ కార్మిక జేఏసీ ఆవిష్కరించింది. మే డే స్ఫూర్తితో ఆర్టిసి సమ్మెకు సిద్ధం అయ్యింది. ప్రభుత్వం స్పందించి సమస్యల నివారణకు చర్యలు చేపట్టాలని, మా న్యాయమైన డిమాండ్ ల పై స్పందించాలని జేఏసీ నాయకులూ అన్నారు. ఇక సమ్మెకు ముందు ఆర్టిసి కార్మికులు మే 5 న కార్మిక కవాతు చేపడుతున్నామని, ఆర్టీసీ కళ్యాణ మండపం నుండి బస్సు భవన్ వరకు సమ్మెకు మద్దతుగా ఆర్టీసీ యూనిఫారంలో కవాతు చేపట్టబోతున్నట్లు తెలిపారు. ఇకపోతే, కొన్ని ఆర్టీసీ కార్మికుల సంఘాలు జేఏసీలోకి వస్తామని, మళ్లీ యాజమాన్యాలకు మద్దతుగా మాతో కలవడం లేదని.. యూనియన్ లకు అతీతంగా అందరూ సమ్మెకు కలిసి రావాలని పిలుపు ఇచ్చారు.

మిగతా 2 లో



## ఉగ్రవాదం అణచివేతలో సైన్యానికి పూర్తి స్వేచ్ఛ

ఉగ్రవాదులు, వారిని పెంచి పోషిస్తున్న వారిని పాతాళంలో తొక్కేస్తాం

▶ సైన్యం నిర్ణయం మేరకు ఆపరేషన్ నిర్వహణ ▶ భారత సైన్యం శక్తి సామర్థ్యాలపై అపార నమ్మకం ▶ ఉన్నతస్థాయి సమీక్షలో ప్రధాని మోడీ విస్పష్ట ప్రకటన

**న్యూఢిల్లీ,ఏప్రిల్29 గాండీవం:**

ఉగ్రవాదాన్ని అణిచివేసే విషయంలో సైనిక దళాలకు పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నట్టు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రకటించారు. ఆపరేషన్ నిర్వహణ, సమయం, తేదీ, టార్గెట్‌లను సైన్యమే నిర్ణయిస్తుందని, భారత దళాల సామర్థంపై తమకు పూర్తి విశ్వాసం ఉందని చెప్పారు. పహల్గాం దాడి అనంతర పరిణామాలు, భద్రత, సన్నద్ధతపై ప్రధానమంత్రి తన నివాసంలో మంగళవారం సాయంత్రం కీలక సమావేశం నిర్వహించారు. సుమారు గంటన్నర సేపు ఈ సమావేశం జరిగింది. పహల్‌గామ్‌లో ఉగ్రవాదులు దారుణ మారణహోమానికి పాల్పడి వారం రోజులు పూర్తయింది.

మిగతా 2 లో



ప్రజల సమస్యలపై గాండీవం

## సంపాదకీయం

### పాక్‌ను కోలుకోకుండా

# దెబ్బకొట్టాలి !

ముల్లును ముల్లుతోనే తీయాలి. కుక్కకాటుకు చెప్పుదెబ్బ అన్నట్లుగా ఉండాలి. పాక్ ఏర్పడడమే మత ఛాందసవాందతో ఏర్పడింది. తాము భారత్‌ను చీల్చి ఏర్పడ్డామన్న జ్ఞానం వారిలో లేదు. అలాగే భారత్ భిక్షతో దేశంగా ఏర్పడ్డామన్న కృతజ్ఞత బంగ్లాదేశీయులకు లేదు. ఈ రెండు దేశాల్లో మిగిలిన అరకొర హిందువులను తన్ని తరిమేయడం..కశ్మీర్ సహా భారత్‌లో చిచ్చుపెట్టడం వీరి లక్ష్యంగా ఉంది. అది ఎప్పుడో రుజువయ్యింది. మనం శాంతి వచనాలు పలుకుతూ పోతే సమస్య పరిష్కారంకాదు. భారత్‌తో పెట్టుకుంటే అంతే సంగతులు అన్న విధంగా మన జవాబు ఉండాలి. రష్యా ఉక్రెయిన్‌పై దాడిచేసింది. ఇజ్రాయిల్ పాలస్తీనాపై దాడులు చేస్తూనే ఉంది. ఇలాంటి దెబ్బలు మనం కూడా కొట్టగలగాలి. నష్టం కలిగినా ఫర్వాలేదు. దేశాన్ని పటిష్టం చేసే క్రమంలో మనమంతా త్యాగాలకు సిద్ధపడాలి. ఈ దేశాన్ని వందలాది ఏళ్లుగా ఎందరో దాడులు చేసి ధ్వంసం చేశారు. మనలను బానిసలుగా మార్చారు. ఇవన్నీ మనకు గుణపాఠం కావాలి. ఇంకా దాడులను తట్టుకుంటూ పోదాం అన్న పద్దతి మాత్రం మంచిది కాదు. పహల్గాం దాడి జరిగి వారం రోజులు అవుతోంది. పాక్ నుంచి శిక్షణ పొందిన ముష్కరులే దాడికి కారణమని తేలింది. ముంబై దాడులు కావచ్చు..పుల్వామా దాడి కావచ్చు...పహల్గామ్ కావచ్చు.. అన్నీ పాక్ కుతంత్రాల వల్లనే జరిగిన ఘటనలు. అయినా దాయాది దేశానికి బుద్ది రావడం లేదు. పహల్గాం దాడిలో పాల్గొన్న నలుగురు ఉగ్రవాదుల్లో ఒకడైన హషిమ్ మూసా పాక్ సైన్యంలో మాజీ పారా కమాండో అని దర్యాప్తులో తేలింది. దీనిని బట్టి పాక్ సైన్యంలో పనిచేసిన వారు ఆ తరవాత ఎలా ఉగ్రవాదులుగా మారుతున్నారో గమనించాలి. ప్రస్తుతం అతడు కరుడుగట్టిన టెర్రరిస్టుగా మారినట్లు దర్యాప్తు బృందాలు పేర్కొన్నాయి. పాక్‌కు చెందిన లష్కరే తోయిబాతో కలిసి అతడు పని చేస్తున్నట్లు వెల్లడించాయి. ఆ సంస్థ మాస్టర్ మైండ్లే అతడిని కశ్మీర్‌కు పంపినట్లు- పేర్కొన్నాయి. ఇప్పటికే భారత సైన్యం ఉగ్రవాదులకు అనుకూలంగా పని చేస్తున్నారన్న అనుమానంతో వందల మంది స్థానికులను అదుపులోకి తీసుకొంది. వీరిలో 15 మంది ఉగ్రవాద ఓవర్ గ్రౌండ్ వర్కర్స్, మూసాకు ఉన్న సైనిక నేపథ్యాన్ని ధ్రువీకరించారని అధికారులు వెల్లడించారు. అతడు పాక్ స్పెషల్ సర్వీస్ గ్రూప్ నుంచి లష్కరేలోకి సహాయకారిగా వచ్చినట్లు తెలుస్తోందని సైన్యం ధృవీకరించింది. ఇంతకన్నా ఆధారాలు ఇక అవసరం లేదు. కాశ్మీర్‌లో 370 ఆర్టికల్ ఎత్తేసిన తరవాత అక్కడ శాంతి నెలకొనడమే గాకుండా స్థానికులకు ఉపాధి దక్కుతోంది. పర్యాటకం పెరిగింది. అక్కడి యువతలో కూడా మార్పు వచ్చింది. వారంతా జనజీవన స్రవంతిలో కలిసి పోతున్నారు. దీనిని విచ్చిన్నం చేసే పన్నాగమే ఉగ్రదాడి అని తేలింది. కశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఘటన అమాన వీయమైనదే కాదు.... మనిషన్నవాడు చేసే పని కాదు. ఇది కేవలం రాక్షస జాతి మాత్రమే చేస్తుంది. పాక్ పెంచి పోషిస్తున్న రాక్షసులు భారత్‌ను లక్ష్యంగా చేసుకుంటున్నారు. ఇందుకుమనం కూడా సన్నద్ధం కావాలి. మరణించిన వారి ఆత్మకు శాంతి జరగాలి. ఉగ్రమూకలను చీల్చి చెండాడం ద్వారా మన సత్తా చాటాలి. అలాగే కాశ్మీర్‌లో ఉంటూ...ఉగ్రమూకలను పెంచి పోషిస్తున్న కొందరు పాక్ సానుభూతిపరులను కూడా గుర్తించి కఠినంగా శిక్షించాలి. వారిని కూడా ఉగ్రదాడులకు బాధ్యులను చేయాలి. భూతల స్వర్గంగా భావిస్తున్న కశ్మీర్‌ను చూడాలని వెళ్లిన పర్యాటకులను హతమార్చిన ఘటనను ఇప్పటికీ భారతీయులు జీర్ణించుకోలేక పోతున్నారు. ఈ నరమేధాన్ని ప్రపంచ దేశాలు అన్నీ తీవ్రంగా నిరసించాయి. కేంద్ర ప్రభుత్వం ఇందుకు తగిన విధంగానే ప్రతిస్పందించింది. ఈ దుర్ఘటనకు కారణమైన ది రెసిస్టెన్స్ ఫ్రంట్ (టిఆర్‌ఎఫ్)ను, దానికి సహకారం అందించిన లష్కర్ ఎ తోయిబాను, దీనికి వెన్నుదన్నుగా ఉన్నదను కుంటున్న పాకిస్థాన్‌ను లక్షంగా చేసుకొని తక్షణ చర్యలు చేపట్టింది. తక్షణమే రెండు దేశాల ద్వైపాక్షిక సంబంధాలను రద్దు చేయడం, నీటి ఒప్పందాలను వెనక్కు తీసుకోవడంతోపాటు ఇంకా అనేక చర్యలు చేపట్టింది. సరిహద్దులను మూసివేయడం కూడా వెంటనే అమలు చేశారు. అదే విధంగా దాడికి బాధ్యులైన వారి లక్షంగా గాలింపు ముమ్మరం చేశారు. ఇవన్నీ ఊహించినవే అయినా సరిపోవని గుర్తించాలి. ప్రజల్లో వస్తున్న తీవ్ర నిరసన కారణంగా దాడులకు తక్షణ చర్యలు ఉండాలి. ఇప్పటికే కాశ్మీర్‌లో వేలాదిమంది పౌరులు, సైనికులు నేలకొరిగారు. వేలాదిమందిని హత్యలు చేశాలరు. లక్షల మందిని మత మార్పిళ్లు చేశారు. ఇవన్నీ గమనించిన తరవాతనే కేంద్రం 2019లో 370 ఆర్టికల్ రద్దు చేసి కశ్మీర్ స్వయం ప్రతిపత్తిని ఎత్తేసింది. దీంతో సాధారణస్థితికి వచ్చి కాశ్మీర్ పర్యాటకంగా మళ్లీ చిగురించింది. దీనిని జీర్ణించుకోలేని పాక్ పాపాల భైరవులు దాడులకు తెగించారు. ఈ క్రమంలో అసవరమైతే యుద్ధం దాకా కూడా భారత ప్రభుత్వం వెళ్లవచ్చునని పరిశీలకులు భావిస్తున్నారు. ఈ క్రమంలో ఇక పాక్‌ను ఎంతమాత్రం నమ్మరాదు. పాముకు పాలుపోసి పెంచినట్లుగా మన గత పాలకులు పాక్ పాలకులకు చేయూతను ఇచ్చారు. అందువల్ల మనం ఎంతమాత్రం ఉపేక్షించరాదు. కష్టమైనా, నష్టమైనా దేశాన్ని ఏకతాటిపైకి తీసుకుని రావాలి. రాజకీయపార్టీలు కూడా విభేదాలు పక్కన పెట్టి పాక్‌కు గుణపాఠం చెప్పే ప్రయత్నాలకు బేషరతు మద్దతు పలకాలి. అలాగే పాక్ ఉనికినే ప్రశ్నార్థకం చేసేలా ప్రతీకార చర్యలు ఉండాలి. అప్పుడే భారత్‌కు శాంతి. గత కొన్నేళ్లుగా మరణించిన వారి ఆత్మలకు శాంతి చేకూరుతుంది.

## కాళేశ్వరం అవినీతిని కప్పిపుచ్చే యత్నం

మొదటి పేజీ తరువాయి

కాళేశ్వరం ప్రాజెక్టులో తీవ్రమైన లోపాలు ఉన్నట్లు ఎన్‌డీఎస్‌ఏ నివేదిక ఇచ్చిన తర్వాత కూడా భారాస నేతలు సిగ్గుపడటం లేదని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి విమర్శించారు. కావాలని ఎదురుదాడి చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూస్తున్నారని మండిపడ్డారు. ఇంతపెద్ద కుంభకోణం జరిగి లక్షకోట్లు నీటి పాలైతే దానిమీద వారికి చీమకుట్టినట్లుగా కూడా లేదన్నారు. 'ఎన్‌డీఎస్‌ఏ ఎవరు..? వాళ్లెవరు నివేదిక ఇవ్వడానికి' అని కించపరిచేలా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఎక్కువ కమిషన్లు వస్తాయని గత ప్రభుత్వ నేతలు కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టారని ఆరోపించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన కాళేశ్వరం ప్రాజెక్టుపై ఇటీవల ఎన్‌డీఎస్‌ఏ ఇచ్చిన నివేదికపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. కమిషన్ల కోసం ప్రాజెక్టు అంచనాను భారీగా పెంచుకుంటూ పోయారని మండిపడ్డారు. రూ.80వేల కోట్లకు అనుమతులు తీసుకుంటే..ఇప్పటికే రూ.లక్ష కోట్లు దాటిపోయిందని అన్నారు. వివిధ పేర్లతో కార్పొరేషన్లు ఏర్పాటు చేసి రుణాలు తీసుకున్నారు. అధికశాతం వడ్డీకి స్వల్పకాలిక రుణాలు తీసుకున్నారు. భారాస హయాంలోనే ప్రాజెక్టు నిర్మించారు. వాళ్ల హయాంలోనే కూలిపోయింది. ఇంతకన్నా సిగ్గుచేటు మరోటి ఉండదన్నారు. బ్యారేజీ పూర్తయిన తొలి ఏడాదిలోనే లోపాలు బయటపడ్డాయి. లోపాలు ఉన్నాయని ఇంజినీర్లు చెప్పినా సరే.. పట్టించుకోకపోవడంతో నష్ట తీవ్రత పెరిగింది. మేడిగడ్డ నిర్మాణంలో లోపాలపై భారాస ఉన్నప్పుడు కూడా ప్రాథమిక నివేదిక ఇచ్చారు. బ్యారేజీ లోపలి భాగంలో నీళ్లు భూమిలోకి పోయి బ్యారేజీ వెలుపలకు వస్తున్నాయి. బ్యారేజీ నిర్మాణానికి మట్టి పరీక్షలు, నాణ్యత పరీక్షలు చేయలేదు. అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లోనూ సీపేజీ ఉందని ఎన్‌డీఎస్‌ఏ నివేదిక చెబుతోంది. నిర్మాణం మొదలుపెట్టిన 6 నెలల తర్వాత సీడబ్ల్యూసీకి డీపీఆర్ పంపించారు. ప్రాజెక్టును తుమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు మార్చవద్దని ఐదుగురు విశ్రాంత ఇంజినీర్లతో కేసీఆర్ ఏర్పాటు- చేసిన నిపుణుల బృందమే చెప్పింది. సీడబ్ల్యూసీకి ఇచ్చిన డీపీఆర్‌లో కూడా తర్వాత ఇష్టారాజ్యంగా మార్పులు చేశారు. డీపీఆర్‌కు విరుద్ధంగా కేసీఆర్ ఎలా చెప్తే అలా నిర్మించేశారు. భారాస నేతల నిర్లక్ష్యం, కక్కుర్తి, అవినీతి వల్ల ప్రాజెక్టు పనికిరాకుండా పోయిందని ఉత్తమ్ మండిపడ్డారు. వజ్రోత్సవ సభలో ఏదేదో మాట్లాడిని కెసిఆర్ దీనిపై ఎందుకు నోరు మెదపలేదన్నారు. ఎన్‌డీఎస్‌ఏ అనేది పార్లమెంట్ చట్టం ద్వారా ఏర్పడింది. చట్టం చేసినప్పుడు భారాస ఎంపీలు మద్దతిచ్చారు. బ్యారేజీల భద్రతపై ఎన్‌డీఎస్‌ఏ అత్యున్నత బోర్డు. దేశంలోని 700 బ్యారేజీల భద్రతను పరిశీలిస్తోంది. వివిధ అంశాల్లో అంతర్జాతీయ స్థాయి నిపుణులతో ఈ బోర్డు ఏర్పాటైంది. తుమ్మిడిహట్టి కాదని మేడిగడ్డ వద్ద ప్రాజెక్టు నిర్మించడమే ప్రధాన లోపమని ఎన్‌డీఎస్‌ఏ చెప్పింది. మేడిగడ్డ ప్రతిపాదనను సీడబ్ల్యూసీ ప్రారంభంలోనే తోసిపుచ్చింది. ఇవన్నీ మరచి బిఆర్‌ఎస్ నేతలు మాట్లాడడానికి సిగ్గుండాలని అన్నారు.

## పహల్గాం దాడిపై పార్లమెంటులో చర్చిద్దాం

మొదటి పేజీ తరువాయి

జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో అత్యవసరంగా పార్లమెంట్ ఉభయ సభల ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ కోరింది. ఈ మేరకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ లేఖ రాశారు. అత్యవసరంగా పార్లమెంట్ ఉభయ సభల ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని లేఖలో కోరారు. వీలైనంత త్వరగా ఏర్పాటు చేసి ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారతదేశం ఎల్లప్పుడూ కలిసి నిలబడతామని చూపించాలని లేఖలో రాహుల్ కోరారు. పహల్గామ్ ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన 26 మందికి నివాళు లర్పించేందుకు సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా భారత పార్లమెంటు సాక్షిగా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించాలని లేఖలో తెలిపారు. కాగా.. పహల్గామ్ దాడి జరిగిన వెంటనే తర్వాతి రోజు సీడబ్ల్యూసీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. పహల్గామ్ ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తూ తీర్మానం కూడా చేశారు. భారత ప్రభుత్వం తీసుకునే అన్ని చర్యలకు తాము మద్దతుగా ఉంటామని కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ- సమావేశం నిర్ణయం తీసుకుంది. ఆ తరువాత జరిగిన అఖిల పక్ష సమావేశానికి రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేతో పాటు- అన్ని పార్టీల నేతలు హాజరయ్యారు. ఆ సమావేశంలో భారత ప్రభుత్వం చేపట్టే చర్యలన్నింటికీ మద్దతుగా ఉంటామని, వెంటనే చర్యలు చేపట్టాలని అన్నారు. అయితే ఆ సమావేశానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హాజరుకాకపోవడాన్ని మల్లికార్జున ఖర్గే తీవ్రంగా తప్పుబట్టారు. టు-వంటి ముఖ్యమైన సమావేశానికి ప్రధాని మోదీ వచ్చి అక్కడ జరిగిన సంఘటనలను వివరించి ఉంటే బాగుండేదని, ఇప్పటికైనా ప్రభుత్వం, ప్రధాని మోదీ పార్లమెంటు- సమావేశాలను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. టీఎంసీ నేత సుధీప్ బందోపాధ్యాయ, ఆప్ నేత సంజయ్ సింగ్ కూడా ఈ దాడి ఘటన భద్రతా లోపాలను చూపిస్తోందని.. ఈ క్రమంలో భద్రతా లోపాలు ఎందుకు జరిగాయి.. వాటిని ఏ విధంగా సరిచేస్తున్నారు అనే దానిపై ప్రధాని మోదీ జవాబు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే రాజ్యసభ సభ్యులు కపిల్ సిబల్ కూడా ప్రధాని మోదీకి లేఖ రాశారు. ఉగ్రవాదంపై దేశం ఏకమైందని.. ప్రపంచానికి సందేశం ఇవ్వడానికి పార్లమెంటులో ఏకగ్రీవ తీర్మానం ఆమోదించేందుకు ప్రత్యేక సమావేశం నిర్వహించాలని లేఖలో కోరారు. ఉగ్రవాద దాడుల ఫలితంగా ఉత్పన్నమయ్యే పరిస్థితిని ఎదుర్కోవడానికి సమిష్టి సంకల్పాన్ని రూపొందించాలని విజ్ఞప్తి చేశారు.అయితే బైసరన్ లోయ తెరిచిన విషయం తమకు తెలియదని కేంద్రం తెలిపింది. ఇది కచ్చితంగా భద్రతా వైఫల్యమేనని ఎంపీ సుప్రియా సూలే పేర్కొన్నారు.

### దేశానికి రోల్ మోడల్‌గా

## భూ భారతి

మొదటి పేజీ తరువాయి

సభ ప్రారంభానికి ముందు తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. అనంతరం భూ భారతి చట్టంపై ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించారు. చట్టంలోని అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రదర్శించి అందులోని అంశాలను జిల్లా కలెక్టర్ వివరించారు.అనంతరం మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. ధరణి వల్ల రైతుల వారసత్వంగా వచ్చే భూమిని అనుభవించలేక అనేక సమస్యలు ఏర్పడ్డాయని, వాటి చిక్కుముడి విప్పడానికే భూ భారతి దోహదపడుతుందని తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికి రెండంచల వ్యవస్థను తీసుకువచ్చినట్లు- తెలిపారు. సభలో రైతులు కొంగరి భాస్కరరావు, విజయ్ కుమార్, గోపాల రాధాకృష్ణ సమస్యలను నేరుగా అడిగి తెలుసుకుని పరిష్కరించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. భూ భారతి చట్టం ప్రజలకు అందినప్పుడు దానికి సార్ధకత చేకూరుతుందని, అందుకు అధికారులు నిబద్ధతతో పనిచేయాలన్నారు. రికార్డుల్లో తప్పుల సవరణ, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, భూముల సర్వే, మ్యాప్ తయారీ , పెండింగ్ సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారంలో అధికారులు నిజాయితీగా పనిచేయాలని, లేకుంటే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. వరంగల్ నగర పరిధిలోని 32వ డివిజన్ బిఆర్‌నగర్‌లో మంగళవారం సన్నబియ్యం లబ్ధిదారుడు సింగబోయిన అనిల్ కుమార్ ఎల్లమ్మ ఇంట్లో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, ఎంఎల్‌ఏ నాగరాజు, నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, బల్దియా కమిషనర్ అశ్విని థానాజీ వాకడే భోజనం చేశారు. లబ్ధిదారులు అందించిన ఆతిథ్యానికి ముగ్ధులైన మంత్రులు అన్నదాత సుఖీభవ అంటూ కుటుంబ సభ్యులను శాలువతో సత్కరించి, నజరానా అందజేశారు.

## పాక్ ప్రతినిధుల్లా కాంగ్రెస్ నేతల తీరు

మొదటి పేజీ తరువాయి

పాకిస్తాన్ మంత్రులు.. భారతదేశానికి వ్యతిరేకంగా మాట్లాడితే, దానికి మద్దతుగా కాంగ్రెస్ నేతలు మాట్లాడటం సిగ్గుచేటు. కాంగ్రెస్ నేతలు చేసిన ట్వీవట్లను పాకిస్తాన్ రీట్వీట్ చేయడం.. వీరిద్దరి మధ్య ఉన్న అక్రమ స్నేహబంధానికి అద్దం పడుతోంది. పహల్‌గామ్ ఘటన తర్వాత.. భారతీయుల రక్తం ఉడుకుతోంది. పాక్ కు దిమ్మతిరిగే సమాధానం ఇస్తామని ప్రధానమంత్రి నరేంద్రమోదీ స్పష్టమైన సందేశాన్ని ఇచ్చారు. ఈ సమయంలో ప్రధానమంత్రికి, కేంద్ర ప్రభుత్వానికి, భారతీయ సైన్యానికి అండగా ఉండాల్సిన బాధ్యతను మరిచిన కాంగ్రెస్ పార్టీ.. ఉగ్రవాదుల భాషలో మాట్లాడుతుండటం అత్యంత హేయమైనచర్య. ప్రధానమంత్రి చిత్రంలో తలను తొలగించి 'గాయబ్'అని పోస్టు చేయడం కాంగ్రెస్ పార్టీలో పెరుగుతున్న అసహనానికి నిదర్శనమని అన్నారు. ఈ సారి కూడా ఎమ్మెల్సీ ఎన్నికల్లో మజ్లిస్ పార్టీకి కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీలు మద్దతిచ్చాయి. మజ్లిస్ పార్టీతో ఒప్పందం కుదుర్చుకున్నారు. మజ్లిస్ పార్టీని ఎదిరించే సత్తా బీజేపీకే ఉందనే సంకేతాలు స్పష్టంగా హైదరాబాద్ ప్రజలకు ఇచ్చాం.. రాబోవు గ్రేటర్ ఎన్నికల్లో బీజేపీ, మజ్లిస్ పార్టీల మధ్యే పోటీ ఉంటుందని కిషన్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పాలనలో కంటే మోడీ వచ్చాక ఉగ్రవాదం పూర్తిగా తగ్గింది.. కాంగ్రెస్ హయాంలో హైదరాబాద్ లో అనేక సార్లు బాంబు బ్లాస్ట్ లు జరిగాయి.. ఉగ్రవాదంపై జీరో టోలరెన్స్ విధానంతో మంచి ఫలితాలు వచ్చాయి.. 370 రద్దు తర్వాత కశ్మీర్ అభివృద్ధి వైపుకు పయనిస్తుంది.. కశ్మీర్ అభివృద్ధి ఈ దేశంలో ఉన్న అంతర్గత శక్తులకు, పాకిస్తాన్ శక్తులకు ఏమాత్రం ఇష్టం లేదు.. శాంతి సమస్యతో ముందుకు వెళ్తున్న కశ్మీర్ ను చూసి పాకిస్తాన్ సహించలేకపోతుంది.. పెహల్గంలో హిందువులు, ముస్లింలను విభజించి, అతి కిరాతంగా కాల్చి చంపారు.. కశ్మీర్ సినిమాను నాడు కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకింది.. నేడు పెహల్గం ఘటన అదే కశ్మీర్ ఫైల్స్ సినిమాను తలపించింది.. పెహల్గం ఘటనను యావత్ దేశం వ్యతిరేకిస్తోంది.. దేశం శాంతి, సామరస్యంతో ఉండాలి.. ఉగ్ర శక్తులు భారతాన్ని ఏం చెయ్యలేవు.. భారత ప్రజలు ఐకమత్యంతో కలిసి ముందుకు నడవాలని మంత్రి కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు.

## అఖిలపక్షానికి రాకుండా ఎన్నికల ప్రచారానికా

మొదటి పేజీ తరువాయి

హాజరయ్యేందుకు సమయం లేదని ఎద్దేవా చేశారు. బాధ్యత వహించాల్సి సమయంలో ప్రధాని మోడీ 'గాయబ్' అయ్యారని అంటూ ఆయన సోమవారం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. పహల్గాం ఉగ్రదాడిపై ఏప్రిల్ 22న అఖిల పక్షం నిర్వహించాలని డిమాండ్ చేశామని అన్నారు. ప్రధాని విదేశీ పర్యటన నుండి తిరిగి వచ్చారు కానీ, బీహార్ ఎన్నికల ప్రచారానికి వెళ్లారని అన్నారు. ప్రధానికి బీహార్ ఎన్నికల పచారంలో ప్రసంగించేందుకు సమయం ఉంది కాని అఖిలపక్ష సమావేశంలో ప్రసంగించేందుకు సమయం లేదని అన్నారు. పార్లమెంట్ ప్రత్యేక సెషన్ నిర్వహించాలని, దీనిలో అంశంపై రాజకీయ ఎజెండా లేదని అన్నారు. మనమంతా ఐక్యంగా ఉన్నామని ప్రపంచానికి చూపించడానికి, ఐక్యంగా ఉండాల్సిన సమయమిదని అన్నారు. పహల్గాం ఉగ్రదాడిపై పార్లమెంట్ ప్రత్యేక సెషన్ నిర్వహించాలని కోరుతూ లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేలు సోమవారం ప్రధాని మోడీ లేఖ రాశారు. పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి ప్రతి భారతీయుడిని ఆగ్రహానికి గురిచేసింది. ఈ క్లిష్ట సమయంలో,. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా మనమంతా ఐక్యంగా ఉంటామని భారతదేశం చూపాల్సి వుందని లేఖలో పేర్కొన్నారు. ప్రతిపాదిత పార్లమెంట్ సెషన్ దాడిపై ఉమ్మడి వైఖరిని వ్యక్తీకరించడానికి ఒక వేదికగా ఉంటుందని, పరిస్థితిని ఎదుర్కొనే సమిష్టి సంకల్పాన్ని ప్రదర్శిస్తుందని ఖర్గే తన లేఖలో పేర్కొన్నారు. ఐక్యత, సంఘీభావంపై ప్రతిపక్షాల నమ్మకాలు ఈతరుణంలో అత్యవసరమని గుర్తించారు.

### తెలంగాణ ఆర్టీసీలో

## సమ్మె సైరన్

మొదటి పేజీ తరువాయి

ఆర్టీసీ విలీనాన్ని సీఎం చేపట్టాలని, ప్రజాపాలన చేయాలని కోరుతున్నట్లు- వారు పేర్కొన్నారు. ప్రైవేటీకరణ మూలమైన ఎలక్ట్రిక్ బస్సు లను ఆర్టీసీ యాజమాన్యం కొని నడపాలని, 2021 వేతన సవరణ చేపట్టాలని వారు కోరారు. అలాగే ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ఆర్టీసి కార్మికులకు ఉద్యోగులకు జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేసారు. 16 వేల మంది రిటైర్ అయిన ఖాళీలను భర్తీ చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేసారు.

### బిజెపి, కాంగ్రెస్ కుమ్మక్కు

## రాజకీయాలు

మొదటి పేజీ తరువాయి

ఎన్డీఎస్‌ఏ ఎన్డీయే ప్రభుత్వ జేబు సంస్థగామారిందని హరీశ్‌రావు ఆక్షేపించారు.కాళేశ్వరంపై ఎన్డీఎస్‌ఏ నివేదికపై మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌పై హరీశ్‌రావు స్పందించారు. ఈ సందర్భంగా పలువురు నేతలతో కలిసి ఆయన తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. జాతీయ డ్యామ్ సేఫ్టీ చట్టాన్ని కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించింది. కొడంగల్ నారాయణపేట ఎత్తిపోతలకు డీపీఆర్ ఉందా? డీపీఆర్ లేకుండానే కొడంగల్ ఎత్తిపోతల పనులు ప్రారంభించారు. పోలవరంలో దయాఫ్రమ్ వాల్ కొట్టు-కుపోతే ఎన్డీఎస్‌ఏ ఎందుకు మాట్లాడలేదు? పోలవరానికి ఎందుకు పోలేదు? ఎందుకు నివేదిక ఇవ్వలేదు? ఎన్డీఎస్‌ఏ అనేది ఎన్డీయే ప్రభుత్వ జేబు సంస్థగా మారింది. కాంగ్రెస్, భాజపా కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నాయని విమర్శించారు.

### ఉగ్రవాదం అణచివేతలో సైన్యానికి

## పూర్తి స్వేచ్ఛ

మొదటి పేజీ తరువాయి

ఈ ఘటనలో 26 మంది పర్యాటకులు మృత్యువాత పడ్డారు. ఈ దాడి తర్వాత కేంద్రం పాకిస్థాన్‌కు బుద్ధి వచ్చేలా పలు నిర్ణయాలు తీసుకుంటోంది. తాజాగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నివాసంలో ఉన్నతస్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మోదీ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ఉగ్రవాద నిర్మూలనకు దృఢచిత్తంతో ఉన్నమని ప్రధాని తెలిపారు. ఉగ్రవాదాన్ని అణిచివేయడం జాతీయ సంకల్పం అని ఆయన అన్నారు. సాయుధ దళాల సామర్థ్యంపై పూర్తి విశ్వాసం ఉందని ఆయన తెలిపారు. తీవ్రవాదం అణిచివేయడంలో, అందుకు తగిన కార్యాచరణ రూపొందించుకోవడంలో సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నామని పేర్కొన్నారు. ఎప్పుడు, ఎలా స్పందించాలో నిర్ణయం తీసుకొనే స్వేచ్ఛ పూర్తిగా సైన్యానిదే అని ఆయన స్పష్టం చేశారు. ప్రధాని అధ్యక్షతన ఈ సమావేశం దాదాపు గంటన్నరపాటు- కొనసాగింది. ఈ సమావేశంలో రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, సిడిఎస్ జనరల్ అనిల్ చౌహాన్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోబాల్ పాటు- వివిధ దళాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఉగ్రవాదాన్ని అణచివేయాలనేదే దేశ సంకల్పమని ప్రధాని మోదీ ఉద్ఘాటించారు.చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ సహా త్రివిధ దళాల అధిపతులతో ఉన్నత స్థాయి సమావేశం సందర్భంగా ప్రధాని మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. పహల్గాం ఉగ్రదాడి అనంతరం దేశంలో అంతర్గత భద్రత, సరిహద్దులో నెలకొన్న పరిస్థితులపై ప్రధాని మోదీ తన నివాసంలో కీలక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాకిస్థాన్‌ను ప్రస్తావించిన ప్రధాని మోదీ.. ఉగ్రవాదులు, వారిని పెంచి పోషిస్తున్న వారిని పాతాళంలో తొక్కేస్తామని స్పష్టం చేసినట్లు- తెలుస్తోంది. అంతేకాదు, వారి ఊహకందని రీతిలో చర్యలు ఉంటాయని చెప్పినట్లు సమాచారం. పహల్గాం ఉగ్రఘటనకు ప్రతీకార దాడులు తప్పవని ఊహాగానాలు వ్యక్తమవుతున్న వేళ ప్రధాని మోదీ మాటలు వీటికి మరింత బలాన్ని చేకూరుస్తున్నాయి. మరోవైపు భద్రతారంగ కేబినెట్ కమిటీ బుధవారం సమావేశం కానుంది. వారం రోజుల వ్యవధిలో భేటీ- కానుండటం రెండోసారి. అనంతరం మోదీ నేతృత్వంలో రాజకీయ వ్యవహారాల కేబినెట్ కమిటీ- సమావేశం కానుందని సమాచారం. ఇందులో సీసీఎస్‌లోని ఐదుగురు సభ్యులతో పాటు- రవాణా, ఆరోగ్య, వ్యవసాయ, రైల్వే మంత్రులు ఉన్నారు. ఇలా కీలక భేటీ-లు జరిగే ఒకరోజు ముందే త్రివిధ దళాల అధిపతులతో ప్రధాని మోదీ సమావేశం ఏర్పాటు- చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇదిలా ఉంటే, 2016లో ఉరిలో ఉగ్రదాడి తర్వాత నియంత్రణ రేఖ వెంబడి భారత సైన్యం మెరుపుదాడులు చేసింది. అనంతరం 2019లో సీఆర్పీఎఫ్ బలగాలే లక్ష్యంగా పుల్వామాలో జరిగిన దాడి అనంతరం భారత సైన్యం సర్జికల్ స్ట్రయిక్స్ చేపట్టిన సంగతి తెలిసిందే.

# 139 వ మేడే ను జయప్రదం చేయండి...!

## మే 20 న దేశవ్యాప్త సమ్మె ను సింగరేణి లో జయప్రదం చేయండి...!!

## ఏఐటియుసి లో చేరిన మహిళా ఉద్యోగు లు .

## కోడ్ ఆఫ్ డిసిప్లిన్ ను సింగరేణి లో అమలు చేయండి.

(గోదావరిఖని గాండీవం పత్రిక ఏప్రిల్ 29)

పెర్క్ పై ఆదాయపు పన్ను మినహాయింపు కోసం...స్వంత ఇంటి పథకం అమలు కోసం.... మారుపేర్లు విజిలెన్స్ బాధితుల సమస్యను పరిష్కరించడానికి యాజమాన్యం గుర్తింపు సంఘం తో జరిగిన సమావేశాల్లో అంగీకరించిన విధంగా వేసిన కమీటీ లతో కాలయాపన చేయకుండా తొందరగా పరిష్కారం చేయాలి.... లేకుంటే ఏఐటియుసి ఆందోళన కార్యక్రమాలు చేపడుతుంది. అని ఏఐటీయూసీ నాయకులు హెచ్చరించారు ఈ సందర్భంగా జిడికె 11వ ఇంక్లైన్ లో జరిగిన గేట్ మీటింగ్ లో మాట్లాడిన ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మడ్డి ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శి కామ్రేడ్ కవ్వంపల్లి స్వామి, ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి కామ్రేడ్ ఆరెల్లి పోషం లు...ప్రపంచ కార్మిక దినోత్సవం మైన మేడే ను సింగరేణి లో ఘనంగా జరుపుకోవాలని, ఆర్జీ వన్ లో జరిగే మేడే ర్యాలీ లో కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం లు పేర్కొన్నారు. మంగళవారం సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని జిడికె 11వ ఇంక్లైన్ లో జరిగిన ఏఐటియుసి గేట్ మీటింగ్ లో వారు పాల్గొని మాట్లాడుతూ 139 సంవత్సరాల క్రితం చికాగో నగరంలో పని గంటలు తగ్గడం కోసం కార్మికులు చేసిన పోరాట ఫలితం గా మేడే ను జరుపుకుంటున్నామని వారు పేర్కొన్నారు. మేడే స్ఫూర్తితో సింగరేణి లో అనేక ఉద్యమాలు నిర్వహించి కార్మిక హక్కులు సాధించుకోవడం జరిగిందని వారు పేర్కొన్నారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా, సింగరేణి లో కొత్త గనులు రావాలని, ప్రైవేటీకరణ రద్దు చేయాలని, సంస్థ పరిరక్షణ కోసం, కార్మికుల సంక్షేమం కోసం, కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు పెంచాలని, మే 20 న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె లో భాగంగా సింగరేణి లో కూడా ఒక రోజు టోకెన్ సమ్మె ను విజయవంతం చేయాలని వారు కోరారు. అదేవిధంగా సింగరేణి లో కోడ్ ఆఫ్ డిసిప్లిన్ ను అమలు చేయకుండా యాజమాన్యం అధికార కార్యక్రమాలకు ఇతర సంఘాలను ఆహ్వానించడం సరైంది కాదని వారు ఆరోపించారు. కోడ్ ఆఫ్ డిసిప్లిన్ ప్రకారం ఏఐటియుసి కి అన్ని ఏరియాల్లో అధికారుల తో చర్చలు జరిపి కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు అవకాశం ఉందని, ప్రాతినిధ్య సంఘాన్ని కూడా ఓడిన ఏరియాల్లో కూడా యాజమాన్యం వారికి ప్రాధాన్యత ఇవ్వడం సరైంది కాదని వారు అన్నారు. ఎన్నికల్లో కార్మికుల తిరస్కరణకు గురైన, ప్రాతినిధ్య సంఘం గా గెలవలేని కార్మిక సంఘాల నాయకులు దేశంలో 105 సంవత్సరాల చరిత్ర, సింగరేణి లో 83 సంవత్సరాల చరిత్ర కలిగిన ఏఐటియుసి యూనియన్ పై విమర్శలు చేయడం సరైంది కాదని వారు అన్నారు. సింగరేణి లో నేడు అనుభవిస్తున్న అనేక హక్కులు ఏఐటియుసి చేసిన పోరాటాల ద్వారా సాధించుకున్నవేనని వారు గుర్తు చేశారు. ముఖ్యంగా సింగరేణి లో కాంట్రాక్టు కార్మికుల పర్మనెంట్, దీపావళి పండుగ బోనస్, లాభాల్లో వాటా, ఒకటవ వేజ్ బోర్డు నుంచి



పదకొండవ వేజ్ బోర్డు లో శాశ్వత మెంబర్ గా సింగరేణి నుంచి ఉంటూ అలవెన్సులు, వేతనాల పెంపు లో ఏఐటియుసి కృషి ఉందని వారు పేర్కొన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్న ఏఐటియుసి ని కార్మికుల తిరస్కరణకు గురైన సిఐటియు పైరవీ కారులు అనడం సిగ్గు చేటని వారు విమర్శించారు. సిఐటియు నాయకులు సింగరేణి లో పైరవీలు చేసుకొంటూ ఏఐటియుసి ని విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉందని వారు పేర్కొన్నారు. సింగరేణి లో గుర్తింపు సంఘం గా గెలిచిన తరువాత ఏఐటియుసి యాజమాన్యం తో క్రమ పద్ధతిలో సరైన సమావేశాలు ఏర్పాటు చేయించి కార్మికుల సమస్యలను పరిష్కరించడం జరిగిందని వారు పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రమోషన్ లు ఇప్పించడం, మైనింగ్, టెక్నికల్ సూపర్ వైజర్ లకు సర్ఫేస్ లో జనరల్ మజ్దూర్ కు బదులుగా సూటబుల్ జాబ్ ఇప్పించడం జరిగిందని, జనరల్ మజ్దూర్ డిజిగ్నేషన్ ను జనరల్ అసిస్టెంట్ గా గౌరవ ప్రదంగా ఉండేందుకు మార్పు చేయించడం జరిగిందని, మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ లో కార్పొరేట్ హాస్పిటల్ ను సింగరేణి చే ఏర్పాటు చేయించడం జరిగిందని, కార్మికుల పిల్లలకు మెరుగైన విద్యను అందించేందుకు సిబిఎస్ఇ సిలబస్ ను ప్రవేశ పెట్టించడం జరిగిందని వారు పేర్కొన్నారు. అలవెన్సుల పై ఆదాయపు పన్ను రద్దు కోసం, స్వంత ఇంటి పథకం అమలు కోసం, మారుపేర్లు, విజిలెన్స్ బాధితుల కు డిపెండెంట్ ఉద్యోగాలు కల్పించడం కోసం, డిస్మిస్ ఐన కార్మికులకు తిరిగి ఉద్యోగాలు కల్పించడం కోసం ఏఐటియుసి యాజమాన్యం తో జరిగిన సమావేశంలో డిమాండ్ చేయగా యాజమాన్యం కమీటీలు వేసి పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చిందని, కానీ కమీటీల పేరు తో యాజమాన్యం నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని, వెంటనే సమస్యల ను పరిష్కరించాలని డిమాండ్ చేశారు, లేనిచో ఏఐటియుసి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు. కాగా సమావేశానికి ముందు మహిళా ఉద్యోగులకు నాయకులు కండువాలు కప్పి ఏఐటియుసి యూనియన్ లోకి ఆహ్వానించారు. ఏఐటియుసి పిట్ అసిస్టెంట్ సెక్రటరీ గొడిశెల నరేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఏఐటియుసి నాయకులు సిద్దమల్ల రాజు, ఎం.చక్రపాణి, చెప్యాల భాస్కర్, ఏ.వి.ఎస్. ప్రకాశ్, పొన్నం రంజిత్ గౌడ్, గడ్డం బాలు, కీర్తి శేఖర్, అంగిడి రమేశ్, కళ్యాణ్ , రియాజ్, మందల కిరణ్, కత్తుల మల్లేశ్, సాయి క్రిష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజలను మరో మారు మోసం చేసిన

# మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు

జమ్మికుంట, ఏప్రిల్ 29 (గాండీవం తెలుగు దినపత్రిక) :

ఈ నెల 27న హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఆదివారం జరిగిన భారత రాష్ట్ర సమితి 25వ రజతోత్సవ కార్యక్రమంలో తెలంగాణ ప్రజలను మరో మారు మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు మోసం చేశారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు అన్నారు. మంగళవారం రోజున జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఉప్పుల సాంబశివరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు మాట్లాడుతూ, భారత రాష్ట్ర సమితి తొమ్మిది సంవత్సరాల పరిపాలనలో తెలంగాణ ప్రజానీకం అనేక ఇబ్బందులు పడ్డారని అన్నారు. బూటకపు హామీలు ఇచ్చి రెండుసార్లు అధికారంలోకి వచ్చిన అప్పటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు రైతు సోదరులకు ఏకకాలంలో రుణమాఫీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, దళితునికి మూడెకరాల భూమి, దళితున్ని ముఖ్యమంత్రి, నిరుద్యోగులకు ఇంటికొక ఉద్యోగం, ఉన్నత చదువులు చదివిన నిరుద్యోగ యువతీ యువకులకు నెలకు 5000 రూపాయలు ఇలా అనేక బూటకపు హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. నేరెళ్లలో అక్రమ ఇసుక రవాణా జరుగుతుంటే ప్రజలు పడుతున్న ఇబ్బందిని చూడలేక అడ్డుకున్న దళిత యువకులను చిత్రహింసలు పెట్టి థర్డ్ డిగ్రీ ఉపయోగించి అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపినారు అని ఆవేదన వ్యక్తం చేశారు. మిర్చి రైతు సోదరులు తమ పండించిన పంటకు మద్దతు ధర కావాలని అడిగితే సంకెళ్లు వేసి జైలుకు పంపించిన ఘన చరిత్ర బీఆర్ఎస్ పార్టీదే అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ భూములు, దళిత, గిరిజన రైతులు సాగు చేసుకున్నటువంటి ప్రభుత్వ భూములను అక్రమంగా రిజిస్ట్రేషన్లు చేసుకొని రియల్ ఎస్టేట్ వ్యాపారం వెంచర్లు పెట్టుకొని వారి పొట్ట కొట్టి అనేక ఇబ్బందులకు గురిచేసిన చరిత్ర బిఆర్ఎస్ నాయకులదే అని చెప్పారు. తెలంగాణ ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఐదు సంవత్సరాల కాలంలో అమలు చేసే పథకాలను ఒక సంవత్సరం కాలంలోనే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఉచిత గ్యాస్, ఇందిరమ్మ ఇండ్లు, రైతు సోదరులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ, ఉన్నత చదువులు చదువుకున్న నిరుద్యోగ యువతీ యువకులకు 60 వేల ఉద్యోగాలు నియామకంతో పాటు సెల్ఫ్



డెవలప్మెంట్ కోసం రాజీవ్ యువ వికాసం లోన్స్, పేద ప్రజల ఆకలి తీర్చేందుకు సన్న బియ్యం పథకం, రైతు సోదరులు పండించిన సన్న వడ్లకు క్వింటాలకు 500 బోనస్, షెడ్యూల్ కులాల ఎస్సీ వర్గీకరణ విషయంలో మాదిగ సోదరులు 30 సంవత్సరాలుగా చేస్తున్నటువంటి సుదీర్ఘ పోరాటం న్యాయబద్ధమైన ఎస్సీ వర్గీకరణ విషయంలో సుప్రీంకోర్టులో తీర్పు వచ్చిన వెంటనే వర్గీకరణపై అధ్యయనం చేయడానికి కమిటీ ఏర్పాటు చేసి రాష్ట్రవ్యాప్త పర్యటన చేసిన తర్వాత కమిటీ రిపోర్ట్ ఆధారంగా తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రివర్గ సబ్ కమిటీ ఏర్పాటు చేసి మంత్రులు నలమంద ఉత్తంకుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, ధనసరి సీతక్క నేతృత్వంలో రిపోర్టును ప్రభుత్వానికి అందజేసి అసెంబ్లీలో బిల్లు ఆమోదం తెలిపి ఎస్సీలలో ఉన్నటువంటి మాదిగ, మాల, ఉప కులాలకు ఎస్సీ రిజర్వేషన్ ఫలాలతో పాటు బీసీ కుల గణన ఆధారంగా కమిటీ ఏర్పాటు చేసి కమిటీ ఇచ్చిన ఆధారంగా అసెంబ్లీలో బిల్లు ఆమోదింపజేసి బీసీ కులాలకు రిజర్వేషన్ ఫలాలను అందజేసిన ఘనత తెలంగాణ ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దక్కిందన్నారు. వామపక్ష తీవ్రవాద నిర్మూలన విషయంలో ఆపరేషన్ కాగర్ ను వెంటనే నిలిపివేసి శాంతి చర్చలు జరపాలని నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎగ్గేటి సదానందం, యువజన కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి చెన్నవేన రమేష్, జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మ్యాకమల్ల అశోక్, కాంగ్రెస్ పార్టీ మడిపల్లి గ్రామ శాఖ ఉపాధ్యక్షులు మంగ అశోక్, యువజన కాంగ్రెస్ నాయకులు రాముడి సూర్యతేజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మేడే ను జయప్రదం చేయండి..!

### -గ్రామ గ్రామాన మేడే వేడుకలు ఘనంగా నిర్వహించాలి..!

### -సిపిఐ మండల కార్యదర్శి గుండే పిన్ని వెంకటేశ్వర్లు..

జూలూరుపాడు ఏప్రిల్ 29 గాండీవం పత్రిక:

కార్మిక వర్గం అనేక పోరాటాలతో సాధించుకున్న హక్కులను కేంద్ర ప్రభుత్వం బానిసత్వానికి గురి చేసే విధంగా 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చే విధానానికి వ్యతిరేకంగా కార్మిక వర్గం 139 వ మే డే ను జరపాలని సిపిఐ మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు కోరారు . మంగళవారం జూలూరుపాడు మండల కేంద్రంలో మేడే గోడ ప్రతులను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 139 వ మేడే కార్మికులు కొట్లాడి సాధించుకున్న అనేక కార్మిక చట్టాలను రద్దుచేస్తూ, పనిగంటలను కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా 12 గంటలుగా మార్చుటకు లేబర్ కోడ్ లను ముందుకు తెచ్చిందని విమర్శించారు. దేశ సంపదను కార్పొరేట్ సంస్థలకు అప్పచెప్పి అంబానీ ఆదానిలకు ఊడిగం చేస్తున్నారని విమర్శించారు నేడు దేశంలో అసంఘటితరంగా కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నా వారికి కనీసం పని భద్రత, ఎలాంటి సౌకర్యాలు లేవని నాలుగు లేబర్ కోడ్ ల అమలు వల్ల కార్మికుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారబోతునందున కార్మిక వర్గం పోరాడాలని పిలుపు నిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికులకు సంక్షేమ




బోర్డును ఏర్పాటు చేయాలని, నిరుపేద ఆటో కార్మికులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని ప్రభుత్వం ప్రకటించిన సహాయాన్ని అందించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్,ఔట్సోర్సింగ్ స్కీమ్ వర్కర్ల ను క్రమబద్ధీకరించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం వేతనం 26 వేల రూపాయలను ఇవ్వాలని, సమాన పనికి సమాన వేతనం చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. మండల వ్యాప్తంగా గ్రామ గ్రామాన మేడే వేడుకలు ఘనంగా నిర్వహించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల కార్యదర్శి ఎస్.కె చాంద్ పాషా, గౌరవాధ్యక్షులు గుడి మెట్ల సీతయ్య, ఆటో వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు పత్తిపాటి మహేష్, ఆటో వర్కర్ యూనియన్ మండల కార్యదర్శి నిమ్మటూరి లచ్చయ్య. పటేల్, అశోక్, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# నేటితో ముగియనున్న రాజీవ్ యువ వికాస దరఖాస్తుల పరిశీలన

### అభ్యర్థుల సంఖ్యకు అనుగుణంగా అదనపు కౌంటర్ల ఏర్పాటు

### జిల్లా అదనపు కలెక్టర్ ఇన్చార్జి కమిషనర్ అరుణశ్రీ

(ద్వారక నగర్ గాండీవం పత్రిక ఏప్రిల్ 29)



రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలన బుధవారంతో ముగిసిపోనున్నది. బుధవారం పలు బ్యాంకు శాఖలు పాల్గొనబోతున్న నేపథ్యంలో అభ్యర్థుల సంఖ్యకు అనుగుణంగా అదనపు కౌంటర్లు ఏర్పాటు చేసేందుకు నగర పాలక అధికారులు ఏర్పాట్లు చేశారు . తెలంగాణ గ్రామీణ బ్యాంక్ (గోదావరిఖని శాఖ, మేడిపల్లి చౌరస్తా శాఖ), బ్యాంక్ ఆఫ్ ఇండియా ( జ్యోతి నగర్ శాఖ), హెచ్ డి ఎఫ్ సి (రామగుండం శాఖ, గోదావరి ఖని శాఖ) ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ , ఇండియన్ బ్యాంక్, ఐ సి ఐ సి సి బ్యాంక్, కె డి సి సి , యాక్సిస్ బ్యాంక్ తో పాటు మిగిలిపోయిన అన్ని ఇతర బ్యాంకు శాఖల అధికారులు ఈ ధరఖాస్తుల పరిశీలనా కార్యక్రమంలో పాలుపంచుకొనున్నారు. అభ్యర్థులు ఒరిజినల్ పాన్ , బ్యాంక్ పాస్ బుక్ , ఆధార్, ఆహార భద్రత కార్డు/ఆదాయ ధృవీకరణ పత్రం, కుల ధృవీకరణ పత్రాలతో రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించే ధరఖాస్తుల పరిశీలన కార్యక్రమంలో హాజరు కావాలని అదనపుకలెక్టర్ ఇంచార్జ్ కమీషనర జె.అరుణ శ్రీ ఒక ప్రకటన లో కోరారు

# మొబిలిటీ వ్యాలీ పార్కు భూమి పూజలో మంత్రి శ్రీధర్ బాబు

మంథని గాండీవం పత్రిక ఏప్రిల్ 29

ప్రతి నియోజకవర్గంలో పారిశ్రామిక వాడలు ఎంఎస్ఎంఈలు ఏర్పాటు చేసేలా యువతకు ప్రోత్సాహం తెలంగాణను పారిశ్రామికంగా మరింత అభివృద్ధి చేసేందుకు ప్రతి నియోజకవర్గంలో అంతర్జాతీయ ప్రమాణాలతో%ఎ%పారిశ్రామిక వాడలను ఏర్పాటు చేయనున్నట్లు లిరాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు వీటిల్లో ఎంఎస్ఎంఈ పరిశ్రమలను ఏర్పాటు చేసేలా తెలంగాణ యువతను ప్రోత్సహిస్తామన్నారు. రూ.44.3 కోట్లతో టీజీఐఐసీ ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా మోమిన్ పేట్ మండలం ఎనకతల గ్రామంలో అభివృద్ధి చేయనున్న "మొబిలిటీ వ్యాలీ పార్క్" కు మంగళవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 862 ఎకరాల్లో ఏర్పాటు చేయబోయే ఈ పార్క్ ద్వారా దాదాపు పదివేల మంది యువతకు ఉపాధి లభిస్తుందన్నారు. పరిశ్రమల ఏర్పాటును కేవలం హైదరాబాద్ కే పరిమితం చేయకుండా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు విస్తరించేలా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఎంఎస్ఎంఈల ఏర్పాటుకు ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా ఉంటుందని వాటిని మరింత బలోపేతం చేసేందుకే ప్రత్యేక పాలసీ తెచ్చామన్నారు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఎంతో మంది పారిశ్రామికవేత్తలు ముందుకొస్తుంటే కావాలనే కొంత మంది పనిగట్టుకొని మా ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు రాష్ట్ర ప్రగతికి అడ్డంకిగా మారే ఇలాంటి తప్పుడు ప్రచారాన్ని ఇకనైనా మానుకోవాలని హితవు పలికారు కార్యక్రమంలోస్పీకర్ ప్రసాద్ కుమార్ చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి ఎంఎల్ఏలు రామ్మోహన్ రెడ్డి మనోహర్ రెడ్డి, టీజీఐఐసీ ఛైర్పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# భూభారతి చట్టం రైతులకు ఆయుధం

### :- ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 29 గాండీవం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి (కొత్త ఆర్ఓఆర్ చట్టం) పైన పెగడపెల్లి మండల కేంద్రంలో మంగళవారం రోజున ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా కలెక్టర్ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ధరణి వ్యవస్థ వల్ల రైతులు తమ భూములను తాము అమ్ముకునే పరిస్థితి లేకపోయేధని,ఒకరి భూమి మరొకరికి పేరు మీద ధరణిలో ఎక్కడం జరిగిందని తద్వారా అసలైన రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ సమస్యలన్నీ పరిష్కరించాలనే సంకల్పంతో,భవిష్యత్తులో ఎలాంటి భూ సమస్యలు ఉండకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం భూ భారతి నూతన రెవిన్యూ చట్టాన్ని అమల్లోకి తీసుకురావడం జరిగిందని,ఈ చట్టం ద్వారా రైతులు ఎదుర్కొంటున్న ప్రతి సమస్య పరిష్కారం అవుతుందని,ఇందిరమ్మ ఇళ్లను కూడా అర్హులైన పేదవారికి అందజేస్తామని,లిస్టులో పేర్లు రాని వారు అధైర్య పడాల్సిన అవసరం లేదని, అర్హత ఉన్న ప్రతి వారికి ఇళ్లు ప్రభుత్వం కట్టి ఇస్తుందని,మండలానికి సంబంధించిన రైతు భరోస కింద 11287 రైతులకు 7 కోట్ల 38 లక్షల 88 వేల రూపాయలు జమ కావడం జరిగిందనీ,రైతు భీమ - 2024-25 - సంవత్సరకాలానికి 41 మంది రైతులు చనిపోగా ఒకొక్కరి 5 లక్షల చొప్పున మొత్తం 2కోట్ల 5లక్షలు జమచేయడం జరిగిందనీ,వరి బోనిస్ (వానాకాలం) 180 రైతులకు 27లక్షల 89వేలు జమ చేయడం జరిగిందనీ,రుణమాఫీ కూడా 5611 మంది రైతులకు 43 కోట్ల 3 లక్షల 89 వేల రూపాయలు మాఫి కావడం జరిగిందనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






# కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ చేతుల మీదుగా ప్రారంభించిన





## విశాకా ఇండస్ట్రీస్ యొక్క ఆటమ్ సోలార్ రూఫ్ , ఆటమ్ చార్జింగ్ స్టేషన్లు మరియు ఆటమ్ ఈ-బైక్ ప్రారంభం

రాయ్‌బరేలీ గాండీవం పత్రిక , ఏప్రిల్ 29, 2025:

పునరుత్పాదక ఇంధన రంగాన్ని పురోగమింపజేసే దిశగా, శ్రీ రాహుల్ గాంధీ గారు నేడు రాయ్‌బరేలీలో విశాకా ఇండస్ట్రీస్ రూపొందించిన ఆటమ్ సోలార్ రూఫ్ ను అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం భారతదేశంలో పునరుత్పాదక ఇంధన వినియోగాన్ని మరియు గ్రీన్ మోబిలిటీ పరిష్కారాలను వేగవంతం చేసే దిశగా ఒక కీలక ముందడుగు. ఈ ప్రారంభ వేడుకలో, ఆటమ్ చార్జింగ్ స్టేషన్లు మరియు ఆటమ్ ఈ-బైక్లను కూడా ప్రారంభించారు. ఈ ఆవిష్కారాలు విశాకా ఇండస్ట్రీస్ యొక్క పర్యావరణ అనుకూలమైన, ఆవిష్కరణాత్మక దృష్టిని ప్రతిబింబిస్తున్నాయి. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రముఖులు:డా. వివేక్ చెన్నూర్ ఎమ్మెల్యేసరోజగడ్డంకారెస్పాండెంట్ డా. బి.ఆర్. అంబేడ్కర్ విద్యాసంస్థలువంశీ గడ్డం పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు మరియు విశాకా ఇండస్ట్రీస్ ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ, పునరుత్పాదక ఇంధన వనరులు భవిష్యత్తు తరాల కోసం ఎంతో అవసరమని పేర్కొన్నారు. భారత్ ను గ్రీన్ ఎనర్జీ మార్గంలో ముందుకు తీసుకెళ్లడంలో ఆటమ్ ప్రాజెక్టులు కీలక పాత్ర పోషిస్తున్నాయని ఆయన ప్రశంసించారు. ఆటమ్ సోలార్ రూఫ్ ప్రత్యేకత ఏమిటంటే ఇది ఒకే సారి నాణ్యమైన రూఫింగ్ మెటీరియల్‌తో పాటు సౌరశక్తిని అందించే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. ఆటమ్ చార్జింగ్ స్టేషన్లు వీటి ఆధారంగా స్వయం సమృద్ధి సాధించగలిగే పునరుత్పాదక విద్యుత్తును వినియోగదారులకు అందిస్తాయి, దీనివల్ల విద్యుత్తు పై ఆధారపడకుండా, స్వచ్ఛమైన శక్తిని అందించవచ్చు. విశాకా ఇండస్ట్రీస్ తన ఆటమ్ శ్రేణి ఉత్పత్తుల ద్వారా పర్యావరణానికి మిత్రమైన పరిష్కారాలను సాధారణ జీవితంలోకి తీసుకొచ్చేందుకు కట్టుబడి ఉంది. విశాకా ఇండస్ట్రీస్ గురించి విశాకా ఇండస్ట్రీస్ భారతదేశంలో అగ్రగామి నిర్మాణ ఉత్పత్తుల సంస్థగా పేరు గడించింది. నూతన ఆవిష్కరణలు, నాణ్యతా ప్రమాణాలు, పర్యావరణ పరిరక్షణను సంస్థ ప్రధాన లక్ష్యాలుగా పెట్టుకుని ముందుకు సాగుతోంది. ఆటమ్ విభాగం ద్వారా సంస్థ సౌర శక్తి మరియు ఎలక్ట్రిక్ మొబిలిటీ రంగాలలో ప్రాధాన్యత కలిగిన పరిష్కారాలను అందిస్తోంది.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన

### ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

గాండీవం న్యూస్ పెద్ద శంకరంపేట్ ఏప్రిల్ 29

శంకరంపేట్ మండల పరిధిలోని బర్గుపల్లి మరియు శివాయపల్లి కమలాపూర్ గ్రామలలో ఈరోజు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారుఅనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ రైతులకు అన్ని విధాలుగా అండగా ఉండడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని రైతులు పండించిన పంటను మద్దతు ధరను ఇచ్చి చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు గత బిఆర్ఎస్ ప్రభుత్వం తెచ్చిన ధరణీ పోర్టల్ వలన రైతులు మరియు ప్రజలు అనేక ఇబ్బందులకు గురయ్యారని ధరణి పోర్టల్ మొత్తం తప్పుడు తడకలు ఉన్నాయని దాన్ని సరిచేయడనీకే కాంగ్రెస్ ప్రభుత్వం మరియు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి భూ భారతి ని తీసుకొనివచ్చామని భూ భారతి ద్వారా కొన్ని ఏళ్ల భూమి సమస్యలను కూడా పరిష్కారం అయ్యేందుకు సులభతరంగా ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రీనివాస్ రాయిని మధుసూదన్ దాడంపల్లి నారా గౌడ్ దాచ సంగమేశ్వర్ పెరుమాల్ గౌడ్ కుంట్ల శీను కుంట్ల రాములు సుభాష్ గౌడ్ భాను గౌడ్ వ్యవసాయ అధికారులు అధిక సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు వారితోపాటు



## నిజాయితీని చాటుకున్న బస్సు కండక్టర్!

హైదరాబాద్ గాండీవం పత్రిక :ఏప్రిల్ 29

ఆర్టీసీ బస్సులో ప్రయాణి కుడు పోగొట్టుకున్న రూ. 13 లక్షల విలువైన బ్యాగును తిరిగి అప్పగించి కండక్టర్ నిజాయితీని చాటుకున్నారు. ఈ నెల 26న హైదరాబాద్ - అచ్చం పేట రూట్ చెందిన ఆర్టీసీ బస్సులో కందుకూర్ లో బస్సు ఎక్కిన ప్రయాణి కుడు రూ. 13 లక్షల విలువ చేసే బంగారం, వెండి ఆభరణాలతో పాటూ కొంత నగదు ఉన్న బ్యాగును సీబీఎస్ లో మరిచి దిగిపోయాడు. బ్యాగు అచ్చంపేట డిపోకు చెందిన కండక్టర్ వెంకటేశ్వర్లుకు దొరకడంతో ఈ విషయాన్ని అచ్చంపేట డీఎం మురళీ దుర్గా ప్రసాద్ కు ఫోన్ లో సమాచారం అందించారు. ఈమేరకు బ్యాగ్ ను ఎంజీబీఎస్ లోని స్టేషన్ మేనేజర్ ఆఫీస్లో అప్పగించాలని డీఎం సూచించారు. ఇంతలోనే అనిల్ కుమార్ అనే ప్రయాణికుడు డీఎంకి ఫోన్ చేసి బస్సులో బ్యాగు ను మరచిపోయినట్లు చెప్పారు. టీజీఎస్ఆర్టీసీ అధికారులు వివరాలను పరిశీలించి.. బ్యాగును ప్రయాణికుడు అనిల్ కుమార్ కు అందజేశారు. కండక్టర్ వెంకటేశ్వర్లు ను ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ ఇవాళ బస్ భవన్ లో సన్మానించి అభినందించారు.



## ఇందిరమ్మ కాలనిలో నిర్మాణంలో ఉన్న బస్తీ దవాఖాన,చిల్డ్రన్స్ పార్కులను పరిశీలించి అమృత్ నల్ల పైప్ లైన్ పనులను ప్రారంభించిన

### ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్

గాండీవం తెలుగు దినపత్రిక

ధర్మపురి మున్సిపాలిటీలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గురువారం రోజున పర్యటించారు. ఈ సందర్భంగా ధర్మపురి మున్సిపల్ కార్యాలయం వద్ద నూతన వాటర్ ట్యాంకర్లను ప్రారంభించి కమలాపూర్ ఇందిరమ్మ కాలనిలో నిర్మాణంలో ఉన్న బస్తీ దవాఖాన,చిల్డ్రన్స్ పార్కులను పరిశీలించి అమృత్ నల్ల పైప్ లైన్ పనులను ప్రారంభించి జరుగుతున్న పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ..గత ప్రభుత్వంలో తలపున గోదావరి ఉన్న ధర్మపురి మున్సిపాలిటీలో మంచినీటి సరఫరాకు ఎక్కడో ఉన్న డబ్బా నుండి పైప్ లైన్ ద్వారా నీటిని సరఫరా చేయడం జరిగిందని,కానీ నేను గెలిచిన వెంటనే జిల్లా కలెక్టర్ మరియు అధికారులతో ధర్మపురి మున్సిపల్ లో త్రాగునీటి శాశ్వత పరిష్కారం కోసం సమావేశమై చర్చించడం జరిగిందని,డబ్బాలో మోటార్ల నిర్వహణ సరిగా లేక నీటి సరఫరా ఆగిపోతే మొదట ఇబ్బంది జరిగేది ధర్మపురికే అని కాబట్టి దాని నిర్వహణకు కొత్త మోటార్ల కొనుగోలుకు కోటి రూపాయల ప్రపోజల్స్ సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపండం జరిగిందని,మాజీ మంత్రివర్యులు రత్నాకర్ రావు గారు బోలి చెరువు వద్ద ఫిల్టర్ బెడ్ ఏర్పాటు చేసి ధర్మపురి ప్రాంతానికి నీటిని ఇచ్చే ఆలోచన చేసినప్పటికీ గత ప్రభుత్వ పాలకులు మిషన్ భగీరథ పథకం అని దాన్ని పక్కకు పెట్టడం జరిగిందని,ధర్మపురి మున్సిపల్ లో గాని ధర్మపురి నియోజకవర్గంలో గానీ త్రాగు నీటికి ఎక్కడ ఇబ్బంది కాకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటామని,దాని కొరకు ప్రభుత్వం నుండి ఎటువంటి సహాయ సహకారాలు అవసరం ఉన్న అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## జగిత్యాల పట్టణ పురపాలక సంఘం కార్యాలయం లో జగిత్యాల పట్టణ అభివృద్ధి పనుల పై నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొన్న

### జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ,అదనపు కలెక్టర్ బి ఎస్ లత

జగిత్యాల జిల్లా ఏప్రిల్ 29(గాండీవం)

జగిత్యాల పట్టణంలో పారిశుధ్యం,తడి పొడి చెత్త సేకరణ,ప్లాస్టిక్ నివారణ పై ఆర్ పి లు,వార్డు ఆఫీసర్ లు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. అర్బన్ హౌసింగ్ కాలనీ డబల్ బెడ్ రూం కాలనీలో మౌలిక సదుపాయాలు కరెంట్ నీళ్ళు డ్రైనేజీ పనులు పూర్తి అయ్యాయి..లబ్ధిదారులకు కేటాయించిన ఇండ్ల లో ఉండే విధంగా చొరవ తీసుకోవాలి. వేసవి కాలం దృష్ట్యా పట్టణం, వార్డు లలో మొక్కల సంరక్షణ, నీరు అందించాలి. జగిత్యాల పట్టణం లో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతి,పెండింగ్ పనుల విషయం లో ఆలస్యానికి గల కారణం పై చర్చించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ స్పందన,డీ ఈ నాగేశ్వర్ రావు,మున్సిపల్ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



## రామగుండం ఏరియా వన్ లో అధికారుల క్వార్టర్ కౌన్సిలింగ్

(ద్వారకా నగర్ గాండీవం పత్రిక ఏప్రిల్ 29)

రామగుండం ఏరియా వన్ లో విధులు నిర్వహిస్తున్న అధికారులకు జిఎం కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్ నందు క్వార్టర్ కౌన్సిలింగ్ నిర్వహించటం జరిగింది. ఈ క్వార్టర్ కౌన్సిలింగ్ లో ఎన్.సి,ఎ,బి,ఓల్డ్ బి,సి టైప్ క్వార్టర్ లకు కౌన్సిలింగ్ నిర్వహించటం జరిగి ఇట్టి క్వార్టర్ కౌన్సిలింగ్ మొత్తం 21 క్వార్టర్ లకు గాను 10 మంది అప్లై చేసుకోవటం జరిగింది. ఇట్టి క్వార్టర్ లను అర్హత పదవిని బట్టి 6గురికి క్వార్టర్ లను ఇవ్వటం జరిగింది. ఇట్టి క్వార్టర్ కౌన్సిలింగ్ ను పూర్తి పారదర్శకంగా అధికారుల సమక్షం లో నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ యస్.ఓ.టు జియం అంజనేయ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, సీనియర్ పిఓ హనుమంత రావు, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, అస్లాం తదితరులు పాల్గొన్నారు.




## కార్మికులకు లీగల్ అవేర్నెస్ క్యాంప్

జహీరాబాద్ సంగారెడ్డి జిల్లా ఏప్రిల్ 29 గాండీవం ప్రతినిధి.

జహీరాబాద్ మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో లీగల్ అవేర్నెస్ క్యాంప్ ప్యానెల్ అడ్వకేట్ సోమశేఖర్ నిర్వహించారు. కార్మికులకు గల హక్కులు చట్టాలు,కనీస వేతనం ,లైంగిక వేధింపులు ఇతర చట్టాలపై కార్మికులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో పరిశుద్ద కార్మికులు పాల్గొన్నారు.



## ప్రభుత్వాలు మారినా కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెరగలేదు

### నిరసనగా ఈనెల 30 న హెడ్ ఆఫీస్ ముందు మహాధర్నాలో పాల్గొనండి

గోదావరిఖని గాండీవం పత్రిక ఏప్రిల్ 29

సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో శ్రీరాంపూర్ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం జరిగింది. లిఈ సమావేశంలో సిఐటియు రాష్ట్ర నాయకులు ఉల్లిమొగిలి, టి యు సి ఐరాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల రమేష్, ఐ ఎఫ్ టి యు రాష్ట్ర అధ్యక్షులు కె.విశ్వనాథ్, టి సి కె ఎస్ అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, ఏ ఐ ఎఫ్ టి యు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టి రత్నకుమార్ మాట్లాడుత తెలంగాణ రాష్ట్రంలో ఏకైక పెద్ద పరిశ్రమగా ఉన్న ప్రభుత్వ రంగ సంస్థ ఆయన సింగరేణిలో కాంట్రాక్టు కార్మికుల శ్రమ దోపిడీ యదేచ్ఛగా జరుగుతున్నది. కార్మిక చట్టాలు సింగరేణిలో అమలు కావడం లేదు. కోల్ ఇండియా ఒప్పందము రావాల్సిన హై పవర్ కమిటీ వేతనాలను సైతం అమలు చేయడం లేదు. కార్మికుల శ్రమను దోచుకుంటూ లాభాలు సంపాదిస్తున్నది. ప్రభుత్వాలు మారినా కాంట్రాక్టు కార్మికుల జీవితాలు మాత్రం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా మారింది. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఒక్క పైసా వేతనం కూడా పెరగలేదు. ఈ క్రమంలో సింగరేణిలో ఉన్న కాంట్రాక్టు కార్మికులంతా ఐక్యమై ఈ నెల 30వ తేదీన కొత్తగూడెం హెడ్ ఆఫీస్ ముందు మహాధర్నా నిరసన దీక్ష చేపట్టబోతున్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి వ్యాప్తంగా కార్మికులు హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎఫ్ టు యుజిల్లా అధ్యక్షుడు గోపీనాథ్, ఏఐఎఫ్టియురాష్ట్ర నాయకులు పోషమల్లు, పి ఓ డబ్ల్యు శ్రీ విముక్తి జిల్లా నాయకురాలు లావణ్య) లతోపాటు కార్మికులు పాల్గొన్నారు




## జూలపల్లి లో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

పెద్దపల్లి జిల్లా బ్యూరో గాండీవం పత్రిక ఏప్రిల్ 29

కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామంలో సోమవారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పర్యటించారు. జూలపల్లి గ్రామానికి చెందిన కమాన్ పూర్ మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు, నమస్తే తెలంగాణ రిపోర్టర్ బండ సాయిశంకర్ నివాసం లో తేనేటి విందులో పాల్గొన్నారు. జూలపల్లి గ్రామానికి చెందిన మిడిదొడ్డి మనోహర్ ప్రమాదంలో గాయపడగా వారిని పరామర్శించారు. జూలపల్లి గ్రామంలో మద్దూరి రమేష్, చొప్పరి లక్ష్మీ, తుంగపిండి విష్ణు లు ఇటీవలే మరణించగా వారి చిత్రపటాల పూలు వేసి, పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పుట్ట మధూకర్ వెంట మండల బీఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.







### పూసపాటి వెంకటరమణ ఆర్థిక నేరగాడు మరియు మీడియా ముసుగులో ఆర్థిక దందాలకు పాల్పడుతున్నా..

# కల్లూరు హేమాద్రిపై కఠిన చర్యలు తీసుకోవాలి

## తిరుపతి అర్బన్ ఎస్పీకి మనవి

**గాండీవం పత్రిక ఏప్రిల్ 29**

నీరు గట్టు నగేష్ ఆమ్ ఆద్మీ పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షులు.అందరికీ నమస్కారాలు ఈరోజు నాపైన మరియు ప్రజా టివి ఎండి బాల నరసింహులు పైన తప్పుడు ఆరోపణలు చేస్తూ వారి కుటుంబ సభ్యుల చేత అక్రమ కేసులు బనాయించిన ఆర్థిక నేరగాడు వెంకటరమణ మరియు మీడియా ముసుగులో ఆర్థిక నేరాలకు పాల్పడుతున్న కల్లూరి హేమాద్రిపై పై కఠిన చర్యలు చర్యలు తీసుకోవాలని తిరుపతి అర్బన్ ఎస్పీని నీరుగట్టు నగేష్ కోరారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబర్ నెల 2024 లో పూసపాటి వెంకటరమణ కిసాన్ సభ కార్డుల రైతులకు సప్లై ఇవ్వమని మా సంస్థ జాబ్ కంను సంప్రదించి అగ్రిమెంట్ చేయడం జరిగింది. 7 నెలలు గడుస్తున్నా డిపాజిట్ డబ్బులు ఇవ్వకుండా పని ప్రారంభించకుండా తప్పించుకొని తిరుగుతూ మోసం చేయడంతో తిరుపతి ఎస్పీ గారికి స్పందన కార్యక్రమంలో చేయడం ఫిర్యాదు ఈ విషయంపై జరిగింది. ఈ విషయంపై ఎస్ వి యూనివర్సిటీ పోలీస్ వారి విచారించి నా వద్ద గల ఆధారాలను పరిశీలించి 7 లక్షల నగదు ఇవ్వవలసి ఉండగా 5 లక్షల రూపాయలు చెల్లిస్తానని లాయర్ గోపాల్ సమక్షంలో ఒప్పుకొని మే 10 వ తారీఖున చెల్లిస్తానని కేసు నమోదు చేయొద్దని చెప్పని వెళ్లారు. ఆ డబ్బుల్ని ఎగ్గొట్టాలని కుట్ర తోటి మరి ఎంఆర్ పల్లి పోలీస్ స్టేషన్ కి వెళ్లి నాపై నరసింహులపై వారి కుటుంబ సభ్యుల్ని వేధించామని, పూసపాటి వెంకటమ్మ కిడ్నాప్ చేసామని, వారి కుటుంబ సభ్యులతో అసభ్యకరంగా ప్రవర్తించామని తప్పుడు ఫిర్యాదు చేసి ఎటువంటి ఆధారాలు లేకుండా ఆంటీ విచారం లేకుండా దీని వెనకాల కల్లూరి హేమాద్రి మీడియా ముసుగులో ముసుగులో వారి వద్ద ముడుపులు తీసుకొని ఇలా అసత్య ప్రచారం చేయడం చాలా దారుణం. వీరందరి పైన కోటి రూపాయల పరువు నష్టం దావ కూడా వేస్తానని తెలియజేస్తున్నాను. ఈ పూసపాటి వెంకటరమణ ఆర్థిక నేరగాడు గతంలో కూడా అనేక మంది వద్దనుండి డబ్బులు తీసుకొని ప ప్రాజెక్టుల పేరుతో డబ్బులు దండుకొని ఎగ్గొట్టారు.మాకు కూడా అలాగే చేయాలని చూస్తున్నారు అలాగే కల్లూరు హేమాద్రి మీడియా పేరుతో నన్ను బ్లాక్ మెయిల్ చేస్తూ 70 లక్షలు తీసుకున్నావ్ నాకు డబ్బులు ఇస్తే వదిలేస్తానని బ్లాక్మెయిల్ చేస్తున్నాడు కాబట్టి ఇతని పైన కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. పూసపాటి వెంకటరమణ వద్ద రాయలసీమ జిల్లాల్లో జిల్లాలో మోసపోయిన కిసాన్ సభ బాధితులు



300 మంది ఉన్నారు వారందరితో రేపటి నుంచి ఆందోళన కార్యక్రమం చేపట్టి ఇట్లాంటి ఆర్థిక మోసగాలని పెట్టకుండా క్రిమినల్ కేసులు నమోదు చేయాలని తిరుపతి ఎస్పీ గారు మాకు మరియు కిసాన్ సభ బాధితులకు న్యాయం చేస్తారని కోరుకుంటున్నాను.

# చెత్త డబ్బాలో లంచం డబ్బులు.ఈ ఎస్ఐ రూటే సపరేటు...

**హైదరాబాద్ గాండీవం పత్రిక ఏప్రిల్ 29**

షామీర్ పేట్ పోలీసు స్టేషన్ లో లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు చిక్కిన ఎస్ఐ సంఘటన కేసులో ట్విస్టులు వెలుగులోకి వచ్చాయి. అరగంట పాటు సాగిన ఈ ఆసక్తికరమైన సంఘటనలు అచ్చం సినిమా థ్రిల్లర్ ను తలపించే విధంగా షామీర్ పేట్ ఠాణా ఎస్ఐూ పరుశురాం లంచం డబ్బులు ముట్టడానికి చేసిన ప్రయత్నం ఏసీబీ అధికారులనే ఆశ్చర్యానికి గురి చేసింది.షామీర్ పేట్ ఎస్ఐ పరుశురాం గోల్డ్ డ్రాప్ నూనే స్టాక్ గోల్ మాల్ కేసులో నిందితుల నుంచి సోమవారం 22 వేల రూపాయాలు లంచం తీసుకునేందుకు ఎస్ఐ పరుశురాం ముందుగా కేసులో నిందితులు సోమవారం మధ్యాహ్నం 1 గంటలకు వచ్చారు. వారు తీసుకు వచ్చిన లంచం డబ్బును ముందుగా ఎస్ఐ పరుశురాం తన కుడి కాలు పక్కను ఉన్న చెత్త డబ్బాలో వేయించాడు. ఆ తర్వాత చెత్త డబ్బాను కుడి నుంచి ఎడమ కాలు దగ్గరకు మార్చాడు.. అనంతరం డబ్బు తీసుకువచ్చిన వారిని మర్యాదపూర్వకంగా స్టేషన్ బయటి వరకు దగ్గర ఉండి పంపించాడు. ఆ తర్వాత తన సీటు దగ్గర కూర్చోన్ని 10 నిమిషాలు ఆగిన తర్వాత చెత్త డబ్బాలో ఉన్న 22 వేల రూపాయాలను చేతితో తీసుకున్నాడు. ఈ విషయం అక్కడే మఫ్టీలో ఉన్న ఏసీబీ అధికారులు పసిగట్టగానే ఎస్ఐ పరుశురాం ను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. అతనిని అదుపులోకి తీసుకుని విచారించగా ఇదే నిందితుల నుంచి ఏప్రీల్ 21 వ తేదిన 2 లక్షల రూపాయాలను లంచంగా తీసుకున్న వ్యవహారాన్ని ఏసీబీ అధికారులు రాబట్టారు.

**సీసీ కెమెరాలు లేని చోట తీసుకువెళ్లి....రోడ్డు పై వదిలేశారు**

షామీర్ పేట్ పోలీసు స్టేషన్ పరిధిలో ఇటీవల గోల్డ్ డ్రాప్ మంచి నూనె స్టాక్ గోల్ మాల్ కు సంబంధించి ఓ కేసు నమోదైంది. ఈ సంఘటనకు సంబంధించి గోల్డ్ డ్రాప్ కంపెని వారు షామీర్ పేట్ పీఎస్ లో ఫిర్యాదు చేశారు. దీని పై దర్యాప్తు చేసిన పోలీసులు మొత్తం ఆరు మంది మీద కేసును నమోదు చేశారు. చీటింగ్ కేసులో నోటీసులు ఇచ్చి విచారించాల్సి ఉండగా పోలీసులు అరెస్టు చేస్తామని ఓ భయాన్ని సృష్టించారు. అలా నిందితులు తమను అరెస్టు చేయొద్దని ఎస్ఐ పరుశు రాంను సంప్రదించడంతో ముందుగా 2 లక్షలు ఇవ్వాలని ఎస్ఐ పరుశురాం డిమాండ్ చేశాడు. ఈ 2 లక్షలను ఈ నెల 21వ తేదిన సాయంత్రం సమయంలో నిందుతులు స్టేషన్ కు డబ్బుతో వచ్చారు. వారిని కారులో ఎక్కించుకుని సీసీ కెమెరాలను లేని చోట ఎస్ఐ పరుశురాం కారును ఆపాడు. 2 లక్షల రూపాయాలను ముట్టుకోకుండా కారు డిక్కీలో పెట్టించాడు. ఆ తర్వాత వారిని రోడ్డు పైనే వదిలేశాడు. కారు తీసుకుని స్టేషన్ కు వచ్చి డబ్బును కొంత సమయం పాటు ఆగి వాటిని తీసుకున్నట్లు ఏసీబీ అధికారుల దర్యాప్తులో వెలుగులోకి వచ్చింది. అలా 2 లక్షలు తీసుకున్న తర్వాత ఇంకా డబ్బులు కావాలని అడిగి సోమవారం ఏసీబీ కి ఎస్ఐ పరుశురాం దొరికిపోయాడు. అయితే ఏసీబీ అధికారులు దర్యాప్తులో ఇలా ఈ కేసులో ఉన్న ఆరుగురి నిందితుల్లో ఇప్పటికే ముగ్గురు దగ్గర అరెస్టు చేస్తామనే భయాన్ని పుట్టించి డబ్బులు తీసుకున్నట్లు ఏసీబీ అధికారులకు సమాచారం ఉంది. దీని పై కూడా విచారణ చేస్తున్నారు.



**ఉన్నతాధికారి పాత్ర ఆరా??**

ఈ లంచం వ్యవహారంలో ఎస్ఐ తో పాటు స్టేషన్ లోని ఉన్నతాధికారి పై పాత్ర పై ఏసీబీ అధికారులు ఆరా తీస్తున్నట్లు తెలిసింది. కేసు నమోదైన నిందితుల నుంచి ఎస్ఐ పరుశరురాం ఒకరు ఇంత మొత్తం భారీ మొత్తంలో లంచం తీసుకోవడం అసాధ్యం. ఈ లంచంలో ఇంకా ఎవరి వాటాలు ఎంత అనే కోణంలో ఏసీబీ అధికారులు విచారణను చేస్తున్నట్లు తెలిసింది. అంతే కాకుండా ఏప్రీల్ 21వ తేదిన తీసుకున్న 2 లక్షల రూపాయాల లంచం తర్వాత చోటు చేసుకున్న పరిణామాలు, ఎస్ఐ పరుశురాం కదలికల పై ఏసీబీ అధికారులు దృష్టి పెట్టారు. ఉన్నతాధికారి పాత్ర పై ప్రాధమిక ఆధారాలు లభించగానే పోలీసు ఉన్నతాధికారులకు నివేదికను ఏసీబీ అధికారులు ఇవ్వనున్నట్లు తెలిసింది.

## హార్ట్ స్ట్రోక్ తో మరిపెడ ఏఎస్ఐ మృతి

**మహబూబాబాద్ జిల్లా: గాండీవం పత్రిక ఏప్రిల్ 29**

ఈరోజు ఉదయం 6 గంటలకు విధి నిర్వహణలో ఉన్న మరిపెడ ఏఎస్ఐ మూడ్ హనుమంతు నాయక్ (55) ఉదయం 6 గంటల సమయంలో సడెన్ గా హార్ట్ స్ట్రోక్ రావడంతో ఖమ్మం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందారు.అంత్యక్రియలు ఈరోజు వారి స్వగ్రామమైన మర్రిగూడెంలో నిర్వహించనున్నారు.



## మేడ్చల్‌లో భారీ అగ్ని ప్రమాదం..

**హైదరాబాద్:ఏప్రిల్ 29**

మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం తెల్లవారుజామున అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. గుండ్ల పోచంపల్లి మున్సిపల్ పరిధిలో బాసరగాడిలో గల కేకేసీ ఎలక్ట్రికల్స్ అనే ఫ్యాన్ తయారీ పరిశ్రమలో ఈ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది... అగ్ని ప్రమాదం జరగడంతో స్థానికులు తీవ్ర భయాందో ళనలు చెందుతున్నారు. వెంటనే పోలీసులకు, ఫైర్ సిబ్బందికి స్థానికులు సమాచారం ఇచ్చారు. సంఘటన స్థలానికి పోలీసులు ఫైర్ సిబ్బంది చేరుకున్నారు.మంటలను అదుపు చేసేందుకు ఫైర్ సిబ్బంది ప్రయత్నిస్తున్నారు. భారీగా మంటలు వ్యాపించడంతో చుట్టూ పక్కల పొగలు అలుముకున్నాయి. పొగలు దట్టంగా వ్యాపించడంతో చుట్టుపక్కల స్థానికులు శ్వాస తీసుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారు. స్థానికులను భద్రత పరంగా సంఘటన స్థలం నుంచి పోలీసులు దూరంగా పంపించి వేస్తున్నారు. ఈ ప్రమాదానికి సంబంధించి పూర్తి వివరాలు తెలియా ల్సి ఉంది. అసలు ఈ ప్రమాదం ఎలా చోటు చేసుకుందనే విషయంపై పోలీసులు విచారణ చేస్తున్నారు. అయితే వరుస అగ్ని ప్రమాదాల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చూపుతోందని, పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం వల్లే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇలాంటి ఘటనలు మరోసారి జరగకుండా ప్రభుత్వం కఠినమైన భద్రతా చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



## గడ్డివాము లు దగ్ధం

**హుజూర్ నగర్ ఏప్రిల్ 29 గాండీవం దినపత్రిక**

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ పరిధిలోగల గరిడేపల్లి మండలం కేంద్రంలో ప్రమాదవశాత్తు విద్యుత్ తీగల నుంచి వచ్చిన నిప్పు రవ్వలు అంటుకొని నాలుగు గడ్డివాములు దగ్ధమయాయి. ఇపరుతైన గాలి తీయడంలో విద్యుత్ తీగలు ఒక దానికి ఒకటి రాసుకొని నిప్పురవ్వలు లేచి గడ్డివాములపై పడ్డాయి. దాంతో ఒకసారిగా మంట వ్యాపించి గడ్డి తగలబడింది. గ్రామస్తులు అగ్నిమాప కేంద్రానికి సమాచారం ఇవ్వడంతో సిబ్బంది వచ్చి మంటలు ఆడుతున్నట్టు స్థానికులు తెలిపారు. నాలుగు గడ్డివాములు దాదాపు రూ 90 వేల విలువ చేస్తాయని బాధ్యతలు తెలిపారు.

## రాష్ట్రీయ బసవ దళ వారి ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన

### యం ఎల్ ఏ మాణిక్ రావు

**జహీరాబాద్ సంగారెడ్డి జిల్లా ఏప్రిల్ 29 గాండీవం ప్రతినిధి.**

ఈరోజు రాష్ట్రీయ బసవ దళ్ వారి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శంకర్ పటేల్ ఆహ్వానం మేరకు పట్టణం లోని బసవ మంటప్ లో జరిగిన ఉచిత హెల్త్ క్యాంపు ,రక్త దాన శిబిర కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించిన లి శాసనసభ్యులు శ్రీ కోనింటి మాణిక్ రావు ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అందరికీ ముందుగా బసవ జయంతి శుభాకాంక్షలు తెలిపారు, రక్త దానం చేయడం ఒక పుణ్య కార్యం అని ,బసవ జయంతి పురస్కరించుకొని రాష్ట్రీయ బసవ దళ్ వారు ప్రతి సంవత్సరం రక్త దాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం అని అన్నారు, అనంతరం రక్త దానం చేసిన వారికి సర్టిఫికెట్ ఇచ్చి అభినందించారు.....ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ,ఝురసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం ,మాజి మున్సిపల్ వైస్ చైర్మన్ అశోక్ శేరి , సీనియర్ నాయకులు నామ రవికిరణ్,మాజి పట్టణ అధ్యక్షులు మొహియుద్దీన్,ఎస్సీ సెల్ నియోజవర్గ అధ్యక్షులు బండి మోహన్,మహిళ నాయకురాలు పద్మజ,తులసి దాస్ ,సందీప్ రాజ్ , నగేష్ ,రాష్ట్రీయ బసవ దళ్ తెలంగాణ అధ్యక్షులు శంకర్ పటేల్ ,రాష్ట్రీయ బసవ దళ్ డాక్టర్ శర్నప్ప ,వైద్యులు డాక్టర్ రాజ్ కుమార్,డాక్టర్ సచిన్ ,కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.....



## మాజీ ఎంపీ సోయంకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఆత్రం సుగుణక్క

**ఆదిలాబాద్ గాండీవం పత్రిక ఏప్రిల్ 29:**

మాజీ ఎంపీ, ఆదివాసీ ఉద్యమనేత సోయం బాపూరావు కు కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.సోమవారం ఆదిలాబాద్ పట్టణంలోని హొటల్ పంచవతిలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.సోయం అన్న సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఉండాలని, ప్రజా సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి, గుడిహత్నూర్ మండల అధ్యక్షుడు కరుణాకర్,పలువురు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## రూ, 13 లక్షలతో సైన్స్ ల్యాబ్ నిర్మాణం

**రాయికల్ రూరల్ ఏప్రిల్ 29 గాండీవం తెలుగు దినపత్రిక**

రాయికల్ మండలం ఇటిక్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ 13 లక్షలతో నిర్మించనున్న సైన్స్ ల్యాబ్ నిర్మాణానికి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ శంకుస్థాపన చేశారు రూ 15 లక్షల సిసి రోడ్డుకు భూమి పూజ పల్లె దావకాన నిర్మాణానికి స్థల పరిశీలన చేశారు ఇటిక్యాల రామారావు పల్లె గ్రామాల మధ్య రూ 9 కోట్లతో నూతనంగా నిర్మిస్తున్న వంతెన పనులను పరిశీలించారు ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు మండల నాయకులు పాల్గొన్నారు



## విధుల్లో నిర్లక్ష్యం వహించిన ఇద్దరు జహీరాబాద్ అధికారులను సస్పెండ్ చేసిన

### జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

**. జహీరాబాద్ సంగారెడ్డి జిల్లా ఏప్రిల్ 29 గాండీవం ప్రతినిధి.**

విధుల్లో నిర్లక్ష్యం వహించిన ఇద్దరు అధికారులను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

కల్హేర్ మండలంలో నయాబ్ తహసిల్దారుగా పనిచేస్తున్న బి టీ పవన్ కుమార్, జహీరాబాద్ మండల తహసిల్దార్ కార్యాలయా%శీ%లో పనిచేస్తున్న గిర్దవర్ యాదిలాల్ ను సస్పెండ్ చేశారు. వీరి ఇరువురు విధుల్లో నిర్లక్ష్యం వహించార ని ఫిర్యాదు, అనంతరం విచారణ రిపోర్టు ను పరిశీలించిన పిదప నిధులు నిర్లక్ష్యం నిజమేనని తేలడంతో క్రమశిక్షణ చర్యల్లో భాగంగా సస్పెన్షన్ విధించారు.

## రహదారిపై బైఠాయించి రాస్తారోకో చేపట్టిన రైతులు..!

### ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని రైతుల డిమాండ్.

**వెల్దుర్తి గాండీవం దినపత్రిక ఏప్రిల్ 29**

అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి, తూకం వెయ్యడం పూర్తిగా మరిచిపోయారంటూ అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహించిన వెల్దుర్తి మండలంలోని ఉప్పు లింగాపూర్ గ్రామ రైతన్నలు ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం వెల్దుర్తి %-% మెదక్ ప్రధాన రహదారిపై బైఠాయించి రాస్తారోకో చేపట్టారు. దీంతో రోడ్డుకు ఇరువైపులా బస్సులు, ట్రాక్టర్లు, భారీ వాహనాలు పెద్ద ఎత్తున నిలిచిపోయాయి. ఈసందర్భంగా రైతులు మాట్లాడుతూ గ్రామంలో ధాన్యం కోతలు ప్రారంభమై నెలరోజులు గడుస్తుందని ఈనెల 17న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అధికారులు కొనుగోలు చేపట్టడం పూర్తిగా మర్చిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. గత నెల రోజుల నుండి ధాన్యం కుప్పలపై రక్షణ కోసం ఏర్పాటు చేసుకున్న టాపర్లు పూర్తిగా చినిగిపోయి మళ్లీ కొత్తవి కొనుక్కునే దుస్థితి రైతులకు ఏర్పడిందని కొంతమంది రైతులు టాపర్ల కిరాయిలు కట్టలేని పరిస్థితి ఏర్పడిందని తీవ్రంగా మండిపడ్డారు.అకాల వర్షాలు ఈదురుగాలులతో ధాన్యం తడిసి ముద్దవుతుందని, తిండి తిప్పలు లేకుండా రాశుల వద్దే కాపలా ఉండాల్సిన పరిస్థితి రైతులకు ఏర్పడిందని వాపోయారు. విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు, సహకార సంఘం సిబ్బంది గ్రామానికి చేరుకొని రైతులతో మాట్లాడి గ్రామం నుండి వెళ్లిన హమాలీలను వెనక్కి రప్పించారు. దీంతో రైతులు ఆందోళన విరమించారు.



# రౌడీ షీటర్స్ సత్ప్రవర్తన కలిగి ఉండాలి

## సిఐ చరమంద రాజు

**సూర్యపేట జిల్లా స్టాపర్, గాండీవం పత్రిక, ఏప్రిల్ 29**

రౌడీ షీటర్ సత్రప్రవర్తన కలిగి ఉండాలని హుజూర్నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చరమంద రాజు అన్నారు. మంగళవారం సిఐ మఠంపల్లి పోలీస్ స్టేషన్ సందర్శించి, పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి అందరు రౌడీషీటర్ లను పిలిపించి వారికి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. దానిలో భాగంగా మఠంపల్లి మండల పరిధిలోని గ్రామాలలో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా వారు సత్రప్రవర్తన కలిగి ఉండాలని ఎలాంటి నేరాలకు పాల్పడవద్దని, మండలం ప్రశాంతంగా ఉండడంలో వారు తగిన పాత్ర పోషించాలని శాంతిభద్రతలకు విఘాతం కలిగించకుండా క్రమశిక్షణతో ఉండాలి అని సూచించడం జరిగింది. అలాకాకుండా సూచనలకు విరుద్ధంగా ప్రవర్తించినట్లయితే చట్ట ప్రకారం పోలీసు వారు చర్యలు తీసుకుంటారని హెచ్చరించడమైనది. ఇట్టి కార్యక్రమంలో మట్టంపల్లి ఎస్ఐ బాబు మరియు ఏ ఎస్ఐ శంకర్ నాయక్ పాల్గొన్నారు.




# అక్రమ ఇసుక డంపు పై కోహెడ పోలీసుల కొరడా.?

**కోహెడ గాండీవం పత్రిక ఏప్రిల్ 29**

అక్రమంగా డంపు చేసిన 95 టన్నుల ఇసుకను పట్టుకున్న కోహెడ పోలీసులు. కోహెడ పోలీస్ స్టేషన్ పరిధిలోని తంగళ్ళపల్లి గ్రామ శివారులో రెండు చోట్లలో గుర్తు తెలియని కొంతమంది వ్యక్తులు ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక డంపు చేసినారని నమ్మదగిన సమాచారం పై కోహెడ పోలీసులు వెళ్లి డంపును స్వాధీనం చేసుకొని తదుపరి తగిన చర్య గురించి, తహశీల్దార్ కోహెడ అప్పగించ నైనది.



# ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ నూతన కార్యవర్గం.

**అధ్యక్ష, కార్యదర్సులుగా డోల శంకర్ రావు, డా.తిత్తి ప్రవీణ్ కుమార్.**

**శ్రీకాకుళం జిల్లా గాండీవం పత్రిక ఏప్రిల్ 29**

శ్రీకాకుళం జిల్లా ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ (ఏపీఎంఎఫ్) జర్నలిస్టు మహాసభలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా శాసనసభ్యులు గొండు శంకర్, తెలుగు యువత అధ్యక్షుడు మెండ దాసునాయుడు పాల్గొనగా రాష్ట్ర నాయకులు, ప్రధాన కార్యదర్శి ఢిల్లీ బాబు రెడ్డి, ఐజేయు రాష్ట్ర నాయకులు సిహెచ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నామినేషన్ ప్రక్రియ పూర్తయింది. ఇందులో భాగంగా అధ్యక్షులుగా డోల శంకర్రావు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా డా.తిత్తి ప్రవీణ్ కుమార్, ఉపాధ్యక్షులుగా ముగ్గురిని ఎన్నుపోగా అందులో పేడాడ హేమ సుందర్, అరసాడ దిలీప్, చల్లా గణపతి, బెహరా షణ్ముఖరావు లు ఎన్నికయ్యారు. అదేవిధంగా సహాయ కార్యదర్శులుగా అద్దంకి సురేష్, బొడ్డేపల్లి రాజేశ్వరరావు, ఆర్ వి పట్నాయక్ ను ఎన్నుకోవడం జరిగింది. జిల్లా కోశాధికారిగా ఆకుల మాధవను ఎంపిక చేయగా ఇంకా సభ్యులుగా 15 మందిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అందులో భాగంగా గొండు జనార్ధన్, జగదీష్ ఏ, టి గోవింద్, దవల కిరణ్, అనుపాల మోహన్, పిట్ట మోహన్, కొంగరపు చిన్నవాడు, చింతాడ బాలకృష్ణ, బి శ్రీనివాస్, జామి శ్రీనివాస్, కే సత్యనారాయణ, ఏ ఉమామహేశ్వరరావు, పి కృష్ణమోహన్, బి యోగేశ్వరరావు (టెక్కలి), పి రామ్మోహన్ (నరసన్నపేట) సభ్యులుగా ఎన్నుకోగా.. ఇక మీడియా సెల్ లీగల్ అడ్వైజర్గా గుండబాల మోహన్ తో పాటు ఎస్సీ,ఎస్టీ జర్నలిస్ట్ సంక్షేమ సంఘం (ఆంధ్రప్రదేశ్ మీడియం ఫెడరేషన్ అనుబంధ సంస్థ) ను కూడా ఎంపిక చేయడం జరిగింది. అందులో భాగంగా ఎస్సీ సెల్ మీడియా అధ్యక్షుడిగా వి రాము, కార్యదర్శిగా బలగా మోహన్, కోశాధికారిగా ఎం బాలకృష్ణ ఈ కార్యవర్గం అంతటికీ అధ్యక్షుడిగా డా.డోల అప్పన్న, సలహాదారుడిగా ఓంపురి రమేష్ ను నియమించడం జరిగింది.









# సంగారెడ్డి జిల్లా వీరశైవ బంధువులకు 892 వ శ్రీ విశ్వ గురు మహాత్మ బసవేశ్వర జయంతి శుభాకాంక్షలు

**శ్రీ అన్నిశెట్టి జయప్రకాష్ , గౌరవ సలహాదారులు సంగారెడ్డి జిల్లా వీరశైవ లింగాయత్ సమాజం**

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి**

ఈ మహనీయుడి ఆశయాలను పాటిస్తూ, సంగారెడ్డి జిల్లాలోని ప్రతి మండలం, ప్రతి గ్రామం, ప్రతి మున్సిపాలిటీ చెందిన వీరశైవ లింగాయత శరణు బందువులందరికి నా న హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు బసవన్న గారి చరిత్ర %-% ఒక దీప్తిమంతమైన వారసత్వం12వ శతాబ్దంలో కర్ణాటకలో జన్మించిన మహాత్మా బసవేశ్వరుడు, బాల్యంనుండే మూఢాచారాలను తిరస్కరించి, మానవ సమానత్వానికి తన జీవితాన్ని అంకితం చేశారు. బసవన్న గారు:కుల, మత, వర్ణ భేదాలను నిర్మూలించాలని ధైర్యంగా పిలుపునిచ్చారు. "దేహమే దేవాలయం", "చేసే పనే దైవం" అనే విప్లవాత్మక సూక్తులతో శ్రమ విలువను ప్రపంచానికి తెలియజేశారు. అనుభవ మంటపం అనే ప్రజాస్వామ్య వేదికను నిర్మించి, స్త్రీలు, దళితులు సహా ప్రతిఒక్కరికి చర్చలో భాగస్వామ్య హక్కు కల్పించారు. ఇష్టలింగ ధారణ ద్వారా భగవంతుని ప్రతి మనిషిలో ప్రత్యక్షం చేసుకునే ఆధ్యాత్మిక సమానత్వాన్ని స్థాపించారు. అప్పటి రాజ్యాలలో బ్రాహ్మణులు మాత్రమే వేదాధ్యయనం, ధర్మబోధ చేయగలరని నమ్మకం ఉన్న కాలంలో, బసవేశ్వరుడు మహిళలకు కూడా వేద బోధన హక్కును కల్పించిన ధార్మిక సంస్కర్త. మహాత్మా బసవేశ్వరుడు సమాజానికి ఆయన అందించిన సంస్కరణలుబాల్యవివాహ నిర్మూలన, సతీసహగమనం నిషేధం, కులాంతర వివాహ ప్రోత్సాహం, అస్పృశ్యత నిర్మూలన, శ్రమను దేవత్వంగా చూసే భావన స్థాపన బసవన్న ఆశయాల ఫలితంగా, సమానత్వం, మానవతా ధర్మం, ప్రజాస్వామ్యం వంటి విలువలు భారతీయ సంస్కృతిలో మొలుగాయి. లింగాయత ధర్మం - సమానత్వపు ఉద్యమం





**బసవన్న గారు స్థాపించిన లింగాయత ధర్మం**

కేవలం మత పరిమితి కాదుబీ అది సామాజిక విప్లవ ఉద్యమం. "పుట్టుకతో కాదు, ప్రవర్తనతో మానవతా గౌరవం" అన్న ధర్మ సిద్ధాంతాన్ని ప్రతిష్ఠించారు. లింగాయత ధర్మం నిరాకార భక్తి, సమానత్వ జీవనశైలి, శ్రమ గౌరవం, ఆచరణ ధర్మం అనే మూల విలువలపై స్థాపితమైంది. ఇష్టలింగాన్ని ప్రతినిధిగా తీసుకుని, దేవుడిని గుడిలో కాకుండా, ప్రతి మనిషి హృదయంలో ప్రతిష్ఠించాలనే ఆధ్యాత్మిక భావనను కలిగించింది అని శ్రీ అన్నిశెట్టి జయప్రకాష్ , గౌరవ సలహాదారులు సంగారెడ్డి జిల్లా వీరశైవ లింగాయత్ సమాజం అన్నారు

# రౌడీ షీటర్ షేక్ ఇర్ఫాన్ గంజాయి సేవించినందుకు అరెస్ట్.

**ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు.**

**గాండీవం పత్రిక ఏప్రిల్ 29**




పబ్లిక్ ప్లేస్ లో నందు, రోడ్లపై సిగరెట్ తాగుతూ, రాష్ డ్రైవింగ్ చేస్తూ, మద్యం సేవిస్తూ సోషల్ మీడియా నందు రెచ్చగొట్టే పోస్టులు పెట్టే వారిపై చట్టప్రకారం చర్యలు. మరొక కేసులో డబ్బులు వసూలు చేస్తూ బెదిరించిన వ్యక్తి అరెస్ట్. ఎగ్జిబిషన్ వ్యాపారి వద్ద బెదిరించిన నిందితుడు మోసిన్ అరెస్ట్. ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి పట్టణంలో గత రాత్రి రెండు కేసులు నమోదు చేయడం జరిగిందని ఆదిలాబాద్ డిఎస్పి అది జీవన్ రెడ్డి తెలిపారు. వివరాలలో మొదటి కేసు నందు షేక్ ఇర్ఫాన్ మన్నాన్ అనే రౌడీ షీటర్ సిగరెట్ తాగుతూ, రాష్ డ్రైవింగ్ చేస్తూ సోషల్ మీడియా నందు పోస్ట్ నందుకు అతనిని పోలీస్ స్టేషన్కు తీసుకురాగా, అనుమానంతో అతనిపై గంజాయి టెస్ట్ చేయగా, గంజాయి సేవించడం నిర్ధారణ కావడంతో, అతనిపై గంజాయి కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. కేసు వివరాలు %జతీ.చీశీ.205/2025 ఖ/సవష 8 ష తీ/ష 20(ఎ) (అఅ) (గూ), 27 (ఎ) చీణూూ ూాష్ శీట ూూ ూాఎఅశ్రీఖఝఎ-× ఎశీషఅ% తెలిపారు. అదేవిధంగా రెండవ కేసులో అదిలాబాద్ పట్టణంలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్ వద్ద ఎగ్జిబిషన్ వ్యాపారితో సయ్యద్ మోసిన్ అనే వ్యక్తి డబ్బులు కావాలంటు బెదిరించడంతో అతనిపై ఎక్ట్రాషన్ కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. కేసు వివరాలు %జతీ.అశీ 198/2025 బ/సవష 308(5) దీచీూ% కింద కేసు నమోదు చేయడం జరిగింది అని తెలిపారు. అతని నిన్న అరెస్టు చేసి జైలుకు పంపడం జరిగిందని తెలిపారు. సోషల్ మీడియా నందు పబ్లిక్ స్థలాలలో, రోడ్ల పై కత్తులతో, రాష్ డ్రైవింగ్ చేస్తూ, సిగరెట్ తాగుతూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తూ పోస్టులు పెట్టే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఆదర్శ దాతలు.

**( సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల్ గాండీవం పత్రిక ఏప్రిల్ 29)**

29-04-2025 నాడు. రాష్ట్రీయ బసవ దళ్ వారి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శంకర్ పటేల్ గారి ఆహ్వానం మేరకు పట్టణంలోని, బసవ మంటపంలో జరిగిన, ఉచిత హెల్త్ క్యాంపు, రక్తదాన శిబిర కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించిన. గౌరవ శాసనసభ్యులు. శ్రీ కోనింటి మాణిక్ రావు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అందరికీ ముందుగా బసవ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. రక్త దానం చేయడం ఒక పుణ్య కార్యం అని, బసవ జయంతి పురస్కరించుకొని, రాష్ట్రీయ బసవదళ్ వారు ప్రతి సంవత్సరం రక్త దాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం అని అన్నారు. అనంతరం రక్త దానం చేసిన బిరదార్. శివ కుమార్ పాటిల్ గారికి సర్టిఫికెట్ ఇచ్చి అభినందించారు. ఈ కార్యక్రమంలో, జహీరాబాద్ టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్. కాశినాథ్ సార్. జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు. తట్టు నారాయణ, ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు. వెంకటేశం, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్. అశోక్ శేరి , సీనియర్ నాయకులు నామ రవికిరణ్, మాజి పట్టణ అధ్యక్షులు. మొహియుద్దీన్, ఎస్సీ సెల్ నియోజవర్గ అధ్యక్షులు. బండి మోహన్, మహిళ నాయకురాలు పద్మజ, తులసి దాస్, సందీప్ రాజ్, నగేష్ ,రాష్ట్రీయ బసవ దళ్ తెలంగాణ అధ్యక్షులు శంకర్ పటేల్ ,రాష్ట్రీయ బసవ దళ్ డాక్టర్ శరణప్ప బలోడే, వైద్యులు డాక్టర్ రాజ్ కుమార్, డాక్టర్ సచిన్, కార్యవర్గ సభ్యులు అప్పారావు పాటిల్, శేఖర్ పాటిల్. అశోక్ పాటిల్. మైకోడ్ నగేష్. సత్వర్ అన్వీర్. మహేష్ పాటిల్, చిలర్ రవి. తదితరులు పాల్గొన్నారు.



# కొత్తపేట గ్రామం లో అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన్న

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**జగిత్యాల జిల్లా రాయికల్ ఏప్రిల్ 29 గాండీవం పత్రిక**

తెలంగాణ రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి కోసం ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారు. ప్రభుత్వ స్కూల్ లో చదివిన ముఖ్యమంత్రికి ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పన పై పూర్తి అవగాహన ఉంది. అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సరిపోయే దుస్తులను మహిళా సంఘాల ఆధ్వర్యంలో తయారీకి ఒప్పందం చేశారు. సైన్స్ ల్యాబ్ ఏర్పాటు తో విద్యార్థులకు విజ్ఞానం పెంపొందుతుంది. రాయికల్ మండలం లో బీటీ రోడ్ల కు నిధులు మంజూరు అయ్యాయి అని త్వరలో పనులు ప్రారంభం కానున్నాయని అన్నారు. పల్లె దవాఖానా ఏర్పాటుతో ప్రజలకు చేరువలో నాణ్యమైన వైద్యం అందుతుంది.






# సంక్షేమ సంస్థ తరపున ఆకస్మికంగా మృతి చెందిన కీ.శే రాజేంద్రప్రసాద్ రాష్ట్రఅసోసియేట్ అధ్యక్షులు,,

**జెడ్‌పిహెచ్ఎస్ చిట్కుల, మం.పటాన్ చెరు కుటుంబ సభ్యులకురూ.1,00,000 ఆర్థిక సహాయాన్ని సంగారెడ్డి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులచే అందజేత..**

**సంగారెడ్డి జిల్లా నందివం పత్రిక ఏప్రిల్ 29**

%ూాఞఖ% సంఘంలో సుదీర్ఘ కాలం సేవలందించి ఫిబ్రవరి 22 న ఆకస్మికంగా మృతి చెందిన సంఘ క్రియాశీలక సభ్యులు కీ.శే వి.రాజేంద్రప్రసాద్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు, %వూా,గూనూ% చిట్కుల, మం.పటాన్ చెరు కి నేడు వారి కుటుంబ సభ్యులకు %ూాఞఖూ% సంక్షేమ సంస్థ పక్షాన రూ.1,00,000 ఆర్థిక సహాయం చెక్కు ను నేడు సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎ.మాణయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.ప్రభు గారలు అందచేసారు. ఈ సందర్భంగా సహకరించిన %మీూజ% పింగిలి శ్రీపాల్ రెడ్డి, %ూాఞఖూ% రాష్ట్ర అధ్యక్షులు గుండు లక్ష్మణ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులగం దామోదర్ రెడ్డి కు జిల్లా శాఖ పక్షాన ధన్యవాదాలు తెలుపుతున్నాం. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా బాధ్యులు జి.నర్సింలు, మీర్ కిఫాయత్ అలీ, రాంరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సురేందర్, సంగారెడ్డి (రూరల్) మండల శాఖ అధ్యక్షులు మోహన్,జగన్ మోహన్ రెడ్డి, భుజంగం, శ్రీకర్, రామానుజం, వేణుగోపాల్, ధన్ రాజ్, అరవింద్, బి.శ్రీనివాస్, సురేందర్, గారలు పాల్గొన్నారు.





# బాసర ట్రిపుల్ ఐటీ లో మెస్ లకు ఆన్లైన్ టెండర్ల

**నిర్మల్ జిల్లా: ఏప్రిల్ 29గ్గా గాండీవం తెలుగు దినపత్రిక**

నిర్మల్ జిల్లాలోని బాసర ట్రిపుల్ ఐటీ క్యాంపస్ లో నాలుగు మెస్ లకు ఆన్ లైన్ టెండర్లు పిలిచింది. మార్చి 20వ తేదీ నుంచి టెండర్ల ప్రక్రియ ప్రారంభం అయింది. అయితే, వచ్చిన ప్రైస్ బిడ్ లను తెరిచి టెక్నికల్ ప్రాసెస్ పూర్తి చేసింది కమిటీ. ఇంకా ఫైనాన్స్ అర్హతలను చూసి అర్హులైన వారికి కమిటి ఆమోదంతో పాటు ప్రభుత్వ అనుమతితో మెస్ టెండర్లను అధికారులు ఖరారు చేయనున్నారు.కాగా, ట్రిపుల్ ఐటీలో నాలుగు మెస్ లకు గాను 38 బిడ్లు వచ్చాయి. టెం డర్ నియమనిబంధనల ప్రకారం ఎవరు అర్హత సాధిస్తే వారికి టెండర్లు దక్కే అవకాశం ఉంది..అయితే, మెస్ టెండర్ల ఎంపిక ప్రక్రియపై ట్రిపుల్ ఐటీ వీసీ గోవర్ధన్ స్పందిం చారు. ఇంకా టెండర్ల ఎంపి క ప్రక్రియ కొనసాగుతుంది అని తెలిపారు. ఇప్పటి వరకు ఎవ్వరికి ఇంకా టెండర్లు అనేది నిర్ధారించలేదు అని తేల్చి చెప్పారు. టెండర్ల ప్రక్రియ పూర్తి అయ్యాక మరిన్నీ వివరాలు వెల్లడిస్తాం అన్నారు.



# దేవీ ఉపాసకులు సహస్రాధిక చండీయాగ దురంధరులు సోమయాజుల రవీంద్ర శర్మ ఆధ్వర్యంలో 1204వ చండీయాగం..

## అంగరంగ వైభవంగా శ్రీ లలితా సేవా సమితి 28వ వార్షికోత్సవ వేడుకలు.

**తూప్రాన్ గాండీవం ప్రతినిధి ఏప్రిల్ 29**

శ్రీ లలితా సేవా సమితి తూప్రాన్ వారి 28 వ వార్షికోత్సవ సందర్భంగా వేలూరు గ్రామంలోని శ్రీ సోమనాథేశ్వరాలయంలో 1204 వ చండీయాగం నిర్వహించడం జరిగిందని దేవీ ఉపాసకులు సోమయాజుల రవీంద్ర శర్మ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ1997 లో శ్రీ లలితా సేవా సమితి ఆధ్వర్యంలో మొదటి చండీయాగాన్ని వర్గల్ మండలం వేలూరు గ్రామంలోని సోమయాజుల రవీంద్ర శర్మ పూర్వీకుల చే ప్రతిష్ఠించ బడిన శ్రీ సోమనాథేశ్వరాలయం లో నిర్వహించబడిందని, మళ్ళీ 28 సంవత్సరాల తరువాత ఇప్పుడు అదే చోట 1204 వ చండీయాగం నిర్వహించడం జరిగిందని శ్రీ లలితా సేవా సమితి వ్యవస్థాపకులు అన్నారు.ఈ సందర్భంగా ఆలయంలో కొలువైన శ్రీ సోమనాథేశ్వర స్వామి వారికి మహాన్యాస పూర్వక శతరుద్రాభిషేకం, శ్రీ భక్తాంజనేయ స్వామి వారికి సింధూర విలేపనం తదితర కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు.



# ఉల్లాసంగా.. ఉత్సాహంగా.. జోష్ 2025

**జగిత్యాల జిల్లా రాయికల్ ఏప్రిల్ 29 గాండీవం పత్రిక**

జగిత్యాల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) జగిత్యాలలో ఉల్లాసంగా ఉత్సాహంగా జోష్ 2К25 వార్షికోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ కె. రామకృష్ణ గారు మాట్లాడుతూ,మన కళాశాల స్వయం ప్రతిపత్తి హెూదాను సాధించడంతో విద్యార్థులకు మంచి నాణ్యమైన విద్యను అందించగలుగుతున్నామని,మంచి ప్రణాళిక, నిరంతర శ్రమ,కృషి అంకితభావంతో విద్యార్థులు ఉన్నత స్థాయి లక్ష్యాలను చేరుకోవచ్చున్నారు.కళాశాలలో చదువుతున్న రోజులు హ్యాపీ డేస్ లాంటివని,చదువుతో పాటు సమాంతరంగా కెరీర్ సంబంధించిన వాటికి సన్నద్ధమవుతూ ఉండాలన్నారు. త్వరలో విద్యార్థుల అవసరాల మేరకు మంచి డిమాండ్ ఉన్న పి.జి. కోర్సులు మొదలు పెట్టవచ్చున్నారు. త్వరలో జరుగబోయే సెమిస్టర్ పరీక్షలలో అత్యుత్తమ ఫలితాలు సాధించాలన్నారు.ఆఖరి సంవత్సర బి.ఏ. విద్యార్థిని ఫలక్ కార్యక్రమానికి యాంకరింగ్ చేయగా మేఘన, శ్రీయ కుమారి, మీనాక్షి, తదితరులు తమ నృత్యాలతో వచ్చిన విద్యార్థులను అలరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డా. ప్రమోద్ కుమార్, జి. చంద్రయ్య, డా. వరప్రసాద్, ఎం.ఎ. రహీమ్, శ్రీమతి సంగీత రాణి, డాక్టర్ వాసవి, కుమారి నీర్జ, మల్లికార్జున, జమున మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




# నిరుపేద కుటుంబానికి లాయర్ల చేయూత

## న్యాయవాధులకు కృతజ్ఞతలు తెలిపిన కుటుంబం

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 29 గాండీవం**

చిన్న తనంలోనే కంటిచూపు మందగించి ఆర్థిక స్థోమత లేక ఇబ్బందులు పడుతున్న బాలికకు యువ లాయర్లు అండగా నిలిచి భరోసా కల్పించిన సంఘటన మద్దునూర్ లో జరిగింది.చిన్నతనంలో తండ్రి రవిని కూడా కోల్పోగా ఆ కుంటుంబం పరిస్థితి దయనియంగా మారింది.జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం మద్దునూరు గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన గజ్జెల గంగజల (18) చిన్నతనం నుండే షుగర్ వ్యాధి ఉండడం మూలంగా కంటి చూపును కూడా కోల్పోయింది.అయితే ఆ కుటుంబాన్ని పేదరికం వెంటాడుతోంది.పెద్ద ఆసుపత్రులకు వెళ్లి వైద్యం చేయిస్తే కంటి చూపు వచ్చే అవకాశం ఉందని డాక్టర్లు చెప్పినప్పటికి డబ్బులు లేక ఇంట్లోనే ఉండాల్సిన పరిస్థితి. నేలకోనడం కూతురు పరిస్థితి చూసి తల్లి భాధపడడం తప్పా చేసేదేమి లేకుండపోతోంది.దీంతో వీరు ఇంటివద్దనే ఉంటోంది. ఆపరేషన్ చెయించే ఆర్థిక స్థోమత వారికి లేకపోవడంతో ఇంటి వద్దే ఉంటున్న ఆమే పరిస్థితిని తెలుసుకున్న మద్దునుర్ కు చెందిన యువ న్యాయవాది గజ్జెల రాజు ఇట్టి విషయాన్ని జగిత్యాల బార్ అసోసియేషన్, తన తోటి అడ్వకేట్స్ దృష్టికీ తీసుకెళ్లడంతో వెంటనే వారు స్పందించి గంగ జల కు కొంత ఆర్థిక సహాయం అందించారు. ఆపదలో ఉన్న పేదవారికి ఎంతో కొంత తోచిన విధంగా సహాయం చేయడం సామాజిక భాధ్యతని న్యాయవాదులు తెలిపారు. తమ కూతురు వైద్యం కోరకు ఆర్థిక సహాయం చేసిన న్యాయవాదులకు గంగాజలా తల్లి సుశీల కృతజ్ఞతలు తెలిపింది.



# రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గారిని మర్యాద పూర్వకంగా కలిసిన

**గాండీవం తెలుగు దినపత్రిక ఆందోల్ ప్రతినిధి**

రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గారిని రాష్ట్ర కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ గా నూతనంగా నియమితులైన సంగీత సత్యనారాయణ గారు మర్యాద పూర్వకంగా రాజీవ్ ఆరోగ్య శ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ కార్యాలయంలో కలిశారు.



# ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ లో సర్టిఫికెట్స్ అందజేత

**జమ్మికుంట, ఏప్రిల్ 29 (గాండీవం తెలుగు దినపత్రిక) :**

జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ–పీజీ కళాశాలలో కంప్యూటర్ కోర్స్ శిక్షణ పొందిన విద్యార్థిని విద్యార్థులకు సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు. ప్రభుత్వ డిగ్రీ–పీజీ కళాశాల జమ్మికుంట గత రెండు నెలలుగా కంప్యూటర్ విభాగం నిర్వహించిన కంప్యూటర్ సర్టిఫికెట్ కోర్సులు ఎంఎస్ ఎక్సెల్, ఫండమెంటల్స్ ఆఫ్ కంప్యూటర్లలో విజయవంతంగా శిక్షణను పూర్తి చేసుకున్న 65 మంది విద్యార్థిని విద్యార్థులకు ప్రిన్సిపాల్, అధ్యాపక బృందంచే సర్టిఫికెట్స్ ప్రధానం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ బి.రమేష్ మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి నిత్యం నేర్చుకుంటూ జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. అకాడమిక్స్ తో పాటుగా కంప్యూటర్ కోర్స్ లలో నైపుణ్యం పెంచుకున్న, విద్యార్థిని విద్యార్థులు జీవితంలో త్వరగా ఉన్నత శిఖరాలను చేరుకుంటారని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఓదెలు, కుమార్, అకాడమిక్ కో–ఆర్డినేటర్ డాక్టర్ రాజేంద్రం, కంప్యూటర్ విభాగం ఇంచార్జ్ వి కిరణ్ కుమార్, టిఎస్కెసి కో–ఆర్డినేటర్ ఉమా కిరణ్, డాక్టర్ మాధవి, డాక్టర్ శ్యామల, రాజుకుమార్, కంప్యూటర్ అధ్యాపకులు డాక్టర్ సుష్మ, డాక్టర్ రవిప్రకాష్ రావు, ఎస్ రమేష్, డాక్టర్ శ్రీనివాస్, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని వారి అమూల్యమైన సందేశాన్ని విద్యార్థిని విద్యార్థులకు అందజేశారు.



# 4 సబ్జెక్టులు ఫెయిల్ అయ్యాడని మరో ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య

**రంగారెడ్డి జిల్లా గాండీవం పత్రిక ఏప్రిల్ 29**

కేశంపేట మండలం వేములనర్వ గ్రామానికి చెందిన ఆలుగొండ యాదగిరి,లక్ష్మమ్మల చిన్నకొడుకు శివ (18),షాద్ నగర్లోని ఒక ప్రైవేటు కళాశాలలో ఇంటర్ ఫస్ట్ ఇయర్ చదువుతున్నాడుఇటీవల విడుదలైన ఇంటర్ ఫలితాల్లో నాలుగు సబ్జెక్టుల్లో ఫెయిల్ అవ్వడంతో,తీవ్ర మనస్థాపానికి గురై ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న శివ



# ప్రతి పేదవారికి సకాలంలో మెరుగైన వైద్యం

**(ఏప్రిల్ 29) గాండివం తెలుగు దినపత్రిక ఆందోల్ ప్రతినిధి**

జఅందాలనే సదుద్దేశ్యంతో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు దామోదర్ రాజానరసింహ గారు చౌటకూర్ మండలం, సుల్తాన్పూర్ గ్రామంలో 2.6 కోట్ల నిధులతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మజూరు చేయడం జరిగినది.




# రైతుల దాన్యాన్ని చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

## ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

**గాండివం దినపత్రిక నారాయణఖేడ్ ఏప్రిల్ 29**

నారాయణఖేడ్ మండల పరిధిలోని ర్యాకల్ గ్రామంలో మంగళవారం రోజున జొన్నలు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు అన్ని విధాలుగా అండగా ఉండడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని రైతులు పండించిన పంటను మద్దతు ధరను ఇచ్చి చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని ఎమ్మెల్యేసంజీవరెడ్డి అన్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వం తెచ్చిన ధరణీ పోర్టల్ వలన రైతులు మరియు ప్రజలు అనేక ఇబ్బందులకు గురయ్యారని ధరణి పోర్టల్ మొత్తం తప్పుడు తడకలు ఉన్నాయని దాన్ని సరిచేయడానికే కాంగ్రెస్ ప్రభుత్వం మరియు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి భూభారతి ని తీసుకొనివచ్చామని భూ భారతి ద్వారా కొన్ని ఏళ్ల భూమి సమస్యలను కూడా పరిష్కారం అయ్యేందుకు సులువుగా ఉందని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో వారితోపాటు పాటు వ్యవసాయ అధికారులు,నారాయణఖేడ్ మండల కాంగ్రెస్ నాయకులు, రమేష్ చౌహన్. పండరి రెడ్డి. వినోద్ పటేల్.రాంరెడ్డి. వెంకట్ రెడ్డి. జైపాల్ యాదవ్.చంద్ర రెడ్డి. సంగారెడ్డి మరియు ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# తెలంగాణ డీజీపీ రేసులో 8 మంది..!!

## యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు 8 మంది పేర్లను పంపిన రాష్ట్ర ప్రభుత్వం..

**గాండీవం పత్రిక ఏప్రిల్ 29**

రవి గుప్తా (1990 బ్యాచ్), సీవీ ఆనంద్ (1991 బ్యాచ్), డా. జితేందర్ (1992 బ్యాచ్), ఆప్టే వినాయక్ ప్రభాకర్ (1994 బ్యాచ్), కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి (1994 బ్యాచ్), బి. శివధర్ రెడ్డి (1994 బ్యాచ్), డా. సౌమ్య మిశ్రా (1994 బ్యాచ్), శిఖా గోయల్ (1994 బ్యాచ్) పేర్లను పంపిన రాష్ట్ర ప్రభుత్వం..అర్హతల ఆధారంగా జాబితా నుంచి ముగ్గురి పేర్లును. సూచిస్తూ తిరిగి రాష్ట్ర ప్రభుత్వానికి పంపనున్న యూపీఎస్సీ.ప్రస్తుతం డీజీపీగా కొనసాగుతున్న డా.జితేందర్ ఈ ఏడాది సెప్టెంబర్ 6న పదవీ విరమణ..కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి ఈ ఏడాది ఆగస్టు 5న, రవి గుప్తా ఈ ఏడాది డిసెంబర్ 19న పదవీ విరమణ..సీవీ ఆనంద్ 2028 జూన్, ఆప్టే వినాయక్ ప్రభాకర్ 2029 అక్టోబర్, బి. శివధర్ రెడ్డి 2026 ఏప్రిల్ 28, డా. సౌమ్య మిశ్రా 2027 డిసెంబర్ 30, శిఖాగోయల్ 2029 మార్చి వరకు సర్వీస్..!!



# అమాయకులపై చేసిన ఉగ్రవాదుల దాడి.. మానవత్వంపై మచ్చ

## బీసీ సంక్షేమ సంఘం ఇల్లందకుంట మండల శాఖ.

**జమ్మికుంట, ఏప్రిల్ 29 (గాండీవం తెలుగు దినపత్రిక) :**

బీసీ సంక్షేమ సంఘం ఇల్లందకుంట మండల అధ్యక్షుడు మోత్కూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలోజమ్మూకాశ్మీర్ లోని పహల్గాం ప్రాంతంలో భారత సామాన్య పౌరులపై జరిగిన దాడికి వ్యతిరేకంగా శాంతియుత కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి అమరుల ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పహల్గాం ఉగ్రవాద దాడి పిరికిపంద చర్యగా భావిస్తున్నాం, పహల్గాం ఉగ్రవాద దాడి మానవత్వంపై చేసిన దాడి, మానవుల రూపంలో ఉన్న మృగాలు చేసిన దాడి, ఈ పాశవిక దాడినీ తీవ్రంగా ఖండిస్తున్నాం.కేంద్ర ప్రభుత్వం ఆ ఉగ్రవాద మూకలను వెంటనే గుర్తించి తగిన బుద్ధి చెప్పాలని, ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్ కి తగిన బుద్ధి చెప్పాలని కేంద్రం ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా, ఈ దాడులు మళ్లీ చేసే ఆలోచన వస్తేనే పాకిస్థాన్ కీ వెన్నులో వణుకు పుట్టే విధంగా భారత ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.ఇటువంటి క్లిష్ట పరిస్థితుల్లో భారత పౌరులంతా ఐక్యంగా ఉండి పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గడ్డి గోవర్ధన్, పెద్ది కుమార్, అన్నం ప్రవీణ్, గైకోటి రాజు, గందం రవీందర్, పుట్ట శ్రవణ్, రాజేష్, ప్రవీణ్, ఎర్రబాటి శ్రీవకృష్ణ, నికిల్, హరికృష్ణ, సదానందం, నరసయ్య, సాయి, వీరన్న కారింగుల రాజేందర్, తోడేటి మధుకర్, జంపాల రితీష్, మల్లేష్, ఆరెల్లి కొమురయ్య, దార రవీందర్, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.



## మత్స్యకారుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాంమత్స్యకారుల సేవలో కూటమి ప్రభుత్వంగార మండలం బలరాంపురంలో మత్స్యకారుల సేవ పథకంలో ఎమ్మెల్యే గొండు శంకర్

(గార) శ్రీకాకుళం గాండీవం పత్రిక ఏప్రిల్ 29

మత్స్యకారుల అభివృద్ధి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. మండలంలోని బలరాంపురంలో మత్స్యకారుల సేవ పథకాన్ని ఎమ్మెల్యే మంగళవారం ప్రారంభించి ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు కి పాలాభిషేకం చేసిన అనంతరం మత్స్యకారులకు మత్స్యకార భరోసాను అందజేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు వేట నిషేధ సమయంలో భృతికింద రూ.20 వేలు మత్స్యకారులకు అందజేశామని తెలిపారు. వైసీపీ ఐదేళ్ల అరాచక పాలనలో చంద్రన్న బీమాను, సబ్సిడీలను రద్దుచేసి మత్స్యకారులకు ద్రోహం చేశారని మండిపడ్డారు. మత్స్యకారుల సేవలో మంచి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని వివరించారు. వేట నిషేధ కాల భృతిని రూ.10000 నుంచి రూ.20000కి పెంచుతూ మత్స్యకారుల జీవన ప్రమాణాలు పెంచే దిశగా చర్యలు తీసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వంలో మత్స్యకార భరోసా అందుకున్న మత్స్యకారుల కుటుంబాలకు సంక్షేమ పథకాలు కట్ చేశారని తెలిపారు. సీఎం చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు బలరాంపురంలో ఈ రోజు కార్యక్రమం ప్రారంభించి మత్స్యకారులకు అందజేస్తున్నామన్నారు. కొందరు లబ్ధిదారులకు భరోసా అందలేదని ఫిర్యాదులు వస్తున్నాయని వాటిని పరిశీలించి త్వరలోనే వారికి అందజేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల నాయకులు, ప్రజలు, మత్స్యకారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## రైతులు సేంద్రియ ఎరువుల వాడకంపై దృష్టి సారించాలి ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్

ఉట్నూర్ గాండీవం పత్రిక ఏప్రిల్ 29 :

రైతుల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జుపటేల్అన్నారు.మంగళవారం ఉట్నూర్ మండలంలోని శ్యాంపూర్ గ్రామంలో గల దాల్ మిల్ వద్ద మార్క్ ఫెడ్, ప్రజామిత్ర రైతు మ్యాక్ పెడరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జొన్నల కొనుగోలు కేంద్రంతో పాటు మట్టి పరీక్ష యంత్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.రైతులు సేంద్రియ ఎరువుల వాడకంపై దృష్టి సారించాలని పేర్కొన్నారు.రసాయనాల వాడకం వల్ల భూసారం తగ్గి భూమికి తీరని నష్టం జరుగుతుందని అన్నారు.రైతులు తాము పండించిన పంటలను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే అమ్మకాలు చేపట్టాలని సూచించారు.మారుతున్న కాలానికి అనుగుణంగా టెక్నాలజీను వాడి సాగు చేయాలని అన్నారు.పంట పొలాలలో రసాయనాల వాడకాలను తగ్గించాలన్నారు.ఆర్గానిక్ పంటలను పండించాలని సూచించారు.మట్టి పరీక్షా యంత్రం రైతులకు అందుబాటులో వచ్చిందని,ప్రతి ఒక్క రైతు ఈ యంత్రం సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు,జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ , వైస్ చైర్మన్, రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## నిన్నటి రోజును తెలుగుదేశం పార్టీ యువనాయకులు,రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ మల్లిక్ నాయుడు చీపురుపల్లి నియోజకవర్గంలో పలు గ్రామాల్లో పర్యటించి..

ఇటీవల మృతి చెందిన టిడిపి కార్యకర్తల కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు.

అమరావతి గాండీవం పత్రిక ఏప్రిల్ 29

చీపురుపల్లి మండలం, పీకే పాలవలస పంచాయతీ, కలిశెట్టి బడి గ్రామంలో ఇటీవల మరణించిన మాజీ ఎంపీటీసీ కలిశెట్టి సత్యంనాయుడు గారి తల్లి గారు కలిశెట్టి పాపమ్మ గారి కుటుంబ సభ్యులను పరామర్శించారు..చీపురుపల్లి మండలం, రావివలస పంచాయతీ, గురాన పేట గ్రామంలో గవర మోహన్ కృష్ణ గారి కుటుంబ సభ్యులు ను పరామర్శించారుచీపురుపల్లి మండలం, రావివలస పంచాయతీ, గురాన పేట గ్రామం లో ఇటీవల మరణించిన పైల అన్నపూర్ణ మ్మ కుటుంబ సభ్యులను పరామర్శించారు..గరివిడి మండలం, కోడూరు గ్రామం నందు ఇటీవల మరణించిన మీసాల పుష్ప %ష /శీ% మీసాల రమణ గారి కుటుంబ సబ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం తప్పా.

**ఆర్ టి సి బస్సుల మహిళలు కోట్లాడుకుంటున్నారు అన్నారు కేసీఆర్**

**. సీటు దొరకని వాళ్ళు తిట్టుకుండొచ్చు ..సీట్లు కూర్చున్న మహిళలు మెచ్చుకుంటారు కదా..?**

**ఆర్ టి సి నీ కనుమరుగు చేశాడు కేసీఆర్ ..**

సంగారెడ్డి సంగారెడ్డి జిల్లా గాండీవం అందోల్ ప్రతినిధి

. దానికి ప్రాణం పోసిన ఘనత రాహుల్ గాంధీ మాట...అమలు చేసిన సీఎం రేవంత్.. మంత్రి పొన్నం ఘనత కేసీఆర్ విమర్శిస్తున్నారు అంటే ఉచిత బస్సు సక్సెస్ అయినట్టే.. ఆయనకు నష్టం కలుగుతుంది కాబట్టి %తీఎ% ఉచిత ప్రయాణం వేస్ట్ అనే అంటాడు. మా దగ్గర నుండి మహిళ రైతులు గుడిమల్కాపురం వరకు వస్తున్నారు ఏడాదికి 4 వేల కోట్లు మహిళలకు ఇస్తున్నాం..తప్పా ఉచిత బస్సు తీసేయండి అంటున్నారా..? కేసీఆర్ క్లారిటీ ఇవ్వండిఉచిత బస్సు ఎత్తేయండి అని కేసీఆర్ అంటున్నారు.. మహిళలు ఆలోచించండి కేసీఆర్ సభ జరగడానికి మేము ఇచ్చిన స్వేచ్ఛ నే కారణం మీ హయంలో మమల్ని అరెస్టులు... ఆపే వాళ్ళు మా పోలీసులు మీరు రోడ్ల మీద డాన్సులు చేసుకుంటూ సభలకు పోయినా.. ఏమనలేదు కేసీఆర్ ఆరోగ్యంగా ఉండాలి... మంచిగా ఉండాలి.. ఎప్పుడూ ప్రతిపక్షంలోనే ఉండాలి సభలో కేసీఆర్ ఇన్ని సమస్యలు చెప్పినవు కదా పదహారు నెలలు నుండి ఇంట్లనే ఎందుకు ఉన్నావు సమస్యలు ఉన్న దగ్గరికి ఎందుకు పోలేదు కేసీఆర్ కి సవాల్ చేస్తున్న రైతు రుణమాఫీ పై టైమ్ ఫిక్స్ చేయండి ఏ ఊరు పోదాం.. అనేది చెప్పండి మా నుండి ఎవరు వస్తారో చెప్తాం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం వద్దు అంట్నాడు ఏడాదిలో మా ప్రభుత్వం 22 వేల కోట్లు రుణమాఫీ చేసింది పదకొండేళ్లలో కేసీఆర్ చేసిన మాఫీ 20 వేల కోట్లు..ఎవరు గొప్ప అనేది..రైతులే ఆలోచించండికేసీఆర్..నువ్వే టైమ్ డిసైడ్ చెయ్.. ఏ ఊరికి పోదామో చెప్పు.. చర్చిద్దాంరైతులు 500 బోనస్ తో సంతోషంగా ఉన్నారు..ఐదెకరాల రైతుకు



75 వేలు బోనస్ వస్తుంది కేసీఆర్... రాష్ట్రం అంతా సమస్యలే అంటున్నాడు...మరి పదహారు నెలలు ఇంట్లనే ఎందుకు ఉన్నావు కేసీఆర్ ఎప్పుడూ బాగుండాలి.. ప్రతిపక్షం లోనే ఉండాలి మీడియా సమావేశంలో జగ్గారెడ్డి రైతు రుణమాఫీ పై ఇచ్చిన మాట ప్రకారం.. సీఎం రేవంత్ చేశారు. కాంగ్రెస్ పార్టీ చేసిన రుణమాఫీకి... కేసీఆర్ చేసిన రుణమాఫీకి తేడా ఉంది.. ఏడాది లో 22 వేల కోట్లు మాఫీ చేశారు సీఎం రేవంత్ పదేళ్లలో కేసీఆర్ చేసిన మాఫీ 20 వేల కోట్లు ఏడాదిలో 22 వేల కోట్లు మాఫీ చేయడం గొప్పనా..? పది ఏండ్లలో 20 వేల కోట్లు ఇవ్వడం గొప్ప నో చెప్పాలి ఐదేళ్లు సమయం ఉన్నా... %జవీ% రేవంత్ లాగలేదు తెలంగాణ రైతులు తేడాని గమనించాలి సన్న వడ్ల కి రూ. 500 బోనస్ పై రైతులు సంతోషంగా ఉన్నారు . ఐదు ఎకరాల్లో సాగు చేస్తే..75 వేలు బోనస్ వస్తుంది. . రైతులను తప్పుదోవ పట్టించేలా కేసీఆర్ మాట్లాడుతున్నారు.సన్నబియ్యం తో సీఎం రేవంత్...మంత్రి ఉత్తం లను శెభాష్ అంటున్నారు ప్రజలు గొప్పలు చెప్పడం లేదు... వాస్తవం

## వాహనాలకి ఉపయోగించిన విడిభాగముల, టైర్స్ మరియు బ్యాటరీల వేలం

మెదక్ జిల్లా గాండీవం పత్రిక ఏప్రిల్ 29

పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ డి. ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పోలీస్ వాహనాలకి ఉపయోగించిన విడిభాగముల, టైర్స్ మరియు బ్యాటరీల వేలం పాటలో ఆసక్తిగలవారు పాల్గొనాలని సూచించారు. ఇందు మూలంగా జిల్లా ప్రజలకు మరియు ఆసక్తి గల వ్యాపారులకు తెలియజేయునది ఏమనగా, జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో, పోలీస్ శాఖ వాహనాలకు వాడబడినటువంటి "కాల పరిమితి పూర్తి అయినటువంటి" టైర్లు, బ్యాటరీలు మరియు విడిభాగాములను మెదక్ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న పాత ఎఆర్ హెడ్ క్వార్టర్స్ యందు తేది: 05/05/2025 నాడు ఉదయం 10:00 గంటలకు "వేలంపాట" వేయడం జరుగుతుంది. కావున ఆసక్తి గలవారు వేలంపాట యందు పాల్గొని ఇట్టి వాహనాల టైర్లు, బ్యాటరీలు, విడిభాగాలను తమ స్వంతం చేసుకోవాలని సూచించారు. ఎవరికైనా ఏదైనా సమాచారం కావాలంటే రిసర్వ్ ఇన్స్పెక్టర్ . శైలందర ను 8712657912 సంప్రదించాలని అన్నారు.



## నాలుగేళ్ల చిన్నారిని బలితీసుకున్న పల్లిగింజ

రంగారెడ్డి జిల్లా గాండీవం పత్రిక ఏప్రిల్ 29

అబ్దుల్లాపూర్మెట్ మండలం లష్కర్గూడకు చెందిన శ్యామ్, మహేశ్వరిల కూతురు తన్విక (4) తింటుండగా పొరపాటున లంగ్స్‌లో ఇరుక్కుపోయిన పల్లిగింజ దీంతో పాప శ్వాస తీసుకోవడానికి ఇబ్బంది పడగా ఆస్పత్రికి తీసుకెళ్లిన తల్లిదండ్రులు స్కానింగ్ చేసిన వైద్యులు పల్లిగింజ ఉన్నట్లు గుర్తించి, ఆపరేషన్ చేద్దామనుకునే లోపే పరిస్థితి విషమించి చిన్నారి మృతి.



## భూ సమస్యలకు మళ్లీ అప్లై చేయాల్సిందేనా?

హైదరాబాద్ గాండీవం పత్రిక :ఏప్రిల్ 29

రాష్ట్రంలోని భూములకు సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం భూ భారతి పోర్టల్‌ను తీసు కొచ్చిన విషయం తెలిసిందే. దీంతో భూ సమస్యలపై ధరణిలో చేసుకున్న అప్లికేషన్లను రిజెక్ట్? అవుతున్నాయి. భూ భారతి పోర్టల్ అందుబాటులోకి రావడం, అలాగే, కొత్త ఆర్?వోఆర్? చట్టం అమల్లోకి రావడంతో పాత దరఖాస్తులు తిరస్కర ణకు గురవుతున్నాయి.దరఖాస్తుదారులు భూ భారతి పోర్టల్?లోనే మళ్లీ అప్లికేషన్? పెట్టుకోవాలని అధికారులు అంటున్నారు. త్వరలోనే తెలంగాణ వ్యాప్తంగా రెవెన్యూ సద స్సులు నిర్వహిస్తున్నామని, అందులోనూ మాన్యువల్?గా దరఖాస్తులు చేసుకోవ చ్చని అన్నారు. తెలంగాణ లో భూ భారతి పోర్టల్?ను తీసుకొచ్చే సమయానికి ధరణిలో 81,000కుపైగా దరఖాస్తులు పెండింగ్?లో ఉన్నాయి.ధరణిలోని పెండింగ్? దరఖాస్తులను భూ భారతి పోర్టల్?కు బదిలీ చేశారు. భూ భారతి చట్టం తీసుకురావడంతో పాటు తహసీల్దార్?, అడిషనల్? కలెక్టర్?, ఆర్డీవో, కలెక్టర్ స్థాయిల్లో అధికారాలను వికేంద్రీకరించడంతో చిన్నపాటి సమస్యలు తహసీల్దార్?, ఆర్డీవో స్థాయిలోనే పరిష్కారం అవుతాయి.దీంతో ధరణిలోని పెండింగ్? దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్లను సర్కారు ఆదేశించింది. అయినప్పకటికీ అధికారు లు కారణాలు చెప్పకుండా నే పాత దరఖాస్తులను తిరస్కరిస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో రిపోర్ట్?లు సైతం పెట్టకుండానే తిరస్కరిస్తు న్నట్లు తెలుస్తోంది.గతంలో పరిష్కారం కాని తమ భూ సమస్యలు ఇప్పుడైనా పరిష్కారం అవుతాయని చాలామంది రైతులు ఇప్పుడుదరఖాస్తులు చేసుకుంటున్నారు .పెట్టుకుంటున్నారు. భూ భారతి పోర్టల్?లో దరఖాస్తు చేసుకున్న ప్రతి దరఖాస్తు ను భూ భారతి చట్టంలోని నిబంధనల? కిందే పరిష్కరించాల్సి ఉంది. ఏ దరఖాస్తును తిరస్కరిం చినా సరైన కారణం చెప్పాలి




## 50 ఏళ్ల చరిత్ర జాబితాపూర్ బొనగా (సొరంగం)

:- విశిష్టత అమోఘం ఎలాంటి యంత్రాలు లేకుండా నిర్మాణం.

:- వేల కూలీల చేతి కష్టం,కాంగ్రెస్ పాలనలో అన్ని ప్రాజెక్టులు

ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 29 గాండీవం

జగిత్యాల రూరల్ మండల పరిధిలోని జాబితాపూర్ గ్రామంలో 1972లో బోనగా నిర్మించిన విశిష్టతల గురించి తెలియజేశారు. వేల సంఖ్యలో కూలీల చేతివాటంతో నిర్మించిన ఈ ఎస్సారెస్పీ కెనాల్ ఆనుకొని దీన్ని నిర్మించడం గర్వకారణం అన్నారు.అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరాగాంధీ హయాంలో నీ శంకుస్థాపన చేసి ఇప్పటివరకు చెక్కుచెదరకుండా ఈ బోనుగనే కాక రాష్ట్రం నలుమూలల ప్రాజెక్టులకు ప్రాణం పోసిన చరిత్ర కాంగ్రెస్ అని తెలిపారు.1..ఎస్సారెస్పీ కెనాల్ అభివృద్ధితో రైతులకు లాభం నీలం నరసయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు (జాబితాపూర్) 1976లో ఎస్సారెస్ స్థాపించి అలనాటి కాలంలో త్రాగునీటి (సాగునీటి )గోసను ఇప్పటివరకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఘన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని నీలం నరసయ్య గుర్తు చేశారు.నా చిన్నప్పటినుండి చూస్తున్న సమయం నుండి ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన పనులు తప్ప వేరే ప్రభుత్వాలు చేసే చరిత్ర లేదని హెచ్చరించారు. ఇటు రైతులకు సాగునీరు అందించిన ఘనం వేల పంట పొలాలకు నీరు అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి చెందుతుందని తెలిపారు.2. పాలమూరు ప్రజల జ్ఞాపకార్థం ఆంజనేయ స్వామి గుడి.మారిశెట్టి లక్ష్మణ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు.(జాబితాపూర్.) ప్రతి సంవత్సరం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని హనుమాన్ టెంపుల్ ని సందర్శిస్తున్న భక్తులను గుర్తు చేస్తూ ఎస్సారెస్పీ కెనాల్ శంకుస్థాపనలో భాగంగా పాలమూరు ప్రజలు వేల సంఖ్యలో బోనగ ( సొరంగం) నిర్మాణం పనుల్లో భాగస్వామ్యం పొంది ఊరికి ఘనత తెచ్చిన పాలమూరు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.



సొరంగం





మారిశెట్టి లక్ష్మణ్



నీలం నరసయ్య

## అల్లిపురం గ్రామంలో పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమం

సూర్యాపేట జిల్లా స్టాపర్ గాండీవం పత్రిక, ఏప్రిల్ 29

సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం అల్లిపురం గ్రామంలో ఇటీవల క్రిస్టియన్స్ మరియు హిందువులు మధ్య కొన్ని రోజులుగా తరచు గొడవలు జరుగుతున్న విషయం తెలుసుకున్న హుజూర్నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చరమందరాజు, మఠంపల్లి ఎస్సై బాబు , మరియు మండల ఎంపీడీఓ, గ్రామపంచాయతి కార్యదర్శి లు కలిసి గ్రామ పెద్దలను సమావేశపరిచి వారి ఇరువురి మధ్య జరుగుతున్న ఆర్చి సమస్య గురుంచి ఎవరికి ఎటువంటి ఇబ్బందులు, కలుగకుండ వారి సమస్యను పరిష్కరించడం జరిగింది.



# జిల్లా వైద్య ఆరోగ్య అధికారినీ విధులకు ఆటంకం కలిగించిన ఖని మమత హాస్పిటల్ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి

## వైద్య ఆరోగ్యశాఖ పెద్దపెల్లి జిల్లా ఐక్య కార్యచరణ కమిటీ డిమాండ

(గోదావరిఖని గాండీవం పత్రిక ఏప్రిల్ 29)

జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి, పెద్దపల్లి విధులకు ఆటంకము కలిగించి భయభ్రాంతులకు గురిచేసి, వారి పైన రిసెప్షనిస్ట్ ఆనంద్ చే కేసు నమోదు చేయించిన శ్రీ మమత హాస్పిటల్, గోదావరిఖని యజమాన్యం మరియు సిబ్బంది తదితరులపై చర్యలు తీసుకోవాలి అని గౌరవ జిల్లా కలెక్టర్ కి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో జిల్లా టి ఎన్ జి ఓ అధ్యక్షులు బొంకూరి శంకర్ మరియు వైద్య ఉద్యోగులు రిప్రెజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 26-ఏప్రిల్ 2025 శనివారం రోజున డా. జి. అన్నా ప్రసన్న కుమారి, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ, పెద్దపల్లి గారు విధి నిర్వహణలో బాగంగా శ్రీ మమత హాస్పిటల్, గోదావరిఖనిని తనిఖీ చేయగా అందులో అనుమతి లేని అల్ట్రాసౌండ్ స్కానింగ్ మిషన్ ను గుర్తించడం జరిగినది. చట్ట ప్రకారం ప్రభుత్వ అనుమతి లేకుండా స్కానింగ్ మిషన్ కలిగి ఉండడం నేరము కావున తన విధి ప్రకారం చర్యలు తీసుకొనుచుండగా దానికి అడ్డుపడి, నానా విధాలుగా బెదిరించి మరియు ఐఎంఏ డాక్టర్లు మరియు ఇతర వ్యక్తులను పిలిపించి విధులకు ఆటంకము కలిగించి, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి పై దౌర్జన్యము చేసి, భయభ్రాంతులకు గురి చేయడమైనది మరియు చంపి వేస్తామని బెదిరించారు. వారి పైన చట్ట రీత్యా తగు చర్యలు తీసుకొనగరని మా యొక్క మనవి మరియు ఆసుపత్రి యాజమాన్యమైన ప్రభుత్వ డాక్టర్ నాగిరెడ్డి మరియు అందులో భాగసౌమ్యులైయుండి కన్సల్టెంట్ గా పనిచేస్తున్న ప్రభుత్వ డాక్టర్ రాజశేఖర్ రెడ్డి మరియు ప్రభుత్వ డాక్టర్ ఆర్.జె. స్వాతి గార్లను వెంటనే సస్పెండ్ చేయాలని అని కోరారు. ఈ దౌర్జన్యములో పాల్గొన్న డా. బి. అనిల్ కుమార్ పైన తగు చర్యలు



తీసుకుంటూ మెడికల్ కౌన్సిల్ రిజిస్ట్రేషన్ ను రద్దు చేయుటకు మెడికల్ కౌన్సిల్ బోర్డు కు సిఫారసు చేయవలసినదిగా కోరారు. ఈ దౌర్జన్యములో పాల్గొన్న మహంకాళి స్వామి, అతని అనుచరులు మరియు హాస్పిటల్ యజమాన్యం, రిసెప్షనిస్ట్ ఆనంద్ పైన చర్యలు తీసుకోవాలని మరియు అక్రమ కేసు బనాయించిన ఆనంద్ కేసు ఉపసంహరించుకోవలసినదిగా డిమాండ్ చేశారు.జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి మహిళ అయిన డా. జి. అన్నా ప్రసన్నకుమారి గారికి తగు రక్షణ కల్పించవలఓసినదిగా కోరారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ వాణిశ్రీ, డాక్టర్ బి .శ్రీరాములు, డాక్టర్ బి.కిరణ్ కుమార్, శ్రీ వీరగోని శ్రీనివాస్ టి ఎన్ జి ఓ హెల్త్ ఫోరం అధ్యక్షులు, శ్రీ ఉమమహేశ్వర్, టి. జి. ఓ. హెల్త్ ఫోరం అధ్యక్షులు, దేవీ సింగ్, రాష్ట్ర పారా మెడికల్ ఆఫీసర్ ల ఫోరం అధ్యక్షులు, ఆర్ బి ఎస్ కె డాక్టర్లు, శ్రీ కె రమేష్, టి రాజేష్, సాలమ్మ, దాయామని, ఎన్ హెచ్ ఎమ్ సిబ్బంది మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# టిలా కార్యక్రమంలో పాల్గొన్న

## ఆదిలాబాద్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ జనార్దన్ రాథోడ్

గాండీవం తెలుగు దినపత్రిక

ఇంద్రవెల్లి మండలంలోని సాకేరా తాండకి చెందిన చహాన్ ప్రకాష్ కుమారుడి టిలా ఘనంగా జరిగింది. ఇట్టి టిలా కార్యక్రమానికి ఆదిలాబాద్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ జనార్దన్ రాథోడ్ మరియు ఉట్నూర్ మాజీ జడ్పీటీసీ చారులతా రాథోడ్‌లి హాజరయి శుభాకాంక్షలు తెలిపారు. వీరి వెంట బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు వసంత్ రావు, గోపాలే న్యాను, మరియు మానిక్ రావు నాయక్ (లెక్చరల్)తదితరులు పాల్గొన్నారు.



# టిలా కార్యక్రమంలో పాల్గొన్న

## ఆదిలాబాద్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ జనార్దన్ రాథోడ్

గాండీవం తెలుగు దినపత్రిక

ఉట్నూర్ మండల కేంద్రంలోని సేవాదాస్ నగర్ కి చెందిన ఆడే అమృత్ టీచర్ కుమారుడి టిలా ఘనంగా జరిగింది. ఇట్టి టిలా కార్యక్రమానికి ఆదిలాబాద్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ జనార్దన్ రాథోడ్ మరియు ఉట్నూర్ మాజీ జడ్పీటీసీ చారులతా రాథోడ్‌లి హాజరయి శు భాకాంక్షలు తెలిపారు.




# భూభారతి అవగాహన సదస్సు (భూమి హక్కుల రికార్డు 2025) కార్యక్రమంలో పాల్గొన్నా





## జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి మరియు అదనపు కలెక్టర్ డి.మాదురి ,ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

గాండివం దినపత్రిక

నారాయణఖేడ్ ఏప్రిల్ 29

నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణ పరిధిలోని సాయి బాబా ఫంక్షన్ హాల్ లో ఈరోజు తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన 'భూభారతి' చట్టం (భూమి హక్కుల రికార్డు -2025) మండల స్థాయి అవగాహన సదస్సు కార్యక్రమంలో పాల్గొన్నా సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి మరియు అదనపు కలెక్టర్ డి.మాదురి ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పొరపాట్లకు తావు లేకుండా భూభారతి చట్టం తీసుకువచ్చాం.పది సంవత్సరాలుగా గతంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి పోర్టల్ వల్ల నష్టపోయిన లక్షలాదిమంది ప్రజలు మరియు రైతుల విజ్ఞప్తుల మేరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో భాగంగా ధరణి పోటాను తొలగించి భూభారతి చట్టాన్ని రూపొందించడం జరిగిందని అన్నారు మార్పులు చేర్పులకు గతంలో అవకాశం లేదని ప్రస్తుత చట్టంలో రెవెన్యూ అధికారులకు అన్ని అనుమతులు ఇవ్వడం వల్ల రైతులకు సమస్యలకు పరిష్కారం లభిస్తుందని అన్నారు.ఎంతోమంది అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని ప్రజల నుంచి వచ్చిన సమాచారాన్ని క్రోడీకరించి భూములకు సంబంధించిన శాశ్వత పరిష్కారం చూపించాలన్న ఉద్దేశంతో భూభారతి చట్టం తెచ్చామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి తెలిపారు ఆధార్ తరహాలో భవిష్యత్తులో భూమికి సంబంధించిన సర్వే చేసి కొలతలు హద్దులు వంటి సమగ్రమైన వివరాలతో భూధర్' కార్డు తీసుకొస్తామని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల సుధాకర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు మరియు నారాయణఖేడ్ ఆర్డివో అశోక్ చక్రవర్తి మరియు రెవెన్యూ అధికారులు మరియు వ్యవసాయ అధికారులు నారాయణఖేడ్ మండల ముఖ్య కాంగ్రెస్ నాయకులు,మున్సిపల్ కౌన్సిలర్లు మరియు మున్సిపల్ పట్టణ ముఖ్య నాయకులు, పెద్దలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన జగిత్యాల ఎమ్మెల్యే

రాయికల్ రూరల్ ఏప్రిల్ 29 గాండీవం తెలుగు దినపత్రిక

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కుమ్మరి పెల్లి గ్రామంలో రూ, 1. 50 కోట్ల వ్యయంతో నిర్మించనున్న వీరాపూర్ నుంచి కుమ్మరిపల్లి వరకు బీటీ రోడ్డు పనులను జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పరిశీలించారు రోడ్డు నిర్మాణం వేగంగా పూర్తి చేసి ప్రజలకు రవాణా సౌకర్యాలు అందుబాటులోకి తేవాలని సూచించారు స్థానిక నాయకులు అధికారులు ఈ నిర్మాణ పనులు పరిశీలించారు



# మహిళా డిగ్రీ కాలేజ్ లో ఉత్సాహంగా 2025 జోష్

ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 29 గాండీవం.జగిత్యాల

ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఉల్లాసంగా.. ఉత్సాహంగా 2025జోష్ వార్షికోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ కె. రామకృష్ణ మాట్లాడుతూ, "మన కళాశాల స్వయం ప్రతిపత్తి హోదాను సాధించడంతో విద్యార్థులకు మంచి నాణ్యమైన విద్యను అందించగలుగుతున్నామని, మంచి ప్రణాళిక, నిరంతర శ్రమ, కృషి అంకితభావంతో విద్యార్థులు ఉన్నత స్థాయి లక్ష్యాలను చేరుకోవచ్చన్నారు. కళాశాలలో చదువుతున్న రోజులు హ్యాపీ డేస్ లాంటివని, చదువుతో పాటు సమాంతరంగా కెరీర్ సంబంధించిన వాటికి సన్నద్ధమవుతూ ఉండాలన్నారు. త్వరలో విద్యార్థుల అవసరాల మేరకు మంచి డిమాండ్ ఉన్న పి.జి. కోర్సులు మొదలు పెట్టవచ్చన్నారు. త్వరలో జరుగబోయే సెమిస్టర్ పరీక్షలలో అత్యుత్తమ ఫలితాలు సాధించాలన్నారు".ఆఖరి సంవత్సర బి.ఏ. విద్యార్థిని ఫలక్ కార్యక్రమానికి యాంకరింగ్ చేయగా మేఘన, శ్రీయ కుమారి, మీనాక్షి, తదితరులు తమ నృత్యాలతో వచ్చిన విద్యార్థులను అలరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డా. ప్రమోద్ కుమార్, జి. చంద్రయ్య, డా. వరప్రసాద్, ఎం.ఎ. రహీమ్, శ్రీమతి సంగీత రాణి, డాక్టర్ వాసవి, కుమారి నీర్జ, మల్లికార్జున, జమున విద్యార్థులు పాల్గొన్నారు.

# స్టేట్ ఎగ్జిక్యూటివ్ మీటింగ్లో పాల్గొన్న

## కమాన్పూర్ మండల్ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు

మంథని గాండీవం పత్రిక ఏప్రిల్ 29

ఈరోజు హైదరాబాద్ నాగోల్ లో తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్‌లిఅధ్యక్షుడుశివ చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో నిర్వహించిన లిస్టేట్ ఎగ్జిక్యూటివ్ మీటింగ్ కార్యక్రమంలో పాల్గొన్న లి యూత్ కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్‌లిరెబెల్ రాజ్ కుమార్



# పైలట్ ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి:

## ఆత్రం సుగుణక్క

ఇంద్రవెల్లి గాండీవం పత్రిక ఏప్రిల్ 29:

పైలట్ ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో అధికారులు పైలట్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు.ప్రజావాణి ప్రత్యేక కౌంటర్ ను సుగుణక్క సందర్శించారు.ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు చిన్నచిన్న తప్పిదాల కారణంగా అర్హులకు అందడంలేదని, మండల కేంద్రాల్లో పైలట్ ప్రజావాణి కార్యక్రమం ఏర్పాటు చేసి అర్హులైన ప్రతీఒక్కరికి పథకాలు అందేలా కృషి చేస్తామన్నారు. భూసమస్య, గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై పూర్తి వివరాలు సేకరించి గడువులోగా పరిష్కరించాలని అధికారులను కోరారు.ప్రజా సమస్యల పరిష్కారానికి ఇది మంచి అవకాశం అన్నారు.సుగుణక్క వెంట అతిష్,అభిషేక్,సత్యానంద్, ఆరిఫ్,మారుతి తదితరులు ఉన్నారు.







# బీసీ సంక్షేమ సంఘం నేతలు ముందస్తు అరెస్ట్......

హుజూర్ నగర్ ఏప్రిల్ 29 గాండీవం దినపత్రిక :

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణంలోని బీసీ సంఘం నాయకులను పోలీసులు మంగళవారం ఉదయం ముందస్తు అరెస్టు చేశారు. పెండింగ్స్ కాలర్ షిప్ లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి సంఘాలు రాష్ట్ర వ్యాప్తంగా నిరసన చేపట్టాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య పిలుపునిచ్చారు సంగతి తెలిసిందే. ఈ పిలుపులో భాగంగా హుజూర్ నగర్ పట్టణం నుండి తరలి వెళ్తున్న వారిని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కి తరలించారు.



# పాక్ పౌరులు దేశం విడిచి పోవాల్సిందే.. లేకుంటే మూడేళ్లు జైలు!!

గాండీవం పత్రిక ఏప్రిల్ 29



కాశ్మీర్ లోయలోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి ఘటన అనంతరం భారత్, పాకిస్థాన్ దేశాల మధ్య సంబంధాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఈ రెండు దేశాలు యుద్ధ సన్నాహాల్లో మునిగిపోయాయి.ముఖ్యంగా, భారత్ ప్రతీకార దాడి చేసేందుకు అదును కోసం ఎదురుచూస్తోంది. దీంతో పాకిస్థాన్ పాలకులు నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు. అదేసమయంలో దేశ భద్రత దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. భారత్‌లో ఉంటున్న పాకిస్థాన్ జాతీయుల వీసాలను రద్దు చేస్తున్నట్టు ప్రకటించింది. వీరంతా నిర్దేశిత గడువులోగా దేశం విడిచి తమ స్వదేశానికి వెళ్ళిపోవాలని స్పష్టం చేసింది. పాక్ పౌరులు భారత్ విడిచి వెళ్లేందుకు ఏప్రిల్ 29వ తేదీ అర్ధరాత్రి వరకు గడువు విధించింది.వైద్యం తదితర కారణాలతో మెడికల్ వీసాలపై ఇక్కడకు వచ్చిన వారికి సైతం ఇదే గడువు వర్తిస్తుందని తెలిపింది. గడువులోగా దేశం విడిచి వెళ్లని పక్షంలో వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని కేంద్ర హోం శాఖ హెచ్చరించింది. కనీసం మూడేళ్లపాటు జైలుశిక్ష విధించే అవకాశం కూడా ఉంది. కేంద్ర ఆదేశాల నేపథ్యంలో దేశంలోని వివిధ ప్రాంతాలలో ఉన్న పాకిస్థాన్ పౌరులు ఇప్పటికే స్వదేశానికి తిరుగుముఖం పట్టారు.కేంద్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర పోలీసులు కూడా అప్రమత్తమయ్యారు. రాష్ట్రంలో నివసిస్తున్న పాక్ జాతీయులను గుర్తించి, వారిని గడువులోగా పంపించి వేసేందుకు చర్యలు చేపట్టారు. ముఖ్యంగా, హైదరాబాద్ నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలోని స్పెషల్ బ్రాంచ్ అధికారులు నగరంలో నమోదైవున్న పాక్ పౌరుల వివరాలపై ప్రత్యేక దృష్టిసారించారు.

# కేంద్ర ప్రభుత్వం అంబేద్కర్ ఆశయాలను దెబ్బతీస్తుంది:ఆత్రం సుగుణక్క

**ఆదిలాబాద్ గాండీవం పత్రిక ఏప్రిల్ 29**

జైనూర్: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆలోచణలను ముందుకు తీసుకుపోయేది కేవలం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మాత్రమేనని కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క అన్నారు.134వ అంబేద్కర్ జయంతి సందర్భంగా జైనూర్ మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో సుగుణక్క పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి మాట్లాడారు.దేశ స్వాతంత్ర్యం అనంతరం ..దేశ అభివృద్ధి కోసం, బీద బడుగు వర్గాల అభ్యున్నతి కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొందించారు. ఆయన రూపొందించిన రాజ్యాంగం ప్రకారమే ఈరోజు మనం స్వేచ్ఛగా బతకగలుగుతున్నామని చెప్పారు. ఇటువంటి పరిస్థితుల్లో కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతాపార్టీ అంబేద్కర్ ఆశయాలను దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తోంది.కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా అంబేద్కర్ ను అవమానపరిచేలా వ్యాఖ్యానాలు చేసిన విషయాన్ని సుగుణక్క ప్రస్తావించారు.కేంద్ర ప్రభుత్వం రిజర్వేషన్ల వ్యవస్థను కూడా రద్దు చేసేందుకు కుట్రలు చేస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం, కాంగ్రెస్ వాదులు అంబేద్కర్ భావాలను ముందుకు తీసుకు వెళుతున్నారు అన్నారు. ఇందులో భాగంగానే గతంలో ఎన్నడూ లేని విధంగా గ్రామ గ్రామాన అంబేద్కర్ జయంతి వేడుకలను కన్నుల పండుగ నిర్వహిస్తున్నామని చెప్పారు.ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం పట్ల నిర్వాహకులను సుగుణక్క అభినందించారు.ఈ సమావేశంలో అంబేద్కర్ జయంతి అసోసియేషన్ అధ్యక్షులు బాబాసాహెబ్ కంబ్లె,జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కూద్మేత విశ్వనాథ్,కాంగ్రెస్ పార్టీ మండల ప్రెసిడెంట్ ముఖిత్, భరత్ వాగ్మారె, మాజీ గ్రంధాలయం చైర్మన్ కనక యాదవ్ రావ్, కొడప హన్ను పటేల్, జంగు బాబు,జైనూర్, సిర్పూర్ (%ఖ%),లింగాపూర్ మండలం నాయకులు, అంబేద్కర్ అభిమానులు పాల్గొన్నారు.




# ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి

## పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

**పెద్దపల్లి జిల్లా బ్యూరో గాండీవం పత్రిక ఏప్రిల్ 29**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని హైదరాబాద్ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పెద్దపల్లి నియోజకవర్గానికి సంబందించిన పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు .ఈ కార్యక్రమంలో ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లురి లక్ష్మణ్ కుమార్, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ , నాగార్జున సాగర్ ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి పాల్గొన్నారు.



# పింఛన్ల కోసం పడిగాపులు :

**హుజూర్ నగర్ ఏప్రిల్ 29 గాండీవం పత్రిక :**

హుజూర్ నగర్ నియోజకవర్గం మఠంపల్లి మండలం పేద వీడు పోస్ట్ ఆఫీస్ వద్ద పిన్షన్ కోసం వయోవృద్ధులు, వితంతులు, ఒంటరి మహిళలు పడిగాపులు కాస్తున్నారు. తాము పొద్దున్న 9 గంటలకు పింఛన్ కోసం వచ్చామని, ఇక్కడ కనీసం త్రాగునీటి సౌకర్యం కూడా లేదని, అసలే ఎండాకాలం కావడం వల్ల చాలా ఇబ్బంది పడుతున్నామని, సకలాలంలో పింఛను అందజేయాలని కోరారు.



# ఉగ్రదాడి.. కశ్మీర్ లో 48 టూరిస్ట్ ప్రాంతాలు మూసివేత

**గాండీవం పత్రిక ఏప్రిల్ 29**

పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో కశ్మీర్ లోయలోని 48 టూరిస్ట్ ప్రాంతాలను కేంద్ర ప్రభుత్వం మూసేసింది.కశ్మీర్లో మొత్తం 87 పర్యాటక ప్రాంతాలుండగా,ప్రస్తుతం సమస్యాత్మక ప్రాంతాల్లోకి టూరిస్టులను అనుమతించట్లేదు. ఈ 48 చోట్ల సాయుధ బలగాలతో భద్రత కల్పించిన తర్వాతే వాటిని ఓపెన్ చేస్తామని కేంద్రం వెల్లడించింది. ప్రస్తుతం అందుబాటులోకి వచ్చిన టూరిస్ట్ ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేసినట్లు వివరించింది.



# బసవేశ్వరుడు ఆదర్శప్రాయుడు.

**౼892వ. బసవ జయంతి సందర్భంగా.**

**ఇందూర్. శ్రీశ్రీశ్రీ. చెన్న మల్లికార్జున స్వామి. మల్లయ్యగిరి ఆశ్రమం.**

**( సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల్ గాండీవం పత్రిక ఏప్రిల్ 29)**

వీరశైవ సంప్రదాయాన్ని మహెూజ్వలంగా ప్రజల్లోకి తీసుకవెళ్ళిన గొప్ప భక్తుడు బసవేశ్వరుడు. లింగాయత్ ధర్మ సృష్టికర్త ఆయన మహాత్మ బసవేశ్వరుడు మహా మానవతావాది, సంఘ సంస్కార్త, కుల, మత, వర్గ, వర్ణ వ్యవస్థను రూపుమాపడానికి క్రీ.శ. 12వ శతాబ్దంలోనే పూనుకున్న సాంఘిక విప్లవకారుడు. స్త్రీ పురుష అసమనతలను తొలగించడానికి కృషి చేసిన అభ్యుదయవాది. క్రీ.శ. 1134 లో ఆనందానామ సంవత్సరంలో, నేటి కర్ణాటక బీజాపూర్ జిల్లా. బాగేవాడిలో జన్మించారు. ఆయన స్త్రీ పురుష అసమనతలు, బాల్య వివాహాలు, సతీసహగమనం వంటి దురాచారాలను ఎదుర్కొనేందుకు ఆయన కృషి చేశాడు. దురాచారాలు స్వార్థపరుల సృష్టి అంటూ వాటిపై సమరభేరి మోగించిన సాంఘిక విప్లవకారుడు బసవణ. సర్వసమానత్వమే శాంతికి మూలమని ఉపదేశించారు. జాతి, వర్గ బేధం లేకుండా అందరూ దీక్ష సంస్కారం పొందవచ్చునని చెప్పిందే లింగాయత దర్మం. బూజుపట్టిన మూఢాచారాలకు సంప్రదాయలకు వ్యతిరేకంగా తిరుగుబాటు బావుటా ఎగురవేసిన మొదటి సంఘ సేవకుడు బసవేశ్వరుడు. బాల్య వివాహాలు, సతీసహగమనం వంటి దురాచారాలను అరికట్టుటకు ఆనాడే కృషి చేసాడు. దళితులకు ఆలయ ప్రవేశం కలిపించాలని గోషించిన అపూర్వ ప్రగతిశీలి, మొట్టమొదటి కులాంతర వివాహం చేసిన గొప్ప సంఘసంస్కర్త. తన కాలపు సమాజ జీవితంలో వెలుగులు నింపిన చింతనాపరుడు బసవన్న. సామజిక వ్యవస్థలో సమనత్వం ఉండాలని ఆయన ఆకాంక్షించారు. మనుషులు శాంతి సమరస్యాలతో సహజీవనం జరపాలని బోదించారు. సుఖసంతోషాలకు కష్టపడి పని చేయాలని నిరాడంబర జీవితం గడపాలని ఉపదేశించారు.వ్యక్తుల జీవితలను సమాజ గమనాన్ని ప్రభావితం చేసే విధంగా బసవన్న తన స్వంత ఒరవడిలో, కొత్త ధర్మాన్ని సృష్టించారు. అదే లింగాయత ధర్మం. అనాదిగా వస్తున్న మూఢ నమ్మకాలను, ఆచారాలను బసవన్న తీవ్రంగా ఖండించారు.ఆయనకు పూర్వం స్త్రీలకు పంచములకు ధార్మిక, సామజిక, ఆర్థిక, రాజకీయ హక్కులు ఉండేవి కావు. బసవన్న ఆగమానంతో అందరూ అన్ని బంధాల నుండి విముక్తి పొందారు. వర్గ, వర్ణ, లింగ భేదాలను తెంచి ఒక నూతన సమ సమాజాన్ని స్థాపించారు. సమాజ నిర్మాణంలో ఆయన దర్శనికత నాయకత్వం ఇన్ని శతబ్దాల తర్వాత కూడ స్ఫూర్తినిస్తూనే ఉన్నాయి. బసవన్న పూర్వపు యుగంలో పంచములకు, వెనుకబడిన కులాల వారికి దేవాలయంలోకి ప్రవేశం లేకుండేది. వారిని పశువులతో సమానంగా చూసే కాలంలో, బసవేశ్వరుడు సమసమాజ స్థాపనకై దేవుడినే భక్తుడి వద్దకు తీసుకరావడానికి, ఇష్టలింగాన్ని కనిపెట్టారు. పరమ శివునికి ప్రతిరూపమైన ఇష్టలింగాన్ని చేతికిచ్చి గుడి సంస్కృతిని, కుల వ్యవస్థను అంతమొదించారు. ఆచార పారాయణులు పంచములను గుడిలోనికి రానివ్వనప్పుడు ఆ గుడిలోని లింగాన్ని తెచ్చి వారి ఒడిలోన ఉంచిన మహనీయుడు బసవన్న. మనం నేడు ఆచరించే యోగాని ఆనాడే ఆయన తన ఇష్టలింగ పూజలో జతచేశారు.



మాంసాహారాన్ని త్యజించి శాకాహారాన్ని స్వీకరించడం ఇష్టలింగదరణ, ఇష్టలింగ పూజ. ఇదే బసవన్న సూచించిన భక్తి మార్గం. సామాజిక వ్యవస్థలో, సమానత్వం ఉండాలని మనుషులు మధ్య మతాల మధ్య సమరస్యం ఉండాలని ఆకాంక్షించిన ఆయన కులమతాల మధ్య భేదాలను తెంచి ధార్మిక రాజకీయ ఆర్థిక హక్కులను కల్పించి నూతన సమసమాజ ఒరవడికి శ్రీకారం చుట్టి నేటి ఈ సమాజానికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు. లింగయత ధర్మం ఓ విప్లవాత్మకమైన మత రూపం. మనుషులంతా ఒక్కటే కులాలు, ఉపకులాలు లేవు. సమాజంలో ధర్మం పేరిట దురాచారాలను చూసి ఇవన్నీ స్వార్థపరుల సృష్టి అంటూ అప్పటి సమాజంలోని, లోపాలపై సమరభేరి మోగించిన సాంఘిక విప్లవకారుడు బసవన్న. జాతి వర్గ బేధం లేకుండా ఆసక్తి కలవారందరు దీక్ష సంస్కారం పొందావచ్చునని చెప్పేదే లింగాయత ధర్మం. జ్ఞానమే గురువు, ఆచారమే లింగం, దేహమే దేవాలయం, శ్రమకు మించిన సౌందర్యం లేదు. కాయకమె కైలాసం అనే కొత్త ఒరవడికి నాంది పలికారు. మనుషులంతా ఒక్కటే, కులాలు మతాలు లేవు. ఇవన్ని స్వార్థపరుల సృష్టి అంటూ సమరభేరి మోగించారు. నేటి మన పార్లమెంటరీ వ్యవస్థతో, సమానమైన అనుభవ మంటపాన్ని బసవేశ్వరులు ఆనాడే స్థాపించి అందులో జాతి, కుల, వర్గ, వర్ణ భేదాలు లేకుండా అందరికీ సమాన అవకాశం కల్పించారు. 12వ శతాబ్దంలోనే బసవేశ్వరుడు అభినవ మండపం ఏర్పాటు చేసి సామజిక, ఆర్థిక, సాంస్కృతిక మార్పులకు శ్రీకారం చుట్టారు. బలహీన వర్గాలకు, స్త్రీలకు ప్రాతినిధ్యం కావాలని స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి ప్రజాస్వామ్యంలో, పార్లమెంటరీ వ్యవస్థలో అవకాశాలు రావాలని అడుగుతున్నారు. కానీ ఆది ఇప్పటికీ ఆచారణలో సాధ్యం కాలేదు. కానీ 11 శతాబ్దంలోనే బసవేశ్వరుడు ఆచరించిండు. ఇప్పటి పాలకులు బసవేశ్వరుడి ఆశయాలను ఆదర్శంగా తీసుకోని బలహీన వర్గాలకు, స్త్రీలకు ప్రజాస్వామ్యంలో అవకాశం కలిపించాలి అని చెప్పి చివరికి, శ్రీ చెన్న మల్లికార్జున స్వామి గురువు 892వ. బసవ జయంతి శుభాకాంక్షలు తెలియజేసారు.

# సొసైటీలతో రైతులకు మేలు జరగాలి ఎమ్మెల్యే

**రాయికల్ రూరల్ ఏప్రిల్ 29 గాండీవం తెలుగు దినపత్రిక**

సొసైటీలతో రైతులకు మేలు జరగాలని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు రాయికల్ మండలం కిష్టంపేటలో మంగళవారం అల్లిపూర్ రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు రైతులకు కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు నాయకులు మోర హనుమండ్లు కోల శ్రీనివాస్ ఈపీఓ అధ్యక్షుడు అత్తినేని శంకర్ డైరెక్టర్లు పాల్గొన్నారు



# వేదనలోనూ వీడని వితరణ

## ౼కుమారుని స్మృతిలో అన్నదానం చేసిన కుటుంబం

**(ద్వారక నగర్ గాండీవం పత్రిక ఏప్రిల్ 29)**

ఇటీవల రోడ్డు ప్రమాదంలో అసువులుబాసిన సిరిపురం వంశీ జయంతి సందర్భంగా తల్లి తండ్రులు సిరిపురం శ్రీనివాస్-మమత దంపతులు మంగళవారం స్థానిక అమ్మ పరివార్ ఆశ్రమంలో అన్నదాన కార్యకమాన్ని నిర్వహించారు. వంశీ చిత్రపటానికి నివాళులర్పించి కేక్ కట్ చేసి పిల్లలకు పంచారు. గోదావరి కళా సంఘాల సమాఖ్య ఆఫీస్ బాయ్, నిరుపేద యువకుడు సంపత్ కు వంశీ జ్ఞాపకార్థం కొత్త బట్టలు పెట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రయోజకుడై చేతికి అంది వచ్చిన చెట్టంత కొడుకును ప్రమాదరూపంలో కోల్పోవడం మనసును కలచివేస్తోందని, ఆ పుట్టెడు దుఃఖంలోనూ సమాజహితం కోసం కుమారుడి జ్ఞాపకాల్లో నిరుపేదలకు అన్నదాన వితరణ చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు బుచ్చమ్మ, సూర్య, పద్మ, కుమారస్వామి, సరస్వతి, కార్తీక్, బిట్టు, సాన్యా, కళాకారులు కనకం రమణయ్య, మేజిక్ రాజా, మాదరి వాసు, సోగాల వెంకటి, కాశిపాక రాజమౌళి, బోదకుంట వెంకట్రాజం, చంద్రపాల్, అట్ల జగ్గయ్య, డాక్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.




# ఆర్యవైశ్య సంఘం నాయకులు సన్మానం

**హుజూర్ నగర్ ఏప్రిల్ 29 గాండీవం దినపత్రిక**

హుజూర్ నగర్ బార్ అసోసియేషన్ ఎన్నికల్లో కోశాధికారిగా ఎన్నికైన సీనియర్ న్యాయవాది ఉప్పల గోపాలకృష్ణమూర్తిని ఆర్యవైశ్య సంఘం నాయకులు సత్కరించారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు రామారావు, నాగరాజు, రూపేష్, శ్రీనివాస్, రామ్ నరేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# దుద్దిల్ల శ్రీ పాదరావు గారి వర్ధంతి సందర్భంగా ఉచిత కంటి పరీక్షలు

**మంథని గాండివం పత్రిక ఏప్రిల్ 29**

స్వర్గీయ దుద్దిల్ల శ్రీపాద రావు గారి 26వ వర్ధంతి సందర్భంగా పుష్పగిరి కంటి ఆసుపత్రి వారిచే కాటారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉచిత కంటి చికిత్స శిబిరం మరియు ఉచిత కంటి అద్దాల పంపిణీ ఏర్పాటు చేసి శస్త్ర చికిత్స అవసరం ఉన్న వారిని వివిధ బ్యాచ్ లుగా విభజించి వారిని7 వ,బ్యాచ్ ని ఆదివారం రోజున తీసుకువెళ్లి, అన్ని విధాలుగా, చూసుకొని దగ్గరుండి వారికి ఆపరేషన్ చేయించి తిరిగి వారిని మంగళవారం రోజున,వారి వారి ప్రాంతాలకు క్షేమంగా తీసుకువచ్చిన, మహేంద్రనాథ్ యాదవ్



# టెన్త్ ఫలితాలు :

**హుజూర్ నగర్ 29 గాండీవం దినపత్రిక :**

పదో తరగతి పరీక్ష ఫలితాలపై బిగ్ అప్డేట్ వచ్చింది. 30 (బుధవారం) ఉదయం 11 గంటలకు ఫలితాలు విడుదల కానున్నాయి. టెన్త్ పరీక్షలు మార్చి 21 నుండి ఏప్రిల్ 4 వరకు జరగ్గా. 5,09,403 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరయ్యారు. వీరిలో 2,58,895 మంది బాలురు,2,50,508 మంది బాలికలు ఉన్నారు.



# పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ లో జరిగిన మర్డర్ కేసు నిందుతుల అరెస్ట్

రామగుండం పోలీస్ కమిషనరేట్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో గాండీవం పత్రిక ఏప్రిల్ 29**

మర్డర్ కేసు నిందుతుల అరెస్ట్ 28.04.2025 నాడు మద్యాహ్నం అందాద 2.30 గంటలకు పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ నందు పిర్యాది భర్త అయిన/ మృతుడు/ పోలం కుమార్, తండ్రి పేరు: మల్లయ్య, కులం:యాదవ్, వయస్సు: 35 సంవత్సరాలు, గ్రామం అప్పన్నపేట అనునతడిని దొంగతుర్తి గ్రామానికి చెందిన వేల్పుల సంతోష్, వేల్పుల శైలజ లు కత్తితో పొడిచి చంపినారు అని పిర్యాదురాలు అయిన పోలం అనిత దరకాస్తు ఇవ్వగా అదే రోజు పెద్దపల్లి పోలీస్ స్టేషన్ నందు సిఆర్. నెంబర్.196/2025 యు/సెక్షన్ 103(1) ఆర్/డబ్బులు 3(5) బిఎన్ఎస్ క్రింద కేసు నమోదు చేయనైనది. కేసు పూర్తి వివరములు:మృతుడు పోలం కుమార్, తండ్రి పేరు: మల్లయ్య, కులం:యాదవ్, వయస్సు: 35 సంవత్సరాలు, గ్రామం అప్పన్నపేట అనునతను ట్రాక్టర్ నడుపుకుంటూ జీవిస్తాడు. నేరస్తులు దొంగతుర్తి గ్రామానికి చెందిన భార్య భర్తలు 1) వేల్పుల సంతోష్, తండ్రి పేరు మొండయ్య వయసు 31 సంవత్సరాలు కులం యాదవ్, 2) వేల్పుల శైలజ, భర్త పేరు సంతోష్ వయసు 28 సంవత్సరములు మృతునికి వరసకు సడ్డకుడు మరియు మరదలు అవుతారు. గత కొన్ని రోజులుగా మృతుడు మరియు శైలజ లు సన్నిహితంగా ఉండడంతో శైలజ ఫోన్ ద్వారా వారిరువురు ఫోన్ లో మాట్లాడుకుంటున్నారని గుర్తించిన సంతోష్ వారి మధ్య అక్రమ సంబంధం ఉందని భావించి అతని భార్య శైలజ ను మందలించగా ఆమె అతనికి భయపడి కుమార్ తన వెంట పడుతున్నాడని తెలిపి అప్పటి నుండి మృతుడైన కుమార్ కు దూరంగా ఉంటున్నది. సంతోష్ తన భార్య జోలికి వస్తే భాగుందదని కుమార్ ను కుడా బెదిరించడం జరిగినది. ఈ క్రమంలో మృతుడు తనకు శైలజ కు మద్య సంబంధం ఉందని వారి బంధువులతో చేపుతున్నాడని మరియు అతను శైలజకు ఫోన్ చేస్తున్నాడని కోపం పెంచుకున్న నిందితులు అతడిని చంపితే గాని వారి సమస్యకు పరిష్కారం ఉండదని, లేకుంటే బంధువుల మద్య పరువు పోతుందని భావించినారు. అతడిని చంపడానికి అవకాశం కోసం ఎదురుచూస్తున్నసంతోష్ కు నిన్న తేది:28-04-2025 నాడు ఉదయం అందాద 11 గంటలకు కుమార్ ఫోన్ చేయగా, అతనితో కూర్చొని మాట్లాడుకుందాం అని చెప్పి పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కు రమ్మని చెప్పగా మృతుడు తన కారులో మద్యాహ్నం అందదా 1 గంటలకు అక్కడికి చేరుకున్నాడు. సంతోష్ తన భార్య శైలజకు ఫోన్ చేసి ఇట్టి విషయాన్ని ఆమెకు తెలిపి అక్కడ ఎలాగైనా కుమార్ ను చంపుదామని తెలపగా ఆమె దొంగతుర్తి నుండి బస్సు లో పెద్దపల్లి మజీద్ చౌరస్తా కు చేరుకోగా అప్పటికే వారి పథకం ప్రకారం పెద్దపల్లి జెండా చౌరస్తా దగ్గరలో కత్తిని కొన్న సంతోష్, బైక్ పై శైలజను ఎక్కించుకొని పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ వద్దకువచ్చి, మద్యహ్నం అందదా 2.30 గంటలకు సంతోష్ మృతుడైన కుమార్ తో గొడవపడి అతడిని చంపే ఉద్దేశంతో తను తెచ్చుకొన్న కత్తి తో కుమార్ మెడ పై మొదటగా పొడవగా, శైలజ అతడి చేయ్యిలను పట్టుకోగా సంతోష్ కత్తితో కుమార్ మేడపై, చాతిపై, మొకం పై పొడిచినాడు, అతను తప్పించుకునే క్రమంలో శైలజకు మరియు కత్తి పిడి వుడగా సంతోష్ లకు కూడా చేతికి గాయాలు అయినాయి.ఆతర్వాత సంతోష్ మృతుడైన కుమార్ ను క్రింద పడేసి పెన్ తో చాతిపై మరియు పొట్ట భాగంలో పోడిసినాడు.ఆతర్వాత సంతోష్, క్రింద పడి ఉన్న కుమార్ పొట్టపై, మేడపై కాళ్ళు పెట్టి నిల్చొని ఉండగా ఆ దగ్గర్లో ఉన్నవారు ఫోన్లో వీడియో తీస్తుండగా అది గమనించి మృతుడు చని పోయినాడని భావించిన సంతోష్ తన భార్య తో కలసి అక్కడి నుండి పారిపోయినారు. నమ్మదగిన సమాచారం మేరకు ఈ రోజు మద్యహ్నం 3 గంటలకు పెద్దపల్లి సీఐ, కె. ప్రవీణ్ కుమార్ తన సిబ్బందితో కలసి దొంగతుర్తి కి వెల్లి నిందుతులను వారి ఇంటి వద్ద అరెస్ట్ చేయడం జరిగినది. నిందుతుల వద్ద నుండి నేరం ఫోన్స్ ను స్వాధీనం చేసుకోనైనది.



# న్యాయం చేయాలంటూ వికలాంగుడి ఆందోళన

**జమ్మికుంట, ఏప్రిల్ 29 (గాండీవం తెలుగు దినపత్రిక) :**




కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి ఆవాస్ యోజన ఇండ్లు తెలంగాణ రాష్ట్రానికి రాగానే అవి ఇందిరమ్మ పేరు మార్చి పేద ప్రజలకు, వికలాంగులకు మొండి చేసి చూపుతూ కేవలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఇండ్లు ఇస్తున్నారని. దానికి ప్రభుత్వ అధికారులు మద్దతు తెలపడం సిగ్గుచేటని ఒక వికలాంగుడు మున్సిపల్ కార్యాలయం పైకి ఎక్కి నిరసన వ్యక్తం చేయడం జమ్మికుంట ప్రజలనీ విస్మయానికి గురిచేస్తుంది. ఈ సందర్భంగా నిరసిస్తూ బిజెపి నాయకులు ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద వచ్చిన ఇండ్లను ఆ పేరుతోనే విడుదల చేయాలని. అధికారులు పేరు మార్చడం తప్పు పడుతున్నామని అన్నారు, అలా జరిగిన పక్షంలో బిజెపి ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు, జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసనలు వ్యక్తం చేస్తామని అన్నారు.

# ఆర్టిఐ మండల అధ్యక్షుడిగా ఉపేంద్ర నియామకం

**సూర్యాపేట జిల్లా స్టాపర్ గాండీవం పత్రిక ఏప్రిల్ 29**

సూర్యాపేట జిల్లా సమాచార రక్షణ హక్కు చట్టం 2005,మేళ్ళచెరువు మండల నూతన మండల అధ్యక్షులుగా అన్నేపంగు ఉపేంద్రను నియమిస్తున్నట్లు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కాంపాటి సందీప్ తెలిపారు.అట్టి నియామక పత్రాన్ని మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఉపేంద్ర మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం అనేది భారత పౌరులకు ప్రభుత్వ సమాచారాన్ని పొందే హక్కును కల్పించే చట్టం 2005లో ఆమోదించబడినదని ప్రభుత్వ పారదర్శకతను జవాబు దారితనాన్ని మరియు అవినీతిని అరికట్టేందుకు ఉపయోగపడుతుంది. సమాచారం యొక్క ముఖ్య లక్షణాలు పౌరులకు సమాచారం తెలిస్తే వారు ప్రభుత్వ నిర్ణయాలను ప్రశ్నించగలుగుతారు. వారి హక్కులను కాపాడుకోగలుగుతారు. సమాచార హక్కు చట్టం ద్వారా ప్రభుత్వ పనితీరులో పారదర్శకత పెరుగుతుంది. ప్రజలకు సమాచారం అందుబాటులోకి వస్తుంది అని వారు చెప్పుకొచ్చారు, ఈ కార్యక్రమంలో భాగంగా సూర్యాపేట జిల్లా సమాచార హక్కు చట్టం కార్యదర్శి ఏడుకొండలు పాల్గొన్నారు.



# జిన్నారం మండల కేంద్రంలో శాంతి సమావేశం

ఒకరి మత సాంప్రదాయాలను మరొకరు గౌరవించాలి..

జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణలో జిల్లా పోలీసులకు సహకరించాలి..

ప్రజా శాంతికి భంగం కలిగే ఎలాంటి సంఘటనలెదురైన నేరుగా మా దృష్టికి తీసుకురావాలి..

ఇరుమతాల మద్య శాంతిని నెలకొల్పేందుకే జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో పీస్ మీటింగ్ ఏర్పాటు: జిల్లా లిఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్..

**జిన్నారం గాండీవం తెలుగు దినపత్రిక ఏప్రిల్ 29**

జిన్నారం గ్రామం శివారులో నిర్మాణంలో ఉన్న శివాలయం గుట్ట పైకి వెళ్ళే దారి ప్రక్కన గల పెద్ద బండరాయి పై ఉంచిన శివుని విగ్రహాన్ని కోతులు ధ్వంసం చేసిన విషయం తెలిసిందే, ఇట్టి విషయమై జిన్నారం మండలంలో నెలకొన్న ప్రతికూల పరిస్థితుల వలన ఇరుమతాల మధ్య శాంతిని నెలకొల్పేందుకే జిన్నారం మండలం, ఊట్ల గ్రామంలో గల యస్.యన్.ఆర్ ఫంక్షన్ హాల్ నందు జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో పటాన్ చెర్వు సబ్ డివిజన్ పరిధిలో గల వివిధ కుల, మతాలకు చెందిన పెద్దలు, కుల సంఘాల పెద్దలు సుమారు 500 మందిచే పీస్ మీటింగ్ నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్. తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. శాంతి భద్రతల పరిరక్షణలో జిల్లా పోలీసు శాఖ అహర్నిశలు కృషి చేస్తుందని, ప్రజాశాంతికి భంగం కలిగిస్తే ఎంతటి వారైనా సహించేది లేదని అన్నారు. జిల్లాలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ఎలాంటి సంఘటనలు ఎదురైన మీ సమీప పోలీసు స్టేషన్ లో లేదా డయల్ 100 కు సమాచారం అందించాలలే కానీ, చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకూడదన్నారు. వాస్తవాలను తెలుసుకోకుండా తప్పుడు ప్రచారాలను చేస్తూ, ప్రజలను రెచ్చగొట్టే విధంగా వాఖ్యలు చేస్తూ, సోషల్ మీడియాలో పోస్ట్ లు చేసే వారి పై ప్రత్యేక నిఘా ఉంటుందని, ఫార్వర్డ్ మెసేజ్ ల పట్ల జాగ్రత్తగా ఉండాలని అన్నారు.వివిధ కుల, మతాలకు చెందిన పెద్దలకు




తెలియజేయునది ఏమనగా వివిధ కుల, మతాలకు చెందిన పవిత్ర స్థలాల వద్ద ఆధునిక సదుపాయాలు కలిగిన సిసి కెమెరాలను, వాటి నిడివి నెల రోజులు ఉండే హార్డ్ డిస్క్ లను ఏర్పాటు చేసుకోవాలని ఎస్పీ గారు సూచించారు. సిసి కెమెరాల ఆధారంగా నేరాలను నియంత్రించడంతో పాటు జరిగిన నేరాలను నివృత్తి చేయవచ్చు అన్నారు.ఈ పీస్ మీటింగ్ నందు అదనపు ఎస్పీ ఎ. సంజీవ రావ్, పటాన్ చెర్వు డియస్పీ రవీందర్ రెడ్డి, సబ్-డివిజన్ ఇన్స్పెక్టర్స్ నయీముద్దీన్, వినాయక్ రెడ్డి, రవీందర్ రెడ్డి, నరేష్, జిన్నారం ఎస్ఐ నాగలక్ష్మి, హత్నూర ఎస్ఐ సుభాష్,పటాన్ చెర్వు సబ్-డివిజన్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నాపూర్ ఎస్సి కాలనిలో నీటి సమస్యకు పరిష్కారం

## బోర్ వేయించిన విప్ ,ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్

**గాండీవం తెలుగు దినపత్రిక**

బుగ్గారం మండలం జగిత్యాల జిల్లా జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం చిన్నాపూర్ లో ఎస్సి కాలనిలో నీటి సమస్య ఉండగా బోర్ వేయించి ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ బోర్ వేయించి తాగు నీటి సమస్యకు పరిష్కారం చూపారు. చిన్నాపూర్ గ్రామంలో ఎస్సి కాలానిలో త్రాగే నీటి సమస్య ఉందని బోర్ వేయించాలని ఎస్సి, ఒడ్డెర కాలానివాసులు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు విన్నవించగా స్పందించినా ఆయన మంగళవారం బోర్ వేయించారు.ఈ సందర్భంగా బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.ఈ సందర్భంగా చిన్నాపూర్ గ్రామస్థులు, ఎస్సి కాలనీ వాసూలు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు కృత్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చందయ్యాపల్లె మాజీ సర్పంచ్ ఎన్నం కిషన్ రెడ్డి, నాయకులు పూజల కనుకయ్య,బుర్ర రమేష్, గట్టు గంగయ్య, గడ్డం నారాయణ వర్మ, దమ్మ లక్ష్మణ్, రంజిత్, నర్సయ్య,నాగరాజు, రాజేశం, ఇడగొట్టు నర్సమ్మ, భారతి,కొడిమ్యాల రాజయ్య,కలమడుగు ఇందయ్యా, శ్రీనివాస్, గజ్జెల ప్రభాకర్, తదితరులు పాల్గొన్



# రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి:

## :- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 29 గాండీవం.**

ధాన్యం కొనుగోలులో రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలనీ, తూకం ధాన్యాన్ని త్వరగా తరలించాలని విప్ ఆది శ్రీనివాస్ అధికారులకు సూచించారు. నిజామాబాద్ గ్రామంలో ఆధ్వర్యంలో ఫ్యాక్స్ ఆధ్వర్యంలో కొనుగోలు చేస్తున్న వారి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, ప్రభుత్వ విప్ ఆదితో కలసి పరిశీలించారు. హమాలీలకు వేసవికాలం దృష్టిలో ఉంచుకొని త్రాగునీటి అన్ని వసతులు కల్పించాలని సూచించారు.



# ప్రణాళికతో చదివితే అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చు.

## :-ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి.

## :- జగిత్యాల పట్టణ సీఐ వేణుగోపాల్

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 29 గాండీవం**

ఎర్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జగిత్యాలలో నిర్వహిస్తున్న " పోలీసు, డిఫెన్స్ పరీక్షల ఉచిత శిక్షణ" కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు "ఉచిత షూ" పంపిణీ కార్యక్రమం ఎర్త్ ఫౌండేషన్ డైరెక్టర్ ముద్రబోయిన రాజు అధ్యక్షతన ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా జగిత్యాల సి ఐ వేణు గోపాల్ హాజరై మాట్లాడుతూ... విద్యార్థులు దేశ రక్షణ రంగంలో ఉద్యోగాలు చేయుటకు ముందుకు వచ్చేలా చేసిన ఎర్త్ ఫౌండేషన్ కి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో, కచ్చితమైన ప్రణాళికతో చదివితే అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చని, ఎర్త్ ఫౌండేషన్ ఏర్పాటు చేసిన ఉచిత శిక్షణ కార్యక్రమం అందరూ సద్వినియోగ పరుచుకోవాలని తెలిపారు. ఎర్త్ ఫౌండేషన్ జగిత్యాల యువత కోసం ఆర్మీ శిక్షణ ఇవ్వడం మంచి శుభపరిణామం అని తనవంతుగా విద్యార్థులకు మాథ్స్ మెళుకువలు నేర్పేల సహకారం అందిస్తా అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎర్త్ ఫౌండేషన్ డైరెక్టర్ మంగళంపల్లి రాజు, సీనియర్ కో ఆర్డినేటర్ ఆంజనేయులు, స్పెక్ట్రమ్ ఇన్స్టిట్యూట్ నాగరాజు, ట్రైనర్ అనిల్ విద్యార్థులు పాల్గొన్నారు.




# పాలకుర్తి అంతర్గాం మండలాల గ్రామ అధ్యక్షులతో ఎమ్మెల్యే గూగుల్ రివ్యూ మీటింగ్

## అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలి

## రామగుండం శాసనసభ్యులు ఠాకూర్ మక్కాన్సింగ్

**(గోదావరిఖని గాండీవం పత్రిక ఏప్రిల్ 29)**

రామగుండం శాసనసభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్ పాలకుర్తి అంతర్గాం మండలాలకు చెందిన గ్రామ అధ్యక్షులతో గూగుల్ రివ్యూ మీటింగ్ లో పాల్గొన్నారు అర్హులైన ప్రతి ఒక్కరికి డబల్ బెడ్ రూమ్ అదే విధంగా చూడాలి ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ లిఈ సమీక్ష సమావేశంలో గ్రామాల్లో అమలు అవుతున్న ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల పురోగతి, ప్రజల సమస్యలు మొదలైన అంశాలపై ఎంపీటీసీలు, సర్పంచులు, గ్రామస్థాయి నాయకులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి అర్హుడైన పేదవాడికి నివాస గృహం లభించాలి. ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ఒక్కరి కూడా మినహాయించకుండా, నిబంధనలకు అనుగుణంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి మంజూరు కావాలన్నదే ప్రభుత్వ లక్ష్యం," అని స్పష్టం చేశారు.లిఅలాగే, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి గ్రామస్థాయికి చేరాలని, అందులో పాలకుర్తి మండలాలు ఇతర ప్రాంతాలకు ఆదర్శంగా నిలవాలని ఆయన ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ మీటింగ్ లో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు



# సి ఎం ఆర్ ఎఫ్ మరియు కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణి

**మంథని గాండివం పత్రిక ఏప్రిల్ 29**

మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు చెక్కుల పంపిణీ ఇంటి వద్ద కే సీఎంఆర్ఎఫ్, కల్యాణ లక్ష్మి చెక్కులు నేరుగా లబ్ధిదారులకు %జవీ=ఖీ%,కళ్యాణలక్ష్మి చెక్కులు676 సీఎంఆర్ఎఫ్,21 కల్యాణ లక్ష్మి చెక్కులకు గాను 2 కోట్ల 75 లక్షల 10 వేల విలువైన చెక్కులు మంజూరు చేయించిన మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మంథని నియోజకవర్గం - పెద్దపల్లి మరియు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలలో 676 సీఎంఆర్ఎఫ్ మరియు 21 కల్యాణ లక్ష్మి చెక్కులను గత వారం రోజులు ప్రతి గ్రామంలో ఇంటి వద్దకు వెళ్లి మరియు క్యాంపు కార్యాలయంలో మంత్రి ఆదేశాల మేరకు లబ్ధిదారులకు నేరుగా చెక్కులు అందజేయడం జరిగింది

సీఎంఆర్ఎఫ్, కల్యాణ లక్ష్మి చెక్కులను మంజూరు చేపించిన మంత్రి శ్రీధర్ బాబు మంథని నియోజకవర్గంలోని పలు ఆస్పత్రిలలో అనారోగ్యంతో చికిత్స పొంది సహాయం కొరకు మంత్రి క్యాంప్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్న వారికి ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రివర్యులు శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు వీరికి ప్రభుత్వం నుండి సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంజూరు చేపించారుఈ రోజు మంథని రామగిరి ముత్తారం మండలంలోని పలు గ్రామాల్లో సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి చెక్కులను వారి గ్రామం వారి వద్దకే వచ్చి గౌరవ మంత్రి ఆదేశాల మేరకు వారి వ్యక్తిగత ప్రభుత్వ సహాయకులు ఆకుల చంద్ర శేఖర్ నేరుగా లబ్ధిదారులకు చెక్కులు అందజేయడం జరిగింది



# మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మృతి

## :-నివాళులార్పించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 29 గాండీవం.**

జగిత్యాల మార్కెట్ మాజీ చైర్మన్, తక్కళ్లపెల్లి మాజీ సర్పంచ్ దశరథ రెడ్డి గుండెపోటుతో మృతి చెందార.విషయం తెలుసుకున్న తాజా మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తక్కళ్లపెల్లి వెళ్లి పార్థివా దేహాన్ని సందర్శించి నివాళులార్పించారు.జగిత్యాల రూరల్ మండలం తక్కళ్లపెల్లి గ్రామంలో మాజీ మార్కెట్ కమిటీ చేర్మెన్ దశరథ రెడ్డి గుండెపోటుతో మరణించగా మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.జీవన్ రెడ్డి వెంట నాయకులు గాజంగి నందయ్య, ముస్కు దామోదర్ రెడ్డి, ధర రమేష్ బాబు, జున్ను రాజేందర్,చందా రాధాకిషన్, అంకతి గంగాధర్, గోంటి మొగిలి, గోళ్ల తిరుపతి, నారాయణ రెడ్డి, ప్రభాకర్,నర్సింహా రెడ్డి, గోపాల్ రెడ్డి, తదితరులున్నారు.



# వీరశైవ సమాజం చౌకి మఠం నందు కుస్తే పోటీలు

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి గాండీవం తెలుగు దినపత్రిక**

సదాశివపేట పట్టణం వీరశైవ సమాజం చౌకి మఠం శ్రీ జగద్గురు పంచాచార్య బసవ సేవా సదన్ నందు శ్రీ మహాత్మా బసవేశ్వర -892- వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని 04-04-2025 నుండి 30-4-2025 వరకు వివిధ రకాల సేవ పోటీ కార్యక్రమాలు నిర్వహించినట్లు అధ్యక్షులు చీల మల్లన్న అన్నారు. అదేవిధంగా అతి ప్రాచీనమైనటువంటి మల్ల యుద్ధము కుస్తీ పోటీలు ఈ సంవత్సరము సదాశివపేట చౌకి మఠం మందు నిర్వహించినట్లు మల్లన్న తెలియజేశారు.అదేవిధంగా ప్రధాన కార్యదర్శి పిల్లోడి విశ్వనాథం మాట్లాడుతూ కనుమరుగై తున్న కుస్తీ పోటీలను సమాజం పక్షాన ఈరోజు నిర్వహించడం చాలా సంతోషదాయకం కర్ణాటక మహారాష్ట్ర ప్రాంతం నుండి పోటీదారులు పాల్గొన్నారు. ప్రథమ బహుమతిగా 50 గ్రాముల వెండి ద్వితీయ బహుమతిగా 30 గ్రాముల వెండి తృతీయ బహుమతిగా 20 గ్రాముల వెండి ఆభరణాలను వారికి అందజేసినట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు బడగామ శ్రీశైలం కోశాధికారి పులుమామిడి వీరేశం ఉపాధ్యక్షుడు గంటతల బసవరాజ్, ఉల్లిగడ్డ నాగన్న, సంగమేశ్వర్, పులుమామిడి సుధాకర్, దూది రామశెట్టి,రాచన్న స్వామి,చందు స్వామి, తుమ్మలపల్లి శంకర్ నాగిశెట్టి, జంగం మహేష్ స్వామి, మల్లయ్య స్వామి, ఈశ్వర్, అశోక్ స్వామి, నాగభూషణం మరియు గౌరవ సమాజ సభ్యులు, పోటీ దారులు వీక్షకులు పాల్గొన్నారు



# ఫీల్డ్ అసిస్టెంట్ సస్పెన్షన్:

**హుజూర్ నగర్ ఏప్రిల్ 29 గాండీవం దినపత్రిక :**

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గం పరిధిలోగల మఠంపల్లి మండలంలోని మంచ్యా తండా గ్రామపంచాయతీ ఫీల్డ్ అసిస్టెంట్ మాలోతు రవిని సస్పెండ్ చేస్తూ కలెక్టర్ తేజస్ ఉత్తర్వులు జారీ చేశారు. మఠంపల్లి ఏపీఓ ఉమాదేవి, టి ఎ ఆర్. నరసింహ కు షోకాజ్ నోటీసులు ఇచ్చారు.




# అమెరికాకా.. వెయిట్ అండ్ సీ

## ా50-60% మంది విద్యార్థులది ఇదే యోచనవిదేశీ విద్య కన్సల్టెన్సీలు వెలవెలఆగస్టు, సెప్టెంబరు ఫాల్ సీజన్‌కు దరఖాస్తుల కరవు

**హైదరాబాద్ గాండీవం పత్రిక ఏప్రిల్ 29:**

ప్రాంగణ నియామకాల్లో కొలువులు దక్కినా.. మాస్టర్ ఆఫ్ సైన్స్ (ఎంఎస్) చేయడానికి అమెరికానే గమ్యస్థానం అని కలలు కన్న వేల మంది తెలుగు రాష్ట్రాల ఇంజినీరింగ్ విద్యార్థులు ప్రణాళికలు మార్చుకుంటున్నారు. అగ్రరాజ్యంలో పరిస్థితులు సానుకూలంగా లేవన్న నిర్ణయానికి వచ్చిన మన విద్యార్థులు.. తాత్కాలికంగా ప్రత్యామ్నాయ మార్గాలు వెతుకుతున్నారు. ఫలితంగా అమెరికాలో వచ్చే ఆగస్టు/సెప్టెంబరులో తరగతులు మొదలయ్యే ఫాల్ సీజన్‌కు వెళ్లే విద్యార్థుల సంఖ్య సగానికిపైగా తగ్గనుందని నిపుణులు అంచనావేస్తున్నారు. ఉన్నతవిద్యకు విదేశాలకు వెళ్లే ప్రయత్నాల్లో ఉన్నవారితో ఏటా మార్చి నుంచి కిటకిటలాడే కన్సల్టెన్సీ కార్యాలయాలు ప్రస్తుతం వెలవెలబోతున్నాయి.ప్రధానంగా పార్ట్ టైమ్ ప్రభావంఅమెరికాలో పార్ట్ టైమ్ ఉద్యోగాలు లభిస్తుండడం, చదువు పూర్తయ్యాక మూడేళ్లపాటు ఆప్షనల్ ప్రాక్టికల్ ట్రైనింగ్ (ఓపీటీ) కింద ఉద్యోగం చేసుకునే వెసులుబాటు ఉండడంతో అధిక శాతం మంది తెలుగు రాష్ట్రాల విద్యార్థులు ఆ దేశానికే మొదటి ప్రాధాన్యమిస్తారు. అమెరికా ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన ఓపెన్ డోర్ నివేదిక ప్రకారం 2023-24లో అమెరికాలోని అంతర్జాతీయ విద్యార్థుల్లో భారత్‌దే ప్రథమ స్థానం. అక్కడ భారతీయ విద్యార్థులు 3.30 లక్షల మంది ఉండగా... వారిలో తెలుగు రాష్ట్రాల వారు 56 శాతం... అంటే 1.85 లక్షల మంది ఉన్నారు. ఆ ప్రకారం ఏడాదికి 40 వేల నుంచి 50 వేల మంది తెలుగు విద్యార్థులు అమెరికాకు వెళుతున్నారు. జనవరిలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రమాణ స్వీకారం చేయడం... ఆ వెంటనే అక్రమ వలసదారుల వేట కొనసాగడంతో పార్ట్‌టైమ్ ఉద్యోగాలు చేస్తున్న విద్యార్థులు తాము కూడా పట్టుబడతామని భావించి ఎక్కడికక్కడే మానేశారు. ఈ పరిస్థితుల్లో కొత్తగా అమెరికా వెళ్లాలనుకున్న వారు ఆగిపోతున్నారు. వర్సిటీలకు దరఖాస్తు చేసి... ప్రవేశానికి ఆమోదం లభించి ఐ-20 పత్రాన్ని అందుకున్నవారు సైతం వీసాకు దరఖాస్తుచేయడంలేదు.కన్సల్టెన్సీ సంస్థల వ్యాపారం ఢమాల్ హైదరాబాద్‌లో దాదాపు 2 వేల విదేశీ విద్య కన్సల్టెన్సీ సంస్థలు ఉన్నాయని ఆ వర్గాలు చెబుతున్నాయి. వాటిల్లో పెద్దవి 100 వరకు ఉన్నాయి. విద్యార్థుల దరఖాస్తు ప్రాసెస్ చేసేందుకు ఇవి రూ.10 వేల నుంచి రూ.20 వేల వరకు వసూలు చేస్తుంటాయి. అనేక కన్సల్టెన్సీలకు అమెరికాలోని వర్సిటీలతో ఒప్పందాలుంటాయి. ఆ వర్సిటీలు తమకు వచ్చే ఫీజులో కొంత శాతాన్ని కన్సల్టెన్సీలకు ఇస్తుంటాయి. విద్యార్థుల సంఖ్య తగ్గడంతో వారి ఆదాయాలు పడిపోనున్నాయి. ఇదేసమయంలో దేశంలో ఎంటెక్ లేదా ఎంబీఏ చేసే వారి సంఖ్య ఈసారి పెరగవచ్చని కళాశాలలు అంచనా వేస్తున్నాయి.మాకు వచ్చే దరఖాస్తుల సంఖ్య 25 శాతం తగ్గింది. ఈ సీజన్ వరకు ఆగుదాం... జనవరిలో వెళదాం అని విద్యార్థులు భావిస్తున్నారు' అని గ్లోబల్ ట్రీ కన్సల్టెన్సీ డైరెక్టర్ శుభకర్ చెప్పారు. తమ వద్ద నమోదు చేసుకున్న వారిలో 225 మంది జనవరి వరకు ఆగుతామని చెప్పారని తెలిపారు. యూకే, కెనడా తదితర దేశాలకు వెళ్లే విద్యార్థులు పెరగవచ్చన్నారు. 'గత ఏడాదే అమెరికాలో ఉద్యోగాలు తగ్గాయి. దానికితో తోడు ట్రంప్ రాకతో ఇబ్బందులు మొదలయ్యాయి. పరిస్థితులు చక్కబడే వరకు వేచిచూద్దామని విద్యార్థులు అనుకుంటున్నారు' అని ఐఎంఎఫ్ఎస్ కన్సల్టెన్సీ ప్రతినిధి సమతారాణి వివరించారు.ఈసారి ప్రాంగణ నియామకాలు సైతం తగ్గాయి. విదేశీ విద్యకు వెళ్లాలనుకున్న వారు సైతం ట్రంప్ రాకతో ప్రత్యామ్నాయాలు చూసుకుంటున్నారు. ఏటా మా వర్సిటీ నుంచి 60-65 శాతం మంది విదేశీ విద్యకు వెళతారు. ఈసారి వారి సంఖ్య బాగా తగ్గింది.విజయ్‌కుమార్, మహీంద్ర విశ్వవిద్యాలయం ప్లేస్‌మెంట్ అధికారిగతంలో మా కళాశాల నుంచి 100-120 మంది ఎంఎస్ చేయడానికి విదేశాలకు వెళ్లేవారు. ఈసారి 30-40 మందికి మించడం లేదు. మంచి



ప్యాకేజీతో ఉద్యోగం వస్తే ఇక్కడే ఉండాలన్న భావన విద్యార్థినుల్లో కనిపిస్తోంది. చిన్న కొలువు వచ్చినా చేద్దాం.. పని అనుభవం వస్తుంది.. తర్వాత విదేశీ విద్య వైపు చూద్దాం అని అనుకుంటున్నారు.రవిప్రకాశ్‌రెడ్డి, నారాయణమ్మ కళాశాల ప్లేస్‌మెంట్ అధికారి50-60 శాతం వరకు తగ్గుతారునవీన్ యాతపు, కార్యదర్శి, కన్సార్షియం ఆఫ్ ఫారెన్ ఎడ్యుకేషన్ అడ్వైజర్స్, హైదరాబాద్ఈసారి తెలుగు రాష్ట్రాల నుంచి అమెరికాలో విద్యకు వెళ్లే విద్యార్థుల సంఖ్య 50-60 శాతం తగ్గుతుందని భావిస్తున్నాం. ట్రంప్ తొలిసారి గెలిచిన 2017లో కూడా వివిధ చర్యలతో భయపెట్టారు. ఇప్పుడూ అదే చేస్తున్నారు. మొత్తానికి ఒక ఏడాదిపాటు ఈ ప్రభావం ఉంటుంది.

# ఇందిరమ్మ ఇండ్లను అనర్హులకు కేటాయించారని మహిళల ఆందోళన

**జమ్మికుంట, ఏప్రిల్ 29 (గాంధీవం తెలుగు దినపత్రిక) :**

ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో అనర్హులకు ఇండ్లను కేటాయించారని ఆరోపిస్తూ మహిళలు ఆందోళన దిగిన సంఘటన మంగళవారం ఇల్లందకుంట మండలంలో చోటు చేసుకుంది. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ, అర్హులైన నిరుపేదలకు కాకుండా అనర్హులకు ఇందిరమ్మ ఇండ్లని ఎంపిక చేశారని ఆరోపించారు. కొంతమంది డబ్బులు తీసుకొని ఇందిరమ్మ ఇండ్లలో పేర్లు నమోదు చేశారని అన్నారు. అనర్హులకు ఎట్లా ఇందిరమ్మ ఇండ్లను కేటాయిస్తారని మాకు న్యాయం జరిగేంతవరకు ఈ ఆందోళన విరమించేది లేదని అన్నారు. కొంతమంది మహిళలు గ్రామ పంచాయతీ పక్కనే ఉన్న వాటర్ ట్యాంక్ ని ఎక్కెందుకు ప్రయత్నం చేయగా.. పోలీసులు అడ్డుకున్నారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి అర్హులకు న్యాయం చేసేందుకు ప్రయత్నం చేస్తామని పోలీసులు నచ్చ చెప్పారు.



# కబరస్థాల్లో పురావస్తు రాగి ఫలకాలు లభ్యం

**సూర్యాపేట జిల్లా స్టాపర్ గాండీవం పత్రిక, ఏప్రిల్ 29**

కోదాడ పట్టణంలోని కబరస్థాన్లో పురావస్తు రాగి పలకాలు లభ్యం అయ్యాయని వాటిని కోదాడ డిఎస్పి కార్యాలయంలో ఆర్డిఓ సూర్యనారాయణ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి స్వాధీనం చేసుకొని పంచనామా నిర్వహించారు. కొన్ని వందల సంవత్సరాల నాటి శిలాఫలకాలుగా గుర్తించడం జరిగిందని శిలాఫలకాలపై తమిళ్, సంస్కృతం భాషలో ఉన్నట్లు గుర్తించగా జిల్లా కలెక్టర్ ఆదేశాలతో లోతుగా విచారణ చేస్తున్నట్లు డిఎస్పి వెల్లడి చేశారు.



# సంచలనం సృష్టించిన ఆకాశరామన్నల కథనం

**జమ్మికుంట, ఏప్రిల్ 29 (గాండీవం తెలుగు దినపత్రిక) :**

ఆకాశరామన్నల లేఖల గురించి " గాండీవం తెలుగు దినపత్రిక " మంగళవారం ప్రచురించిన కథనం జిల్లాలో సంచలనం సృష్టించింది. ఆ కథనం ప్రకారం ఒక ఆకాశరామన్న ఎవరో అనే దానిపై స్పష్టత వచ్చిందని. దీంట్లో పాలుపంచుకున్న ఇంకో ఇద్దరు ఎవ్వరు అనేది తేలాల్సి ఉందని అయ్యప్ప భక్తులు అంటున్నారు. జమ్మికుంట శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో రూపాయలు 15 కోట్లను ముగ్గురు వ్యక్తులు కలిసి స్వహా చేశారని అయ్యప్ప శరణార్థుల పేరా ఆకాశరామన్నలు రాసిన లేఖలు భక్తుల్లో గందరగోళం సృష్టించింది. ఇప్పుడిప్పుడే సాఫీగా నడుస్తున్న దేవాలయం ప్రతిష్టను మసకబార్చే విధంగా ఆ లేఖలు వచ్చిన నుంచి భక్తులు తీవ్రంగా కలత చెందుతున్నారు. దొంగలను తమదైన శైలిలో మర్యాద చేసే పోలీసులు. దోపిడి దొంగలకంటే ప్రమాదకరమైన ఆకాశరామన్నల పట్ల ఎందుకు ఉదాసిన వైఖరి అవలంబిస్తున్నా రనే దాని గురించి " గాండీవం " పరిశోధనాత్మకంగా వార్తను ప్రచురించింది. దేవాలయంలో మమ్మల్ని చిన్నచూపు చూస్తున్నారని. తమకు ప్రాధాన్యతను ఇవ్వడం లేదనే అంశాలపై చెలరేగిన రగడను.. ఆసరా చేసుకున్న అగంతకులు దేవాలయ అధ్యక్ష, కార్యదర్శులపై తీవ్రమైన ఆరోపణలను చేశారు. అందులో కుటుంబ సభ్యుల ప్రస్తావన తెచ్చి వారిని కూడా తాము దండిస్తామనే రేంజ్ లో లేఖల్లో పేర్కొన్నారు. వాస్తవంగా ఎక్కడైనా దేవాలయాలు నిర్మించడం సులువే కానీ.. నిరాఘటంగా వాటి నిర్వహనే అనేక సవాళ్లతో కూడుకున్న వ్యవహారం. ప్రతి దేవాలయం నిత్యం మనుగడ సాగించాలంటే దేవాలయాల నిర్వహకులకు కత్తి మీద సాములాంటిదే... ఆ విధంగా నిర్వాహకులు నిత్య పోరాటం చేయకపోతే.. వాటి మనుగడ ప్రశ్నార్ధకమయ్యే పరిస్థితులు ఉన్న ఈ తరుణంలో జమ్మికుంట అయ్యప్ప దేవాలయంలో 15 కోట్ల అవినీతి జరిగిందంటూ ఆకాశరామన్నల ఉత్తరాలు కలకలం రేపాయి. అయ్యప్ప దేవాలయాలతో పాటు... మిగతా దేవాలయాలలో ముందుపడి చేసేవారే.. ఎప్పటికీ ముందు ఉండడం వల్ల చిన్న చిన్న పొరపొచ్చలు వస్తున్నవి. అలాకాకుండా పారదర్శకంగా రిజిస్ట్రేషన్, బైలా ప్రకారం నడుచుకుంటే ఇలాంటి వైట్ కాలర్ నేరగాళ్లు దొంగచాటుగా లేఖలు రాసే సాహసం చేయరు. అయ్యప్ప దేవాలయ మాజీ అధ్యక్షుడిని సదరు అగంతకుడు మోసం చేసిన విధానం... ఫోటోలు తీసి బ్లాక్ మెయిల్ చేసిన విధానం.. వ్యాపార వర్గాల్లోనూ చర్చకు లేపింది. ఇకపై ఆ వైట్ కలర్ నేరగాడి ఉచ్చులో పడకూడదు అంటూ చర్చించుకుంటున్నారు. " గాండీవం " లో వార్తను చూసిన భక్తులు, వ్యాపార, రాజకీయ ప్రముఖులు ఆ వైట్ కలర్ నేరగాడి గురించి కథలు కథలుగా ఈ ప్రాంతంలో చర్చించుకుంటున్నారు. బొట్టు మీద బొట్టు పెట్టే సదరు నేరగాడు... ఆకాశరామన్న ముసుగులో చేసిన అరాచకాలను పోలీసు యంత్రాంగం బహిర్గతపరిచి.. చట్టపరమైన చర్యలు తీసుకోవాలని. లేనియెడల దేవాలయ మాజీ అధ్యక్షుడు బలైపోయిన విధంగా ఇంకా చాలామంది అతని విష కౌగిలికి, బ్లాక్ మెయిలింగ్ కు గురై రోడ్డున పడాల్సి వస్తుందని. శాంతిభద్రతల సమస్యలు ఉత్పన్నమయ్యే ప్రమాదం లేకపోలేదని. ఈ ప్రాంత భక్తులు, దేవాలయాల నిర్వాహకులు వాపోతున్నారు. పోలీసులు ఈ విషయంలో సమగ్ర దర్యాప్తు జరిపి చర్యలు తీసుకోకపోతే బాధితులు హైకోర్టులో రిట్ పిటిషన్ వేయడానికి కూడా వెనకాడరని తెలుస్తున్నది.




# వెంకట కాజా దర్గా ఫంక్షన్ హాల్ లో బూబారతి చట్టం పై అవగాహన సదస్సు

**సంగారెడ్డి జిల్లా గాండివం తెలుగు దినపత్రిక ఆందోల్ ప్రతినిధి**

ఈరోజు వాట్పల్లి మండల కేంద్రంలోని వెంకట కాజా దర్గా ఫంక్షన్ హాల్ లో బూబారతి చట్టం పై అవగాహన సదస్సులో పాల్గొన్న మన సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆదన్నపు కలెక్టర్ రాజస్వ ఆర్డిఓ తాసిల్దారు వట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమతి కొప్పుల లక్ష్మి శేషారెడ్డి గారు కలెక్టర్ వల్లూరి క్రాంతి గారితో కలిసి పాల్గొనడం జరిగింది



published from SANGAREDDY and printed at SMILYS ONLINE 6-7-48,VANASTHALIPURAM SHOPPING COMPLEX RANGAREDDY Editor: AT Rajarao,arimishettiatrajarao640@gmail.com ,9948462690